ఆంధ్ర సచిత్ర వార

# పత్రిక





9-10-64

30 పైసలు



వర్ధమాన నటి రాజశ్రీ (ఫొటో: ప్రభాకర్)

# తప్పక చూడండి



భానుమతి _ ఎన్.టి.రామారావు నటించిన



# వివాహబంధం


భరణీ చిత్రం



నిర్మాత, దర్శకుడు: రామకృష్ణ

రచన: డి.వి.విశ్వేశ్వరరావు: పాటలరచన: సి.నారాయణరెడ్డి: సంగీతం: M.B.శ్రీనివాస్: సంగీతపర్యవేక్షణ: శ్రీమతి భానుమతి
కళ: రాజేంద్రకుమార్: ఛాయ: అన్నయ్య: ఎడిటింగ్: రాజన్: పాటలురికార్డింగ్: P.V.S కోటేశ్వరరావు (భర...

నవయుగ




కాళ్లు పాసాయా?



అమృతాంజన్ లిమిటెడ్‌వారి
డెర్మల్ ఆయింట్ మెంటు

రాస్తే మంచి గుణం ఇస్తుంది.

తామరకు దురదలకుకూడ అమోఘమైనది

అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

ART AM/DO 2813

## తెల్లమచ్చలకు ఉచితవైద్యము

"స్విత్రికా" తెల్లమచ్చలను సమూలముగా నాశనము చేయుటలో విశిష్టమైన ఆయుర్వేద ఔషధము. రాత్రింబవళ్లు కష్టపడి సాధించిన దివ్య ఔషధము. ఒక నెల రోజులు ప్రచారమునకై ఉచితముగా ఒక సీసా మందు పంపబడును. వ్యాధికాలము ఉత్తరంలో వ్రాయండి.

Shyam Ayurved Bhavan (W)
P. O. Katrisarai (Gaya)

## రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

సం॥

నేతలో, మన్నికలో పనితనంలో

# కొఠారీ మల్లులు

విశిష్ఠమైనవి లాంగ్‌క్లాత్‌లు కూడా!

... ఎందుకంటే

- కొఠారీ మల్లులు మరియు లాంగ్‌క్లాత్ బట్టల తయారీలో ఉపయోగింపబడిన నూలు ఉత్తమ రకపు కొఠారీ నూలు.
- వాటింతటవే తిరిగే ఆటోమాటిక్ లూములమీద నేసిన బట్ట నేత బాగా ఉంటుంది.

ఎప్పుడూ కొఠారీ మల్లు M-7 మరియు అదే పేరుతో లాంగ్‌క్లాత్ L-1 లేక L-2 అడగండి.

ఈ ట్రేడ్ మార్కుని గమనించండి




తయారుచేసినవారు:
KS కొఠారీ టెక్స్‌టైల్స్ లిమిటెడ్,
పింగవల్లూరు, కోయంబత్తూరు.
భారతీయ మానక్ సంస్థ సర్టిఫైయింగ్ మార్కుతో.
మార్కెటింగ్ ఏజెంట్లు:
కొఠారీ & సన్స్, ... బిల్డింగ్స్, ... మద్రాసు-1.



తాజా టీ
పరిమళమైన టీ
ఉత్తమ టీ

# టాటా-ఫిన్లే
# టీ


సాటిలేని టీ!

* తాజాగా వుంచుటకు టాటా-ఫిన్లే టీని ప్రత్యేకమైన ప్యాకింగ్‌లో సురక్షితముగా భద్రపరచుతారు.

* అతి సున్నితమైన పరిమళమిచ్చుటకు కావలసిన కోమలమైన ఆకులను మొగ్గలనే టాటా-ఫిన్లే టీలో ఉపయోగిస్తారు.

* టాటా-ఫిన్లే టీ మిశ్రణ (బ్లెండింగ్) అతి నిపుణతతో చేస్తారు. కనుకనే ఈ టీ చిక్కగా రుచికరంగా వుంటుంది.

**టాటా-ఫిన్లే** టీ త్రాగండి; ఆనందము అందుకోండి!



ఈ క్రింది రకాలలోను, ప్యాకింగ్స్‌లోను టాటా-ఫిన్లే టీ దొరుకుతుంది:-
ప్రెస్టిజ్ డార్జిలింగ్, లలిత్ లీఫ్ టీ, మిలాప్ లీఫ్ టీ, బహదూర్ డస్ట్ టీ, షాన్ డస్ట్ టీ



## క థ లు

'నాయనా మేఘశ్యాం— నువ్వు చిన్నవాడివో పెద్ద వాడివో తెలియదు కానీ, నీ కథ 'చిరంజీవులు' చదివాను. చిన్నతనంలోని మధురానుభవాలని తలచుకొంటూ పారవశ్యం చెందే రామకృష్ణయ్య, 'హీరూ' 'వనూ'ల జ్ఞాపకాలు, తన కొడుకులో, తన తండ్రిని చూసికోవటం— అసలు ఈ భావం బావుంది. చక్కని మనస్తత్వాన్ని చిత్రీకరించావు. ఈ వయస్సులో నీ కథ చదువుతుంటే మరీ బావుంది.

మునిమాణిక్యం (రాజమండ్రి)

*　　*　　*

25—9—64 సంచికలో ''ఇసుక తిన్నెలు'' కథ పురిట్లోనే సంధి కొట్టింది మాష్టారూ ! ఎలాగో చెప్పమంటారా ?—

''పద్మ యూనివర్సిటీలో చేరింది. అదే యేడు భాస్కరం కాలేజీలో లెక్చరర్‌గా చేరాడు. భాస్కరానికి పద్మ క్లాస్ మేటు.'' అని వ్రాయడం జరిగింది. ఇది ఎలా నప్పిందో అర్థమవడం లేదు. ఎందుకంటే లెక్చరర్‌కు కనీసార్హత పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ. పద్మ యూనివర్సిటీలో పో. గ్రా. కోర్సులో చేరింది. వీరిద్దరు క్లాస్ మేట్సు ఎలా గవుతారూ? ఫ్లాష్ బ్యేక్‌లో నా ?

(— మెంబర్స్, రూం నెం. '56, '68' యూనివర్సిటీ హాస్టల్స్, వాల్తేరు)

*　　*　　*

'ఇసుక తిన్నెలు' చదివి నా హృదయం కొంత బాధతో నిండి పోయింది— ఎందుకంటే

# ఉత్తరాలు

శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీలో అలాంటివి ఒకటి అరా కూడా లేవు.

వేణుగోపాల్ (తిరుపతి)

*　　*　　*

'మేఘశ్యాం' గారు వ్రాసిన 'చిరంజీవులు' కథను చదివి చాల ముగ్ధున్ని అయితిని. అది చదువుతున్నంతసేపు చాలా భావోద్రేకమునకు లోనయితిని. పాత క్రొత్త అభిప్రాయములతో సమ్మిళితమైన కథ ఇది అది మన హిందూ ధర్మ సాంప్రదాయాను సారము వ్రాయబడినది. రచయిత వయస్సు యెంతో నాకు తెలియదు గాని పరిణత వయస్కులైన రచయితల అభిప్రాయములుగా తోచుచున్నా ముందు అర్ధనగ్నమైన బొమ్మ వేయుట వల్ల ఓ అపోహతో కథ చదవడం ప్రారంభించిన తరువాత చాల ఉత్సాహముగా నడిచినది అది చదివిన తరువాత 'తచ్చే తసాస్మరతి నూనమబోధ పూర్వం భావ స్థిరాణి జననాంతర సౌహృదాని' అను ఒక మహాకవి ఆర్యోక్తి జ్ఞాపకము వచ్చినది. ఒక కుటుంబము లోని వ్యక్తులు గాఢమగు రాగముతో ప్రేమబంధాలు పెంచుకున్న యెడల ఇట్టి సంఘటనలు సంభవమే. యిటువంటి అపూర్వానుభూతులను కలిగించే కథలు మేఘశ్యాం గారు ఇంకా వ్రాసి పాఠకులకు అందించవలెనని కోరుతూ, వారు వ్రాసిన కథకు ఘనంగా అభినందిస్తున్నాను.

నేను తరుచు ఏ పత్రికలోని వ్యాసములకు అభిప్రాయాలు వ్రాసేవాడను కాను. ఇదే నా మొదటి అభిప్రాయము. ఆ కథ చదివిన తరువాత. తప్పక నా అభిప్రాయమును మీ పత్రిక ద్వారా రచయితకు అందజేయ వలెనని కోరికతో పంపుచున్నాను.

క్రరా ఈశ్వరరావు (చీరాల)

## కా ర్టూ ను

25—9—64 సంచికలో— 15వ పేజీలో వేసిన శ్రీధర్ గారి కార్టూను గురించి ఒక చిన్న పెద్ద కామెంట్.

మన హిందూ జాతికి అతి పవిత్రమైన రామాయణంలోని సన్నివేశాన్ని కార్టూనుగా ప్రచురించడం చాలా విచార కరమైన విషయం. కార్టూనులు కేవలం హాస్యాన్ని కల్పించడానికే. అనన్య విశిష్టత గల రామాయణం వంటి పురాణ గ్రంథంలోని సన్నివేశాన్ని హాస్యంగా చిత్రించడం చాలా పొరపాటు.

వండూరి సుబ్రమణ్యం (బరంపురం)

## వ్యా సా లు

డొర్వ్లా మర్ఫీ చిరునామా తెలుపమన్న పాఠకులకు ఆమె చిరునామా పంపుటకు వీలు కాదంటూ, మీ పేర పంపిన ఉత్తరాలు కూడా ఆమెకి ''రీడైరెక్టు'' చెయ్యలేమంటూ 18—9—64 వార పత్రికలో తెలిపేరు. ఇంత ముఖ్య విషయంలో వీలుకాదని నిర్మొహమాటంగా చెప్పటంలో అర్థం లేదు. ఏల ననగా—

ఎక్కడో 6,000 మైళ్ళ దూరంలో ఉన్న ''లిస్‌మోర్'' నుంచి మన దేశాన్ని 21 సంవత్సరాల నుంచి చూడాలనుకుని, వచ్చినామె ఢిల్లీకి దగ్గరగా ఉన్న శరణార్థ టిబెటియన్ బాల బాలికలకు 4 నెలలు సేవ చెయ్యడమే కాకుండా, పిల్లల సంరక్షణార్థమై విరాళం కూడా ఇవ్వాలనుకుంటూన్న దంటే ఆమె ఎంత కరుణా పూరిత హృదయమో మనం గ్రహించ గలగాలి.

10,000 డాలర్ల విరాళంతో 25 గురుపిల్లలు నివసించడానికి సరిపడే భవనం తయారవుతుంది.

3000 డాలర్లతో 25 మంది పిల్లలకు భోజనం, పళ్ళూ, బట్టలూ వగైరా సదుపాయాలు ఇవ్వ వచ్చును.

1200 డాలర్లతో ఒక పిల్లవాడ్ని ఒక ఏడాది వరకు పోషించవచ్చు.

ఈ పిల్లల సంరక్షణ నిమిత్తం విరాళాలు పంప దలచుకునే సహృదయులు మన ఆంధ్రప్రదేశ్‌లో ఉండవచ్చు. అటువంటప్పుడు మీ అనంగీకారం ఎంత అనర్థ దాయకమో యోచించారా ?

దయయుంచి ఈ దిగువ నిచ్చిన చిరునామాతో బాటు ఉత్తరాన్ని ప్రచురించ గోరుతున్నాను.

చిరునామా :

Mrs. R. D. Taring, Organising Secretary. Tibetan Homes Foundation Gardenlig, Happy Valley P. O, Mussoorie, Uttar Pradesh.

ఉత్తరాలు ఇంగ్లీషులోనే వ్రాయవలసి ఉంటుంది. డొర్వ్లా మర్ఫీకి వ్రాయదలచుకున్నవారు ఈ చిరునామాకు వ్రాస్తే సెక్రటరీ తప్పక "రీ డైరెక్టు" చేస్తారామెకు.

పాలంకి వెంకటేశ్వర్లు (కన్పారి)★

మాకు వచ్చిన ఉత్తరం వేస్తున్నాము. సం.


**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వచ్చే వారమే!

## దసరా ప్రత్యేక సంచిక

వనితలకు ప్రత్యేకం

●

ఇందులో—

ప్రముఖ భారతీయ మహిళల పరిచయాలు, దసరాకు సంబంధించిన ప్రత్యేక సచిత్రవ్యాసం, రాష్ట్ర రాజధానిలో స్త్రీల ప్రగతిపై సమీక్ష, 'సినిమా' శీర్షికలో వనితలకు సంబంధించిన ప్రత్యేక వ్యాసం, ఇంకా ఇతర శీర్షికలతో తయారవుతున్నది!

●

ముఖ చిత్రం: బాపు

# ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం, 9—10—'64
క్రోధినామ సం॥ ఆశ్వయుజ మాస శు॥ చవితి
సంపుటము 57 సంచిక . 6

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*


**ఒక సంవత్సరం చందా వివరాలు**

ఇండియా రూ. 15.60. ఇతర దేశాలు ఓడమీద (Sea Mail) రూ. 28.60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు రూ. 120.00. అమెరికా రూ. 176.80. ఆస్ట్రేలియా రూ. 148.20

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15.60 పై.
6 మాసాల చందా 7.80 పై.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీథి, మద్రాసు-1



'అమ్మా! మీరు సన్నబడటం పోగొట్టుకున్నందుకు అభినందిస్తున్నాను. కానైతే, ఇకమీద మీరు 'ట్రాజడీ రోల్సే' వేస్తే బావుంటుందేమో!'

## మనలో మాట

ఈ సంచిక తయారయి బజారులోకి వచ్చేసరికి దీపావళి కథలపోటీ గడువు అయిపోతుంది. చాలామంది రచయితలు నియమాలు పాటించకుండా కథలు పంపుతున్నారు. కవరుమీద 'దీపావళి కథల పోటీకి' అని వ్రాయకపోవటమే కాక, కథలు పంపి తర్వాత దానిని పోటీకి స్వీకరించమని కోరేవారూ, పేర్లు పెట్టటం మరిచిపోయి వేరుగా పేర్లు వ్రాసి పంపేవారూ కూడా ఉన్నారు! పేజీల విషయంలో అసలే నిబంధనలని అశ్రద్ధ చేస్తున్నారు!!

*   *

'క. ని.' గారి రచన మరొకటి ఇంతకుముందు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడింది...

*   *   *

'ఉత్తరాలు' శీర్షికలో కన్నాని నుంచి శ్రీ పాలంకి వెంకటేశ్వరులుగారి ఉత్తరం ప్రచురించాము కాని ఆ ఉత్తరాన్ని అనుసరించి తీసుకునే చర్యలో మాకు ఎటువంటి బాధ్యతా ఉండదని పాఠకులు గమనించాలి. ఈ విషయమై మాకు ఉత్తరాలు వ్రాయవద్దని కోరుకుంటున్నాము.

*   *   *

పైవారం దసరా సంచికను ఎప్పటికిలాగే ఎన్నో ప్రత్యేకమైన విశేషాలతో వెలువరుస్తున్నాము. ఇవతల పేజీలో దాని వివరాలు కొన్ని చూడవచ్చును.

## విషయానుక్రమణిక

ముఖచిత్రం : "మంచి మనిషి"లో రామారావు, జమున.


**కథలు :**

చీకటి — 10
ఆకలివాన — 28
దడుసుకొన్న దయ్యం — 42
త్రైలోక్యవశ్యాతకం — 46

**సీరియల్ కథలు :**

హా దారుణ కుసుమాలు — 16
అయిదుగుళ్లు — 34

**శీర్షికలు : వ్యాసాలు : సినిమా.**

ఉత్తరాలు — 4, ఊవెన్ కార్ట్యాన్ — 6, ఢిల్లీలేఖ — 7, ఇంటింటి పజ్యాలు — 8, వనితాలోకం — 13, వనితావాణి — 14, వారఫలం 22, పదం.ప.అ — 27. సినిమా — 54.


ఇదీ తతంగం!
ప్రతిపక్షాల దాడి
సంజీవరెడ్డి
కాంగ్రెస్ మెజారిటీతో ఆత్మరక్షణ
మనిద్దరికి ఒకటే పోలికలున్నా యే కదా!
క్రుశ్చేవ్
దెబ్బ తిన్నవాడే దెబ్బ తీశాడు!
సాదిక్
భయంకర ధోరణులు
చైనా

# న్యూఢిల్లీ నిజస్వరూపం!

దయ్యాలు, పిశాచాలు వున్నాయో లేదో నాకు తెలియదుగాని-ఢిల్లీ ప్రజలను మాత్రం పచ్చకామెర్ల వ్యాధి పిశాచమై, దయ్యంలా బాధిస్తున్నది. మంచినీటి విషయంలో శ్రద్ధవహించమని ఢిల్లీ ప్రజలకు దాదాపు 15 రోజులనుంచి హెచ్చరికలు వచ్చాయి. ఆరోగ్య శాఖా మంత్రిణి డాక్టర్ సుశీలా నయ్యర్, పాపం, ఎంతో దయతో, ప్రజలకు సలహాయిస్తూ, మంచినీటిని మరగబెట్టుకొని త్రాగమని చెప్పారు. అంతటితో అయిపోలేదు. మొన్న మంగళవారంనాడు విడుదల అయిన ప్రకటన ప్రకారం స్నానంచేయటం కూడా ప్రమాదమని తేలింది.

పునర్వ్యవస్థీకరించవలసి ఉన్నది. వేలమంది ప్రజానీకం ఎంతో ఆశతో చావుకోసం ఎదురు తెన్నులు చూస్తున్నారు. ఈ స్థితిలోనే, కొందరు 'డాబు పెద్దలు' తమ హోదాను వ్యక్తీకరించు కొనేందుకు ''పుష్పవిక్రేతల'' ప్రదర్శనలను ఏర్పాటుచేయటంమాత్రం మానుకోలేదు.

## గ్రుడ్డిదీపం చాటుప్రజలు

మరిగిన నీరే త్రాగమని ప్రజలకు హెచ్చరిక వచ్చినట్లు పైనే చెప్పుకున్నాం. ఇదిమాత్రం తేలికా?— మురికివాడల్లో అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకుని జీవించే సామాన్యునికి నీటిని మరగ బెట్టుకుని త్రాగే వసతులు, అవకాశాలు ఎలా ఉంటాయి? పోనీ, తనకూ, గ్రుడ్డి దీపం చాటున జీవిస్తున్న తన కుటుంబానికీ టీకాలు వేయించే సహనం అతనిలో ఇంకా చచ్చిపోకుండా ఉంటుందా?

చావు, భీభత్సముా దారుణంగా వేలమంది ప్రజల క్రీనీడల్లో

కాంగ్రెసువారి 'హాటకర' కనుక, ఈ రహస్యాలన్నీ నిగూఢంగానే ఉండిపోయాయి.


## కనువిప్పు కలగాలి

ఈనాటి పరిస్థితికూడా చర్చనీయమే. ఢిల్లీకి లోక్‌సభలో ఐదుగురు, రాజ్యసభలో ముగ్గురు ప్రతినిధులు ఉన్నారు. వీరిలోనే ఒకరు స్టేట్ మంత్రి, మరొకరు డిప్యూటీ మంత్రి. ఢిల్లీ మాజీ ఆరోగ్యశాఖామంత్రికూడా, స్పీకరు ప్రస్తుతం కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణి. చెప్పొచ్చే దేమంటే, ఢిల్లీకి 'స్వపరిపాలన' కావాలనే వారందరికీ 'ఈనాటి ఢిల్లీ అనారోగ్య పరిస్థితి' కనువిప్పు కావాలి. ఇక్కడ ఏ నోటవిన్నా, ఢిల్లీ దుర్నీతి ప్రసక్తే...... ఇదే ఇలా ఉంటే, ఢిల్లీ వరద బాధితుల కష్టాలు ఎలా పరిష్కరింపబడుతున్నాయో భగవంతుడికే తెలియాలి!

ప్రధాని శ్రీ శాస్త్రి ఢిల్లీ వ్యవహారాల్లో కల్పించుకుని, నగరపాలనకు పట్టిన బూజును దులపటానికి ఇది తరుణం. ముఖ్యమైన అంశం స్వపరిపాలనకాదు— సమర్థవంతమైన పాలన. కేంద్రంలోని ప్రతి మంత్రిత్వ శాఖా ఢిల్లీ వ్యవహారాల్లో తల దూర్చటంకంటే, ప్రత్యేకశాఖ ఒకటి ఉండటం చాలా అవసరమూ, మంచిదీ.

ఢిల్లీ పౌర పాలక సంఘం అధికారులను తగ్గించి,

# వ్యాధి పీడితులయిన ప్రజానీకం: చావు కోసం ఎదురుతెన్నులు...!



## ప్రధాని అసహాయస్థితి

ప్రధానమంత్రి అంతటివాడే, టౌన్ ప్లానర్ల విషయంలోను, రైల్వే, ఇరిగేషన్ ఇంజనీర్ల విషయంలోను, అసహాయత వెలిబుచ్చితే, సామాన్య పౌరుడు ఇలాంటి వ్యవహారాల్లో చేయగలిగిందేముంటుంది?

ఢిల్లీలో ఈ విషపు నీరు ఎందుకున్నట్లు? బాధ్యత ఎవరిది?.........ఈ సందర్భంలో చెప్పుకోదగిన కనీసపు చర్యలైనా తీసికొన్నట్లు కనుపించదు. ఉదాహరణకు, ఈ విష వాతావరణానికి ప్రజల బాధ్యత ఎంతో చెప్పటంకూడా జరగలేదు. ఇటీవలి వరదల అనంతరం రూపుమాసిపోయిన ఢిల్లీ గ్రామీణ ప్రాంతాలతో నాలుగింట మూడింటిని

దాక్కొని పరిహసిస్తుంటే, కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిణిలాంటివారు మాత్రం కుటుంబ నియంత్రణ, మశూచి నివారణలను గురించి పత్రికాగోష్ఠులు జరుపుతూ కాలక్షేపమూ, కాలయాపనా చేస్తున్నారు. ఇక, ప్రభుత్వ పెద్దలు సరేసరి, ఏదో సమయానికి తమకు తోచిన తీర్మానాలు చేస్తూ, 'దూడమేతకై తాటిచెట్టెక్కిన' వారి కథలను గుర్తుకు తెస్తున్నారు!

'స్వపరిపాలన' అనే ఈ ప్రజాస్వామ్య వినూత్న ప్రయోగం సాధించిన ఫలితాలు, విజయాలు ఏమిటి?— ఈ సమస్యకు ఒకానొక దశలో బ్రహ్మముడి పడిపోయింది. ఈ ముడి విప్పేందుకు మాజీ ప్రధాని శ్రీ నెహ్రూ రోజుకు ఒక గంట వంతున నెల రోజులపాటు కేటాయించారు. తర్వాతనే రాజకీయమైన ఒక శస్త్రచికిత్స జరగటం; ఒకానొక ప్రదేశంలో స్పీకరు ముఖ్యమంత్రి కావటం, ఆరోగ్యశాఖామంత్రి స్పీకరు పదవిని అధిష్ఠించటం. ముఖ్యమంత్రి ఒక మెట్టు క్రిందకు దిగటం జరిగిపోయాయి. ఇదంతా

వాటిలో కొన్నింటిని ఢిల్లీ కమీషనర్‌కే అప్పగిస్తే కొంత ప్రయోజనం ఉంటుంది.

ఇటీవలనే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ఢిల్లీ గురించి వ్రాస్తూ, దాదాపు పక్షం రోజులనుంచి (అనాటికి) ఢిల్లీలోని రెండున్నర మిలియన్ల ప్రజలు వ్యాధి పీడితులై ఉన్నారనీ, వీటిలో చాలా కేసులు మరణానికే దారితీయవచ్చుననీ వ్రాసింది.

'హిందుస్థాన్ టైమ్స్' పత్రిక సంపాదకుడు సంవత్సరం క్రితమే ఇలా వ్రాశాడు: ''మనం చెల్లించేదానికి ప్రతిఫలం ఇవ్వమని ప్రజా సంస్థలను మనం అడగలేమన్న అభిప్రాయానికి అలవాటు పడిపోతున్నామా అన్నదే ప్రస్తుత ప్రశ్న. మనం ఎందుకు ఉపేక్షించాలి.........?'' అని వ్రాశాడు.

ఇంత సిద్ధాంత రాద్ధాంతాలు జరుగుతున్నా ప్రధాని శ్రీ శాస్త్రి ఒక అంశం మరచిపోకూడదు. ఢిల్లీ నగరం భారతదేశానికి ఆదర్శంగా ఉండాలి; ఇదే కీలక నగరం— అందువల్ల ప్రధాని ప్రత్యేక శ్రద్ధ వహించందే లాభంలేదు.

* * *

అవిశ్వాస తీర్మానం విషయంలో అనుకున్నట్లే జరిగింది. స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎన్.సి.చటర్జీ ప్రభృతులు, కొందరు కమ్యూనిస్టుల అండదండలు చూచుకొని ప్రతిపాదించిన తీర్మానానికి భారీ ఎత్తున వ్యతిరేకత రావటంతో, అది వీగిపోక తప్పలేదు.

# పటాపంచలయి పోయిన అవిశ్వాస తీర్మానం: నాలుగవ ప్రణాళికపై ఆర్థిక మంత్రి ప్రసంగం!!

ఆహారపు కొరత, ఆకాశాన్ని అంటుతున్న ధరలు, లంచగొండితనం మొదలైన అంశాలను ప్రాతగా తీసుకునే, అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించటం జరిగింది. ముఖ్యంగా కమ్యూనిస్టులు తమ ప్రసంగంలో, "నెహ్రూ విధానాలనుంచి దూరంగా పోతున్నందుకు" ప్రభుత్వాన్ని నిందించారు.

ప్రధాని శ్రీ శాస్త్రి మాత్రం ఆలోచనలో పడిపోయారనే చెప్పాలి. తాను చెప్పగలిగిన సమాధానం నిర్మొహమాటంగా చెప్పారాయన.

శ్రీ శాస్త్రి ఏంచెప్పినా నిర్మొహమాటంగానే చెప్తారు. ఆయన కేంద్రమంత్రి ఎస్.కె.డేతో కూడా నిక్కచ్చిగా మాట్లాడారు. కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకులనుంచి జీపులను తీసుకోవాలని, బ్లాక్ అధికారులు ఒక ఊరినుంచి మరో ఊరికి నడిచి తిరగాలని, అధికారులు స్వయంగా రైతులను కలిసి, వాళ్ళతో మాటా మంచీ మాట్లాడుకోవాలని శ్రీ శాస్త్రి నిష్కర్షగా చెప్పారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ శాఖ ప్రధానంగా 'వ్యవసాయోత్పత్తుల అభివృద్ధి' మీదనే తమ దృష్టిని కేంద్రీకరించి ఉండాలనికూడా శ్రీ శాస్త్రి చెప్పటం, ఆయన నిర్మొహమాటపు వైఖరిని తెలియజేస్తున్నది.

'ధరల పెరుగుదల' సమస్య సంగతికూడా ప్రధాని సముచిత రీతిన ప్రస్తావించారు. "యథావిధిగా తయారవటం, అధిక వేతనాలు కోరటం చాల సులభమే. కానీ, సమస్యను పరిష్కారం చేయటానికి ఇలా ప్రారంభం చేయటంవల్ల అసలు సమస్యే అడుగంటిపోయే ప్రమాదం ఉన్నది." అన్నారాయన.

మునుపటి నాయకుని అడుగుజాడల్లోనే ఈనాడు తాము నడవలేకపోవచ్చుననే సందేహాన్ని శ్రీ శాస్త్రి వ్యక్తీకరించకపోలేదు. ఆ మాటకొస్తే, గాంధీజీ అభిప్రాయాలకు నెహ్రూజీ విధానాలకు ఎంతో వైవిధ్యం ఉన్నది. అయినా, శ్రీ నెహ్రూ అనుసరించిన శాంతియుత సహజీవనమార్గం, అలీన విధానం, ప్రజాస్వామ్య సోషలిజం మొదలైన అంశాలమీదనే నేటి ప్రభుత్వంకూడా ఆధారపడి ఉన్నది. ఇంకా— అయూబ్‌ను కలిసి మాట్లాడేందుకు తాను ఎదురు చూస్తున్నట్లు శాస్త్రి అన్నారు. చైనాతో శాంతియుత సంప్రదింపులు జరగగల అవకాశాన్ని ప్రధాని తమ ప్రసంగంలో త్రోసిపుచ్చలేదు. ప్రెసిడెంటు కెన్నెడీని శ్రీ శాస్త్రి ఉదహరిస్తూ, "మనం భయంతో సంప్రదింపులు జరపవద్దు. కాని సంప్రదింపులు జరపటానికి మాత్రం భయపడనక్కర్లేదు" అన్నారాయన.

* * *

శ్రీ టి.టి.కె. తమ ప్రసంగంలో ఈనాటి ఆర్థిక పరిస్థితిని గూర్చి ముచ్చటించారు. నాలుగో ప్రణాళికకు సంబంధించిన అంశాలనుకూడా ఆర్థికమంత్రి స్థూలంగా సమీక్షించారు. వ్యవసాయోత్పత్తి కనీసం ఐదు శాతమైనా పెరగనిదే ప్రభుత్వం తృప్తి చెందబోదని శ్రీ టి.టి.కె. ఉవాచ.

పారిశ్రామిక రంగంనుంచి తగినంత ప్రోత్సాహం లేనిదే వ్యవసాయంకూడా అభివృద్ధి చెందదని ఆయన అంగీకరించారు. ప్రణాళికను సంపూర్ణమైన స్వరూపంగానే తీసుకోవాలిగాని, వ్యవసాయం వేరని, పరిశ్రమలు వేరని భావించరాదని, ఈ రెండింటి మధ్య పోటీలు వచ్చే ప్రశ్న ఉత్పన్నం కాకూడదని ఆయన అన్నారు. అదనంగా కేంద్రీకరించవలసిన అంశాలను ఆయన ఇలా వివరించారు:

1. ప్రస్తుతపు వ్యవసాయం బాగా అభివృద్ధి చెందటానికి, ఎరువులు, క్రిమిసంహారిణులు, ట్రాక్టర్లు, పంపులు, డీసెల్ ఇంజన్లు మొదలైన వ్యవసాయక పరికరాలు విరివిగా ఉత్పత్తి అవుతూ ఉండాలి.

2. భారీ ఇంజనీరింగు, ఇతర ఇంజనీరింగు పరిశ్రమల నిర్మాణం శీఘ్రగతిని పూర్తికావాలి. ప్రణాళికా పథకాలతో పక్కని సమన్వయం కుదరగల ఇతర పథకాలుకూడా అవసరం. దీనికితోడు భవిష్యత్తులో జరగవలసిన పారిశ్రామిక అభివృద్ధికూడా నేటినుంచే గట్టి పునాదులను ఏర్పరచుకోవాలి.

3. ప్రస్తుతం అమలులో ఉన్న విస్తరణ పథకాల ద్వారా దుక్క ఇనుము, ఉక్కు ఉత్పత్తి అధికం చేయటం, అల్యూమినియం, రాగి, జింకు మొదలైన లోహాల ఉత్పత్తిని పెంచటం జరగాలి.

4. బట్టలు, చక్కెర, మందులు, కిరసనాయిలు, మిరియాలు మొదలైన దైనందిన వాడకానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తులను పెంచటం జరగాలి.

5. సిమెంటు మొదలైన నిర్మాణపు పనుల అవసరాల ఉత్పత్తులను అధికం చేయాలి.

6. విదేశాలనుంచి దిగుమతి చేసుకునే ఉన్ని, నూలుల స్థానే ఇండియాలోనే ఉత్పత్తులు కావటం జరగాలి.

విదేశీ మారక ద్రవ్యపు కొరత దృష్ట్యా, జరుగవలసిన కృషికూడా ఎంతో ఉన్నది. ఆ కృషికూడా శ్రీ టి.టి.కృష్ణమాచారి స్థూలంగా సమీక్షిస్తూ తీసికోవలసిన చర్యలను గురించి ప్రస్తావించారు.

శ్రీకృష. ★

ఢిల్లీ నగర కార్పొరేషన్‌వారు సరఫరా చేస్తున్న నీటిలో 'తేలు' ఒకటి వచ్చిన దృష్టాంతాన్ని కాంగ్రెసు సభ్యుడైన మహారాజ్ కుమార్ (విజయనగరం) ఇటీవలనే లోక్‌సభ దృష్టికి తెచ్చారు. ఈ తేలు పాత ఢిల్లీలోని ఒక కొళాయి ద్వారా వచ్చే నీటితోపాటు వచ్చిందని ఆయన అన్నారు.

ఇదే సందర్భంలో ఆచార్య శ్రీ జె. బి. కృపలానీ మాట్లాడుతూ, "నా మటుకు నేను స్నానంచేసి ఇరవై రోజులు అయింది. 'ఈ నీళ్ళు స్నానానికైనా పనికిరావని నా భయం" అన్నారు.

## ఇంటింటి పజ్యాలు

ఆరుద్ర


### అబలా నచ్చరిత్ర

కొత్త కోడలు పెద్ద గునపాన్ని తీసుకొని
అత్తగారిని పొడిచె నూరుపోట్లు
అన్యాయ మన్యాయ మన్యాయ మంటూ
ఆడబిడ్డను పొడిచె నూటొక్క మాట్లు.

### ఇవి నాకళ్ళద్దాలేనా?

పరీక్షా ఫలితాల పేజీలలోని అన్ని నెంబర్లూ
పనికట్టుకొని చదివే చదువర్లు
మొట్టమొదట ప్రూఫురీడర్లు
కట్టకడపట తప్పిన కుర్రాళ్ళ ఫాదర్లు

మోనార్క్ పురుషులకై ఒక క్రొత్త టాల్కం పౌడర్. జె. కె. హెలన్ కర్టిస్ లిమిటెడ్, వారిచే, లోకప్రసిద్ధి పొందిన హెలన్ కర్టిస్ అమెరికా వారి సహకారముతో, భారతదేశమందే తయారు చేయబడు చున్నది. ముఖక్షౌరానంతరము, స్నానానంతరము మోనార్క్ వాడండి. అది మీకు హాయి గొలుపును మరియు మిమ్ములను మిక్కిలి వుల్లాసకరముగా, వుత్సాహకరముగాను వుంచును.






“నీకీ సంగతి తెలీదు కదూ? — అంటుకే చెబుతున్నాను. జాగ్రత్తగా విను. భగవంతుడు తినవద్దన్న పెట్టు పండును ఆడదాని మాయలో పడి ఓ మగవాడు తినడంతో, ఆ భగవంతుడికి కోపం వచ్చి, వాళ్లను ఘోరంగా శపించాడు.”

“ఏమని?” పరధ్యానంగా వున్నవాడల్లా నావేపు తిరిగి అడిగాడు శివశాస్త్రి. నా చేతిలో సిగిరెట్టు కాల్తోంది. సిగిరెట్టు లాంటి అతని జీవితం కాలి పోతోంది. విక్షేపం లాంటి జీవితం పొద్దైపోతున్న బాధ అతని కళ్లలో స్పష్టంగా కన్పిస్తోంది.

“ఏమనా? పగటి వెలుగు తగ్గిపోయి, రాత్రి చీకట్లో మీరు తారట్లాడతారని.” అని శపించాడా భగవంతుడు. “చీకటి వంటి చావు నిన్ను క్రుంగ దీస్తుంది” అన్నాడు మళ్లీ.

“పూర్ ఫెలో!” శివశాస్త్రి నిట్టూర్చాడు.

“ఇంకా వుంది విను. ఆ స్త్రీ పురుషుల కిరువురికీ భగవంతుని శాపం భరింపరానిదైంది. చీకటి ఎట్లా వుంటుందో అంతవరకూ వాళ్లిద్దరూ చూడక పోయిరి! అయినప్పుడు ఇహ చావంటే వాళ్లకేం తెలుసు? పోనీ ఎట్లా వుంటుందో తెల్సుకుందామన్నా, శాపం ఇచ్చిన దేముడూ, శాపం ఇప్పించిన సైతానూ ఇద్దరూ కనిపించకుండా పోయారు. దిగాలు పడి, వన్నె దరిగి, ఆ దంపతులు ఒక చెట్టు నీడన ఒకరి కౌగిలింతలో మరొకరు కొంతసేపు వూరట పొందారు. దుఃఖించి కళ్లు మూసుకున్నారు. కళ్లు మూసుకున్న వాళ్ల కిద్దరికీ తమ చుట్టూ ఏదో మాయ క్రమ్ముతున్నట్లయింది. అరమూతలుగా రెప్పలు విప్పి చూస్తే, అప్పటి కప్పటికే సూరీడు పడమటి కొండ ప్రక్కన వున్న లోయలోకి జారుతున్నాడు. ... వాళ్లకు కాలమే తల్లక్రిందులైనట్లనిపించింది. వారి చుట్టూ నీడలను పర్చిన ఎండ క్రమ క్రమేపి తనే ఒక పెద్ద నీడగా కరిగిపోయింది. నల్లని నీడ, పాపం లాంటి నీడ, భయం కల్గించే నీడ, చీకటి నీడ వాళ్ల దేహాలనూ ఆత్మలనూ కబళించింది. కళ్లు తెరిస్తే చీకటి. కళ్లు మూస్తే చీకటి. అంతరంగంలో చీకటి. ఆకాశం నిండా చీకటి. ఎట్లా చిక్కని వానలాంటి ఆ చీకట్లో బ్రతకడం? వాళ్లు మరింతగా ఒకరినొకరు కౌగిలించుకున్నారు. ఒకరి కన్నీటి నొకరు తుడుచుకున్నారు. ఇంతలో ఆకాశం మీద పువ్వులు పర్చినట్లు, నిరాశ వెలార్చిన పెదవుల మీద నవ్వులు పర్చుకున్నట్లు నక్షత్రాలు ఒక్కటొక్కటే పొడిచాయి. నక్షత్రాలు పొడిచిన కొద్ది సేపటికి చంద్రుడున్నూ ఉదయించాడు. ఎక్కడి చీకటి అక్కడ కరిగి పోయింది. దేవతల వరం లాంటి వెన్నెల దివి నుండి భువికి విస్తరిల్లింది.

‘చీకటి తర్వాత ఇంతటి వెన్నెల వుందా?’ అన్నాడా మగవాడు.

“‘చీకటి తర్వాత ఏముందో తెలీక ముందుగా చీకటిని చూసి భయపడ్డాం. చావు తర్వాత ఏముందో తెలీక చావును గురించి అనవసరంగా భయపడుతున్నాం. చీకటీ, చావు కూడా ఎంతో అవసరమే, తర్వాత వచ్చే వెన్నెలకూ, సుఖానికీ!’ అన్నది ఆ చిన్నది.”

‘పేరబుల్’ చెప్పడం ఆపి శివశాస్త్రి వేపు చూశాను. మేమిద్దరం కాలేజీ కాంటీనులో కాఫీ తాగుతున్నాం. దగ్గర్లో ఎవరూ విద్యార్థులు లేరు. లెక్చరర్లు కూడా, చాలామంది, ఆ రోజు పని పూర్తి చేసుకుని నాలుగింటికే ఇళ్లకువెళ్లి పోయారు. కాలేజీ నిద్రపోతున్నదా అనిపిస్తున్నది.

శివశాస్త్రి నా కథనం గురించి పట్టించుకొన్నట్టు లేదు. మాతితో నుంచి మాట్లాడుతున్నట్లుగా అన్నాడు. “నా నాన్న జబ్బు మరీ మరీ ఎక్కువౌతోందిరా!” తాగుతున్న కాఫీ బల్ల మీద పెట్టి శాస్త్రి వేపు చూశాను. వాడికి ఇంకా ముప్ఫై ఏళ్లన్నా నిండలేదు. అప్పుడే ప్రక్కల జుట్టంతా నెరసి పోయింది. ముడుతలుపడ్డ దవడలు. కళ్లు గుంటలు పడి లోపలకు పీక్కుపోయాయి.

“ఇదివరకోసారి చెప్పావ్. అదే జబ్బు మళ్లీ వచ్చిందా?” నాడు అడ్డంగా తలవూపాడు. “ఇదో క్రొత్త రకం. ఏదైతే ఏం — నా ప్రాణాలు కొరుక్కు తింటోంది.”

శివశాస్త్రి నేనూ చిన్నప్పటి నుంచి కలిసి మెలిసి చదువుకున్నాం. వాడేమీ పెద్దగా ఆస్తిపాస్తులు వున్నవాడు కాదు. వాళ్ల నాన్న యాయావారం ఎత్తుకుని, ఆ మధ్యలో అడపా దడపా బ్రాహ్మణార్థాలకు భోక్తగా వెళ్ళి, వాళ్ళో వాళ్లో వీళ్లో అర్ధా ఇస్తే దాంతో కుటుంబాన్ని ఈడ్చేవాడు. శివశాస్త్రి ఒక్కడే ఆయనకు కొడుకు కావటం చేత, సాంప్రదాయపు చదువులు గిట్టుబాటు కావనుకొని, వాడికి ఇంగ్లీషు చదువు చెప్పిద్దామని ఆశ పడ్డాడు. నిజానికి శివశాస్త్రి నాకన్నా తెలివిగలవాడు. యస్. యస్. యల్. సి. లో మార్కులు కంతా ఫస్టున ప్యాసైనాడు.

ఓ రోజున వాళ్ల నాన్న దగ్గర నాకున్న చనువు

తోటి, "ఏమండీ ! శాస్త్రిని కూడా కాలేజీలో చేర్పించండి. నేనూ చేరుస్తున్నాను. ఇద్దరం కలిసి చదువుకుంటాం" అన్నాను. (గుడ్డిలో మెల్లగా) క్రొత్తగా ఆ సంవత్సరమే మేమున్న ఊళ్లో కాలేజీ పెట్టారు.

ఆయన ఏమనుకున్నాడో, ఏం బాధలు పడ్డాడో నాకైతే తెలీదు కానీ, శాస్త్రిని మాత్రం కాలేజీలో చేర్పించాడు. సంవత్సరం నిండకుండానే వాడికో పెళ్లి సంబంధం ఖాయపర్చాడు. ఆ పెళ్లి షరతులు కూడా చాలా తమాషాగా వున్నాయి. ఉభయ ఖర్చులూ వధువు వేపు వాళ్లే పెట్టు కొనేట్లు. ఇంటర్మీడియేటు ప్యాసు కాగానే ఆనర్సుకు అల్లుణ్ని పంపే ఏర్పాటు ఆ మామగారే చేసేట్లు. వాడికి నిజానికి ఇంకా అప్పటికి పద్దెనిమిదేళ్లయినా నిండ లేదు. ఎదురు తిరిగే వయసు. కోరికలను నిగ్రహించుకోలేని మనసు. పైకి తనకు పెళ్లి అయిందని స్నేహితులకందరికీ ఎక్కడ తెలిసి పోతుందేమో నన్న లజ్జ. లోపల భార్య మీద విపరీతమైన కాంక్ష. ఇంతలో వాడి భార్య నీళ్లు పోసుకుంది. అంతవరకూ శాస్త్రి ఇంతటి వ్యవహర్త అయ్యాడని వాడి తల్లి దండ్రులకీ తెలీదు ! శాస్త్రి అటు ఇంటర్మీడియేటు ప్యాసు కావడమూ, ఇటు అతని భార్య కొడుకు నెత్తుకుని అత్త వారింట అడుగు పెట్టడమూ ఒక్కసారే జరిగాయి.

అప్పటికి శాస్త్రి కొంచెం పొడుగెదిగాడు.

మొహంలోకి ఒక వింత కళ వచ్చింది.

ఆ తర్వాత నేను మద్రాసుకు వెళ్లిపోయాను. బి. యస్. సి. చదవటానికి. మా కాలేజీలో ఇంకా సైన్సు కోర్సులు ఓపెన్ చెయ్యలేదు. బి. ఎస్.సి రెండేళ్లు చదివి, మద్రాసు వాతావరణానికి అలవాటు పడి, సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు కాలక్షేపం కాక కొంతా, స్నేహితుణ్ని చూద్దామని కొంతా మనసులో కోరిక పడి వాడి ఇంటికి వెళ్తే, శాస్త్రి ఇంట్లో లేడనీ, కోపం వచ్చి దేశాల మీదకు పోయాడనీ తెలిసింది ! !

వాళ్ల నాన్న నా దగ్గరకు వచ్చి కళ్లల్లో నీళ్లతో "నేనేం ద్రోహం చేశాను నాయనా వాడికి ? నాకు చేతనైనంత వరకూ రెక్కలిప్పించాను. ఏం చేయను ? నేనే, ఆ కొంపా ఆ కొంపా అడుక్కుని బతుకుతున్నవాణ్ని, వాళ్ల మామగారు బి. ఎస్. సి చెప్పించ లేదని, నా మీద కోప్పడితే నేనేంచేయను? పైగా మెడకు ఈ గుదిబండలు నాకు !" అంటూ శాస్త్రి పిల్లలను చూపించాడు.

మొదటిసారి మగపిల్లవాడయితే, రెండవసారి కవల పిల్లలు కలిగారట !

నేను విచారంగా బయటకు వచ్చేశాను.

శాస్త్రి — నేనూ కలిసిమెలిసి ఆడుకున్న రోజులన్నీ జ్ఞాపకానికి వస్తున్నాయ్. గంట కొట్ట గానే గోరి మధ్యగా వున్న వేణుగోపాలస్వామి దేవాలయంలోకి పరుగెత్తుకు వెళ్లేవాళ్లం. ప్రసాదాలకు పోటీ పడి. దూరంగా వున్న కృష్ణ, కాల్వకు మేమిద్దరం తెల్లవారు ఝామునే లేచి, ఇంట్లో వాళ్లు లేవక పోయినా, ఒకళ్లకొకళ్లం తోడు చేసు చేసుకుని, ఆ మెట్ల దగ్గర వంటరిగా చలిలో నిలబడి, భక్తి గీతాలను పాడుకుంటూ స్నానార్థం వచ్చే ఆడంగులకు స్వాగతం పలికేవాళ్లం.

ఏవీ ఆ రోజులు ! కళ్లముందే కల్లలైనాయి. వాడి జీవితమూ పాడైపోతోంది.

నేను మళ్లీ మద్రాసుకు వచ్చేసరికి, నాగది ముందు, కళ్లలో ప్రాణాలు పెట్టుకుని వున్నాడు శివశాస్త్రి. ఆశ్చర్యంతో, ఉద్వేగ లోపలకు తీసుకు వెళ్లి, క్షేమం విచారించా వారం రోజుల్నించీ కటిక మంచి నీళ్లు తాగి నా కోసం అల్లా ఎదురు చూస్తూ ఆ గడప దగ్గర పడి వున్నాడట !

"పోనీ ఉత్తరమన్నా రాయకూడదట్రా ," అన్నాను కొంత బాధతోటి, కొంత కోపం తోటి. వాడు సమాధానం చెప్పలేదు.

"ఒరేయ్ ! మా మామగారు నన్ను అవమానించార్రా ! చదివిస్తానని మోసం చేశారు, నేనేమైనా సరే చదువుకోవాలి. డిగ్రీ హోల్డర్ని అనిపించుకోవాలి. ఇంట్లో వుంటే ఇల్లాలి పోరు. ఎక్కువైంది, ఏదైనా ఉద్యోగం చూసుకోమని. చిన్నతనంలో ఎందుకు పెళ్లి చేసుకోకూడదో ఇప్పుడు బాగా తెలిసి వస్తోంది. ముగ్గురు పిల్లలు. నా మెడకు ఉరిత్రాళ్లు. ఏమైనా సరే నేను డిగ్రీ తెచ్చుకోవాలి."

అతన్ని సముదాయించి, వాళ్ల మామగారికో టెలిగ్రాం ఇచ్చాను. సరిగ్గా ఆయన వచ్చిన సమయానికి వాణ్ని ఇంకో చోటికి పంపించేసి, "చూడండి. పెద్దవాళ్లు మీరు. మీరేదో చదువు చెప్పిస్తారని, వాడెంతో ఆశతో వున్నాడు. వాణ్ని మీరలా నిరాశపర్చకూడదు. వలుగుతి ముందూ ఆనాడు మీరిచ్చిన వాగ్దానం నెరవేర్చుకోండి."

"అల్లుడేడి ?" అన్నారాయన ఆలోచిస్తూ.

"మీరు ఒప్పుకునే దాకా మీ అల్లుడు కన్పించడు, ఒప్పుకోకపోతే అసలు కన్పించడు."

"అంటే ?" అన్నాడాయన కళ్లు చికిలించి.

"ఆత్మహత్య చేసుకోబోతుంటే ఆపాను."

ఆయన నవ్వాడు. నవ్వి అన్నాడు. "మా అల్లుడూ అంత పిచ్చివాడనుకోలేదే ! — మొదట్లో పెళ్లాం పిచ్చి — తర్వాత చదువు పిచ్చినూ."

మొత్తం మీద ఆయన్ను వప్పించి, శివశాస్త్రిని లయోలాలో చేర్పించాను. నేను ఆనర్సు పూర్తి చేసే సరికల్లా వాడి బి. యస్. సి. కూడా పూర్తయింది. అప్పటికి మావూళ్లో క్రొత్తగా పెట్టిన కమిటీ కాలేజీ కొంచెంగా కాలు నిలద్రొక్కుకుంటోంది. ఆ కాలేజీ లోనే నేను లెక్చరర్‌గానూ, శివశాస్త్రి డిమాన్‌స్ట్రేటరు గానూ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాం.

శివశాస్త్రి అప్పట్నించీ మనసులో శల్యంగా వుండేది, తాను 'పోస్టు గ్రాడ్యుయేట్' కాలేక పోయానే అని. నేనే వాడి బాధ చూసి, ఒకటికి రెండుసార్లు అన్నాలు.




"మన పాఠశాల భవనానికి ముందీ రాళ్లతో శంకుస్థాపన చేయిస్తే- భవనం గురించి అయిదో పంచవర్ష ప్రణాళికలో ఆలోచిస్తామంటున్నారు మంత్రిగారు !..."

" ఒరేయ్ ! ఎప్పుడూ అలా దిగులు పెడ్డట్టుగా వుండకపోతే, నువ్వు సంపాయించుకొంటున్న దాంట్లోనే కొంత మిగుల్చుకొని, ఏ భగల్పూర్ యమ్మేకో రిటరేవర్‌కు కట్టరాదూ ; స్వార్జితం కన్నా ఉత్తమం ఏముందిరా ! "

డబ్బు సంపాయించుకోవడం, మిగుల్చుకోవడం మాట ఎట్లా వున్నా, పూర్వ జన్మ పుణ్య ఫలం అన్నట్లుగా, ఇంటికి నిండుగా, పందడిగా, మెడ దండడిగా, ఓ ఆరేడుగురు తయారయారు.

# చీకటి

రోజున నేను క్లాసులో "హీట్" మీద పాఠం చెబుతుండగా, శివశాస్త్రి నా దగ్గరికి హడావిడిగా వచ్చి 'ఎక్స్‌క్యూజ్ మి. వన్ మినిట్' అంటూ నన్ను బయటకు పిల్చి "అర్జంటుగా ఇంటికి వెళ్లాలి. బ్రదర్ ! కబురొచ్చింది. నువ్వు రావాలి నాతోటి. తెలుసుగా, నేపసలే కంగారు మనిషిని." అన్నాడు.


# కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
## రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!




ఎందుకంటె : ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుతులదవి మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది. ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని సచేతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది. పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటె చాల రుచి అంటే వారికి ప్రీతి. పేపు ఉండే దాని పిప్పర్‌మెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి.

మీకు పొడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పొడరు ద్వారా పొందగలరు...ఒక డబ్బా నెలంతా వస్తుంది.




కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

తోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు


" ఏమిట్రా ఆసలు సంగతి ? "

" అదే .. మా నాన్నగారి వ్యవహారం."

శాస్త్రి అప్పటికి అంతకన్నా ఏమీ చెప్పలేదు. దారిలో అసలు సంగతి బయట పెట్టాడు. వాడి చెల్లెలు, పెళ్లి రేపనగా, ఓ సంవత్సరం క్రితం పోయింది, ఏదో విషజ్వరం వచ్చి. ఆ పిల్ల అంటే శివశాస్త్రి వాళ్ల నాన్నకు పంచప్రాణాలునూ. శాస్త్రికీ, ఆ అమ్మాయికీ ఎట్లా లేదన్నా వయసులో అయిదారేళ్ల తేడా వుంది. అచ్చు బంగారు తీగలా వుండేది. శివశాస్త్రి వాళ్ల నాన్నగారు అష్టకష్టాలు పడి సంబంధం తీసుకొచ్చారు. తీరా తీసుకువస్తే ఆ భగవంతుడు చిన్నచూపు చూశాడు. ఆ ఇంట్లో ఆ రోజు చీకటి రాజ్యం చేసింది. ఆ చీకటి శివశాస్త్రి నాన్నగారి మనసును ఆక్రమించి, ఆయన మతి స్థిమితం లేకుండా చేసింది. మేం ఇంట్లోకి వెళ్లేసరికి వాకిట్లో ఓ అయిదారుగురు కుర్చీల్లో కూర్చునున్నారు. వాళ్లేమన్నా బంధువులేమోనని శాస్త్రివేపు చూశాను. వాడూ, తెలీదన్నట్టు మొహం పెట్టాడు.

ఇహ నేనే విచారించ వలసి వచ్చింది. ఆ సంగతి చేయుక తప్పలేదు. అప్పుడు తెలిసింది, వాళ్లు పెళ్లి కుమారుడూ అతని వేపు బంధువులూనని! శివశాస్త్రి నాన్న తనకో పెళ్లి కావల్సిన అమ్మాయి వుందనీ ఆ అమ్మాయిని చూట్టానికి రమ్మనమనీ, వాళ్లని అహ్వానించాట్ట !

సంవత్సరం క్రితం చనిపోయిన అమ్మాయి పెళ్లి సంబంధం ! !

శివశాస్త్రి వాళ్లను చూసి ఎంతో సిగ్గుపడి పోయాడు.

" ఒక్కగానొక్క చెల్లెలండీ! నాకు ఆ అమ్మాయి సరిగ్గా రేపు రాత్రి పెళ్లి అనగా చనిపోయింది అప్పటినుంచీ మా నాన్నగారికి ఇట్లా మతిపోయింది దయచేసి మమ్మల్ని క్షమించండి. మీకు చాల కష్టం కల్గించాం."

వాళ్లు కూడా మంచివాళ్లలాగ వున్నారు అర్థం చేసుకుని, బాధపడి, వెళ్లిపోయారు అప్పటి నుంచి శివశాస్త్రి నాన్నగారు అడపాదడపా ఇట్లాంటి ఉపద్రవాలు తీసుకువస్తూనే వుండే వారు. సమాధానం చెప్పుకోలేక శివశాస్త్రికి తల ప్రాణం తోకకు వచ్చేది. ఒకరోజు రాత్రి వాళ్ల నాన్నను ఎన్నడూలేనిది, ఓ వెర్రి కోపంతో తిట్టాడట.

మర్నాడు నాతో కాలేజీ లో చెప్పుకుని ఏడ్చాడు " నా కోసం గంపెడు చీకటిని నెత్తిన వేసుకుని అష్టకష్టాలు పడ్డ నాన్నకు నేనిచ్చినబహుమతి ఇదిరా " అంటూ తల్చుకు తల్చుకు ఏడ్చాడు ఎట్లా వాణ్ని ఓదార్చడం ?

ఇదిట్లా వుండగానే శివశాస్త్రి తల్లి కూడా చనిపోయింది. శివశాస్త్రి నాన్నగారికి మతిలేని సమయం లో ఆ సంఘటన జరిగింది. కొడుకు స్మశానానికి తీసుకువెళ్లి తగలబెట్టటం కూడా ఆ తండ్రికి తెలీదు. గాజు కళ్లతో జరుగుతున్న తతంగాన్నంతా చూస్తూ నుంచున్నాడు. ఒకరిద్దరు వచ్చి సానుభూతి వాక్యాలు చెప్పబోతే.... " ప్చ్ ! ప్చ్ ! ఎంత ఘోరం జరిగి పోయిందో చూశారా ? పెళ్లి కావలసిన పిల్ల ! పెళ్లివాళ్లు

45 వ పేజీ చూడండి

# స్త్రీలూ - ప్రోత్సాహాలూ!

కె. శ్యామలాసత్యనారాయణ

ఈమధ్యన ఓ పాట కచ్చేరీకి వెళ్ళాను. ఆ గాయకురాలిని ఎక్కడో చూచినట్లు గుర్తు. పాటలన్నీ పాడ్డం అయిపోయిన తర్వాత దగ్గిర వెళ్ళి చూద్దును గదా! అది మా దుర్గ! నాకు అమిత ఆశ్చర్యం వేసింది. గార్దభ కంఠం (స్వరం) గల దుర్గని గొప్ప సంగీత గాయకురాలి స్థానంలో నేను చూచేటప్పటికి నన్ను నేనే నమ్మలేకపోయాను. పైగా అందరూ ఎంతో గొప్పగా మెచ్చుకుంటున్నారు. నాకైతే సంగీతంలో అంత ప్రవేశంలేదు గనుక ఏదో పాటవింటూ ఉంటే హాయిగానే ఉందనిపించింది. అంతకన్నా దాన్ని పొగడలేను. కానీ అసలు అదికాదు ప్రశ్న?

దుర్గకి అంత సంగీత పరిజ్ఞానం ఎలా అలవడింది? అని. ఎందుకంటే వాళ్ల సంగతి నాకు తెలుసు. దుర్గ, కరుణ అని ఇద్దరు అక్కచెల్లెళ్ళు వాళ్ళు. వాళ్ల నాన్నగార్కి సంగీతం అంటే అంత పిచ్చి. కూతుళ్ళు ఇద్దరికీ సంగీతం చెప్పించేవారు. దుర్గ గొంతు బావుండేది కాదు. పాటలు కూడా అంత త్వరగా అందుకో కలిగివుండేదికాదు. కానీ వాళ్ల చెల్లెలు కరుణ ఎంతో బాగా పాడేది. ఏదో నేర్చికున్నంత నేర్చుకున్నారు. తర్వాత ఇద్దరికీ పెళ్ళిళ్ళు చేశారు. అత్తారిళ్ళకి వెళ్ళారు. ఆ తర్వాత ఇదే చూడ్డం దుర్గని!

సరే, మరి అసలు విషయం తెలుసుకోవద్దూ! దుర్గని కచ్చేరి కాగానే కలుసుకుని మా ఇంటికి ఆహ్వానించాను. మా ఇద్దరికీ చిన్నప్పటినుండి మంచి స్నేహం. కాఫీ టిఫిన్లు వగైరాలన్నీ అయ్యాయి. తీరిగ్గా కూర్చున్నప్పుడు అడిగాను, "ఏమిటే అసలు సంగతి? ఇంత సంగీతం ఏదీ నీ కెలా వచ్చింది? నీ కసలు సంగీతం అంటేనే అంత ఇంట్రస్టే లేదు గదా! ఏమిటి కథ?" అని. దాంతో చెప్పుకొచ్చింది. వాళ్ల అత్తవారింట్లో అంతా సంగీత విద్వాంసులుట. అయినా తను ఏమీ వాటిల్లో జోక్యం కల్పించుకుండేది కాదుట. పోతే ఈ చలువ అంతా వాళ్ళాయనదిట. తను ఇల్లాగే చెప్పింది." ఇంట్లో అందరూ సంగీత సాధన చేస్తూవున్నా నాకేమీ అబ్బించేదికాదు. మా అత్తగారి దగ్గర్నించి ఆఖరి మరిది దాక చెప్పేవారు నన్నుకూడా సాధనచేసికోమని. కొన్నాళ్ళు వాళ్ల మాటలు లెక్కచేసేదాన్ని కాను. "ఆఁ, ఇంకా నాకేం వస్తుంది" అని కొట్టి పారేసేదాన్ని. కానీ వాళ్ళు వదిలే వాళ్ళు కాదు. నేను ఖాళీగా కన్పిస్తే చాలు ఇదేగోల. మా వారి సంగతి చెప్పక్కర్లా. తను ఎన్నిరకాల చెప్పగలరో అన్నిరకాలా చెప్తూ నన్ను ప్రోత్సహిస్తూ ఉండేవారు. కొన్నాళ్టికి నాకు కూడా సంగీతంమీద అభిలాష గల్గింది. మావారి ప్రోత్సాహం నన్నెంతో బాగుపర్చింది. నాకుకూడా సంగీతం మాష్టరుగారిని పెట్టారు. నా సంగతి నీకు తెలుసుగదా! సంగీతం అంటే నాకేం ఇంట రెస్టు లేదని! ఇక్కడికొచ్చినా ఈ పోరేమిటని మొదట్లో చిరాకుపడ్డా, తర్వాత తర్వాత నాకుకూడ కొద్ది కొద్దిగా ఆశక్తి కలుగసాగింది. ఇహ సంగీతాన్ని నా అంతట నేనే వృద్ధిపరచుకోసాగాను. అలా సాధన చేస్తూండగా గొంతు కూడా సన్నగా సాగడం ప్రారంభించింది. ఇహ మా ఇంట్లో వాళ్ల ఉత్సాహాన్నికి, ప్రోత్సాహానికి అంతులేదు. ముఖ్యంగా మావారు, పాటలు పాడేవాళ్ళు ఎన్ని జాగ్రత్తలు తీసికోవాలో అన్నీ నా చేత ఎంతో శ్రద్ధగా చేయించేవారు. వక్కలు, తమలపాకులూ ఏనాడూ వేసుకోనిచ్చేవారు కాదు. ఇంతెందుకు? మా వారి ప్రోత్సాహం లేంది నేనీ స్థితికి వచ్చేదాన్నే కాదు. ఏమాట కామాటే చెప్పుకోవాలి! ఇంట్లో నన్ను అందరూ ఉత్సాహపరిచారు. నేనూ పాఠాలు బాగా నేర్చుకున్నాను. మా మాష్టరుగారుకూడా విసుగెత్తించకుండా చెప్పేవారు. రానూ, రానూ, నాకూ అందులోని ఆనందాన్ని అనుభవించడం చేతనయింది. నాకయితే తెలీదుగాని నా పాట మా ఇంట్లో అందరి పాటలకన్నా బావుంటుందిట గొంతుకూడా సున్నితంగా తయారయిందని అందరూ అంటారనుకో! ఏదో ఇలా జరిగిపోతోంది. మా ఇంట్లోకల్లా నేనే కచేరీలు చేసేదాన్ని నేను మొదట్లో ఇందుకు ఒప్పుకోలేదు. కానీ మా ఇంట్లోవాళ్ళా మా వారి ప్రోత్సాహంవల్ల, నేను బయటికి వచ్చి కస్త నేనూ ఓ మనిషినని, నాకూ ఓ విద్యలో ప్రావీణ్యం ఉందనీ ఆత్మతృప్తి పొందగలుగుతున్నాను".

"మరి నీ చెల్లెలిని కూడా నేర్చుకోమనక పోయినావా?" అని అడిగాను. దానికి ఓ నిట్టూర్పు విడిచి అంది "సరేలే, దాని సంగతే అడిగా, దానికి సంగీతం అంటే ఎంత ఇష్టమో వాళ్ళాయనకి అంత గిట్టదు. అయినా ఇంకోళ్ళు పాడుకుంటుంటే ఏమీ అనడనుకో, అయినా కరుణకి భర్త ఇష్టం లేని పనులెందుకు చెయ్యాలనిపించిందో ఏమో, సంగీత సాధన లేకపోగా వచ్చిన పాటలైనా పాడుకోకుండా ఉండేసరికి కొన్నాళ్లకి ఆ పాటలు అన్నీ మర్చిపోయింది. ఇప్పుడు ఎక్కడయినా దాని గొంతు విప్పాలంటే దానికి చచ్చే భయం. గొంతు స్వరాలు కూడా మారిన్నై. అది పాట మొదలుపెడ్తే వణుకు పుట్టుకొస్తుందిట దానికి. పైగా దానికి పిల్లలు లేరు. అతడు క్యాంపులకని వెడుతూ ఉంటాడు. బోలెడు తీరిక అయినా అది సంసారంలో పడి అన్నీ మర్చిపోయిందిలే......అంటూ ఏమిటేమిటో చెప్పింది. నేనొక నిట్టూర్పు విడిచి వూరుకున్నాను.

ఇంతకీ ఏమిటంటే మనిషిలో కొన్ని కొన్ని ప్రతిభలు పైకి కనపడకుండా దాక్కొని ఉంటై. వాటిని ఏమాత్రమైనా గమనించ గల్గి ప్రక్కవాళ్ల ప్రోత్సాహం ఉంటే అవి బయటకు వచ్చి రాణించగలవు. అయితే ఈ వ్యక్తిలోగల గుణాలు, భావాలు మంచివై దేశానికి, కాకపోయినా తన ఇంటికీ, ఆఖరుకు తనకైనా ఎంతో సంతోషం శుభం కూర్చేవి ఉన్నై లేక చెడ్డవై తననీ, తన వంటనీ, ఇంటనీ గుల్లచేసి నల్గురిలో నవ్వులపాలు చేసేవి ఉన్నై. కనుక మనిషిలో మంచి గుణాలు చెడ్డ గుణాలు రెండూ ఉంటై. కాకపోతే కొద్ది హెచ్చుతగ్గులు తేడాలో. వీటిల్లో కొన్ని పైకి కను




"ఇవాళ—కాదు, ఇన్నాళ్టికీ—మన హోటల్లో కాఫీ ఫస్టుగా బెస్టుగా వుందయ్యా."
"ఆఁ! మీకిచ్చింది. మా యజమాని తాగుతూ వదిలిపోయినదై వుండాలి సార్."

చేవి. కొన్ని కనుపించనివి. అజ్ఞాతంగా ఉన్న కొన్ని శక్తుల్ని పైకి తీసికొనివచ్చి వాటిద్వారా లోకానికి లేక ఎవరికైనా ఉపకారమో, అపకారమో చేయించే శక్తి ప్రోత్సాహానికి ఉంది. అసలు మనిషికి ఒకదాని యందు ఉత్సాహం ఒక వంతు ఉందీ అంటే తక్కిన మూడు వంతుల ప్రోత్సాహం ఉన్నట్లయితే అదేదో


పుస్తకములు

5 పుస్తకముల సెట్టు  రు. 3–50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/–. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

**ARHANT BOOK DEPOT,**
26, ALIGARH (U. P.)



పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వ్రేళ్లుపాతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్లు తగిలిన త్రుళ్లిపడువారు పై పూతగావాడిన వ్రేళ్లతోసహా మాయించేయగల సంజీవి. వెల పోస్టుఖర్చులతో రు.4–25న.పై.

**కొక్కోకము** చిత్రపటములు గలది. రు. 1–50
**దాంపత్య రహస్యములు** ... రు. 3–00
**తెలుగు హిందీ స్వయంశిక్ష** రు. 4–50

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.

ప్రభ అండ్ కో.
**3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు–1.**





ఐటెక్స్ కాటుక
శాస్త్రీయంగా తయారైనది
చిన్నపిల్లలకు కూడా వాడవచ్చును.
ఐటెక్స్ బిందీ
అనేక రంగులలో లభించును.
అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.


# వనితాలోకంవ్యాసం

ఒక రూపం దాలుస్తుందన్న మాట !

ఒక వ్యక్తి తనకు తానై ఏ పనీ చెయ్యలేక పోవచ్చు. అదే ప్రక్క వ్యక్తి ప్రోత్సాహం ఉంటే ఆత్మబలం పెంపొందించుకుని చెయ్యగలుగుతాడు. అసలు మనిషిలో ఒకపని చెయ్యాలనే కోరిక ఉండి పరిస్థితుల ప్రాబల్యంవల్లగానీ లేక ఏ ఇతర కారణాలవల్లగానీ లేక చేయలేనప్పుడు తన ఆత్మీయులు అనుకున్నవారు చేసే ప్రోత్సాహానికి ఎంతో బలం ఉండి ఆ చెయ్యదలచుకున్న పనిని ఎంతో ప్రతిభావంతంగా చెయ్యగలుగుతాడు. ఇంకో విషయం ఏమిటంటే మనం చెయ్యలేని కొన్ని పనులు ప్రోత్సాహంవల్ల ఇతరుల (చెయ్యగలవారిచేత) చేయించవచ్చు. అంటే పని అంటే పనేకాదు. వ్యక్తుల్లోగల కొన్ని కొన్ని అసక్తులు రకరకాల మనుష్యులకి రకరకాల ఆసక్తులు, వాటిని అభివృద్ధిలోకితెచ్చేవిఆయాసంబంధమైనప్రోత్సాహాలే!

ఇట్లాంటి వాటిల్లో వ్యక్తుల ఉత్సాహాన్నికంటే ప్రోత్సాహమే ఎక్కువ ఉపయోగంలో ఉంటుంది. అలా ప్రోత్సహించేవారు మంచి ఆత్మీయులో, స్నేహితులో అయితే ఇంకా ఉత్సాహంగా ఉంటుంది.

కథకులకు, శిల్పకారులకు, చిత్రకారులకు ఒకరేమిటి కళాకారులందరికీ ఉత్సాహం ఒక వంతు ఉండి ప్రోత్సాహం రెండువంతులైతే చాలా ముందుకు వస్తారు.

అయితే వీటిలో చెడ్డ ప్రోత్సాహాలూ ఉంటాయిగా ! మంచి వెంటనే చెడు ఉండి తీరుతుంది గదా ! త్రాగుడూ, జూదం, వ్యభిచారంలాంటి వ్యసనాలకీ ప్రోత్సాహం ఉంటుంది. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న తగవులు పెట్టి కాపరాలు తీయటానికి ప్రోత్సాహం ఉంటుంది. తిరిగి అలాంటి వాటిని కలపటానికి ప్రోత్సాహం ఉంటుంది. దేనికైనా ప్రోత్సాహం చాలా అవసరం. ఎంత అగ్నిదేవుడయినా వాయుదేవుడి సహాయంలేంది ప్రజ్వరిల్లడుగదా !

కనీసం భార్యాభర్తలు అయినా పరస్పరం వారిలోని కొన్ని వృద్ధిలోకి వచ్చే అభిరుచులను గమనించి అలాంటి ప్రోత్సాహం ఇస్తే తప్పక వృద్ధిలోకి వస్తారు. ఉదాహరణకి భర్తకి నాటకాలంటే ఇష్టం. వాటికి భార్య ప్రోత్సాహమిస్తే ఇంకా మంచి నటుడవుతాడు. లేక ఆమె కిష్టంలేక "ఏమిటీ నాటకాలూ, పాడూనూ, ఇల్లు, వాకిలీ పట్టకుండా?" అంటూ సాధిస్తూ అతని నాటకాలన్నీ విమర్శిస్తూ, హేళనచేస్తూ ఉంటే అతడి సంగతి సరే ! ఆమే రెండు రకాలుగా నష్టపోతుంది. ఒకటి ఆ భర్త మొండివాడై, ఈ సాధింపులు అలవాటై పూర్తిగా ఇంటికి రాకుండా నాటకాలే పట్టుకుని తిరుగుతూ అన్నా ఉంటాడు. అప్పుడు అతడిలో ఆమెని ఏడిపిద్దామనే భావమే తప్ప నాటకాలయందు, నటనయందు అనురక్తి చెడిపోతుంది. ఇటు ఇల్లుకాకుండా అటు నాటకాలు కాకుండా చెడిపోతాడు. రెండో నష్టం ఏమిటంటే ఈ సాధింపులతో అతని మనస్సు వీటిమీద విరిగిపోతుంది. అట్లా అయినా ఆమె ఇష్టప్రకారం ఏమీ ఉండడు. ఏదో నిర్లిప్తంగా, యాంత్రికంగా మసులుతాడు. అతడిని మామూలు మనిషిని చెయ్యడానికి చాలా ఇబ్బంది పడవలసివస్తుంది ఆమె.

అలాగే భర్తకూడా, భార్య ఒక రచయిత్రి అనుకోండి. ఆమె రచనలు చెయ్యడం అతనికిష్టం లేక వెంటనే ఏదో అంటూ ఉంటాడు. ఏదో రకంగా తన అయిష్టాన్ని ప్రకటిస్తూ ఉంటాడు. అభిమానవతియైన స్త్రీ అయినట్లయితే ఆ మరుక్షణమే రచనా వ్యాసంగానికి తిలోదకాలు ఇస్తుంది. అయితే పైకి ఎవరినీ ఏమీ అనలేక తనలో తను కృంగిపోతుంది. లేదా కాస్త ధైర్యవంతురాలైతే ఇంట్లో రోజూ తన రచన గురించి సన్న సన్నగానో, రభస జరుగుతూ ఉన్న సహించి, రచిస్తూనే ఉంటుంది. కానీ ఆ రచనలు కూడా ప్రోత్సాహంవలన హాయిగా, స్వేచ్ఛగా చేసినప్పుడు వచ్చినంత బాగా ఉండవు. భావాలు సరిగ్గా రావు. వచ్చిన వాటిని కాగితముపై పెట్టే లోపల అనేక అడ్డంకులను దాదాపు యుద్ధాలను (మానసికంగా కావచ్చు, బహిరంగంగా అయినా కావచ్చు) వ్యతిరేక శక్తులను ఎదుర్కొని రాయబోయే లోపల ఆ వూహాలన్నీ ఆవిరైపోతే తీరా ఏదో ఒకటి రాయడమవుతుందిగానీ, అనుకున్నది రాయలేక పోతుంది. దాంతో ఆ రచన చప్పగా ఉంటుంది. అది ఏ పత్రికకైనా పంపితే తిరిగి రావడమో, లేక అచ్చయి విమర్శలకు గురి కావడమో జరుగుతుంది. ఇదంతా జరిగే సరికి ఆ రచయిత్రికే నిరుత్సాహ మావరించి రచించడమే మానేస్తుంది. అయినా సామాన్యంగా స్త్రీ యింతదాకా రానివ్వదు ఎందుకొచ్చిన గొడవ లెమ్మని భర్త ఎప్పుడైతే ఈ విషయం పట్ల నిరసనగా ఉంటాడో అప్పుడే మానేస్తుంది. తనలోని భావాలను తనలోనే అణిచేసుకుని బాధపడుతూ ఉంటుంది. అందువల్ల అమూల్యమైన రచనలు ప్రజానీకానికి అందకుండా పోతాయి. ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే. ఇలాంటివి ఎన్నోరకాలు జరుగుతూ ఉండవచ్చు. ముఖ్యంగా భార్యాభర్తల్లోనైనా పరస్పరం ప్రోత్సాహ (ఇతర అనేక విషయాల్లో) లేకపోవడమే ఈ అనర్థాలకు కారణం.

అయితే భార్యాభర్తలలోని అభిరుచులు కొన్ని పరస్పరం ఇష్టంలేకపోతే ఎలా ప్రోత్సాహించడం? ఏం జెయ్యాలి? అంటే ప్రశ్నలేదు. చేతనయితే ఇష్టం చేసుకోవాలి. మన ఇష్టంకోసం అవతల వారి అభిరుచుల్ని అరికట్టి బాధపెట్టడం ఏం న్యాయం? కనీసం ప్రోత్సహించకపోగా నిరుత్సాహపరచకుండా ఉంటే అంతేచాలు. ★

# వనితా వాణి

## మడీ ఆచారం

బి.అనూరాధగారి 'మడీ—ఆచారము' అను వ్యాసము నన్ను చాలా ఆకర్షించింది. ఇటువంటి వ్యాసం వనితావాణిలో ప్రచురితమవడం ఇదే ప్రథమం అనుకుంటాను. 'మడీ—ఆచారం' కల వాళ్లకు ఈ వ్యాసం చదవగానే కోపం రావచ్చు. కానీ నిదానంగా ఆలోచిస్తే అంతా నిజమనిపిస్తుంది. మా చుట్టాలలో ఒకావిడ ఉంది. ఆవిడ ఎవరింటికి వెళ్లినా, పెళ్లిళ్లకు వెళ్లినా తన వంట తనే చేసుకుంటుంది. రచయిత్రి మిగతా రకాల

షుడి, ఆచారములను గురించికూడా వివరిస్తే ఇంకా బాగుండేది.

(శ్రీమతి బాలామూర్తి.ఎ. (బెంగుళూరు)

## ఆడవారూ-హాస్యమూ

విశాఖగారు వ్రాసిన 'ఆడవారు—హాస్యము' అనే వ్యాసము చదివిన తరువాత, ఆడవారిలో హాస్యమనేదానికి తావులేదన్న నమ్మకం ధృడపడింది. కేవలం మగవారిని దుయ్యబట్టటమే దృష్టిలో ఉంచుకుని రచించినట్లుంది.


సుబ్బారావు (వాల్తేరు)

## వంటలు

"ఈమధ్య 28—8—64 పత్రికలో కొన్ని ఉత్తరాది వంటలను గురించి శ్రీమతి ఆకెళ్ల శారద గారు విపులంగా వ్రాసితిరి. అందులో కోఫ్తాలు అనే అరటికాయలతో చేసుకునే కూర చాల బాగున్నది. ఆవిడ వ్రాసిన ప్రకారము చేసితిని తింటిమి.

వి. రఘునాథమ్మ (రాజగంగపూర్)

★



# హృదయ కుసుమాలు

హరికిషన్



### జరిగిన కథ

డాక్టర్ సీత, తన స్నేహితురాలయిన డాక్టర్ రాధకు తమ కుటుంబ గాథను చెపుతూవుంటుంది... జానకి, సీత అక్కచెల్లెళ్ళు. జానకి రామారావుకు పెళ్ళవుతుంది. జానకికీ, చనిపోయిన చినమామయ్యకీ సంబంధం వుందన్న కోపంతో రామారావు ఆమెను చిన్నచూపు చూస్తాడు. భార్యాభర్తల మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు రావటంతో, జానకి తానాశించిన ఆనందాన్ని పొందలేకపోతుంది. జానకిపై రామారావు అనుమానం నానాటికి పెరిగిపోతూ వుంటుంది. పండుగకు జానకి దగ్గరకెళ్ళిన సీత, ఆ సంసారాన్నంతా బాగా అర్థం చేసికొనగలుగుతుంది. సినిమా హాలులో రామారావు, విద్యార్థిని రమతో మాట్లాడటం సీతలో అనుమానానికి దారితీస్తుంది. ఆ సంగతి ప్రస్తావించిన జానకికి రామారావు చేతిలో మళ్ళీ చీవాట్లు తగిలాయి. ముమ్మందు రామారావు రమను తన యింటికే తీసుకొస్తున్నాడన్న వార్త జానకి పుట్టింట్లో సంచలనాన్ని కల్గిస్తుంది. సందర్భవశాత్తు ఒకనాడు ఆ రమాదేవి ఇంటికే సీత వెళుతుంది. తన కథను రమాదేవి చెప్పసాగింది:

## 9

"ఆశలు పెట్టుకుంటేనే నిరాశలు కలుగుతాయి. మంచి చెడ్డలు, తర్క వితర్కాలు, పాత పురాణాలూ వల్లిస్తుంటే అడుగడుగునా విఘాతం కలుగుతూనే ఉంటుంది. ఏ ఆలోచనా లేకుండా ఉంటే ఏ బాధా ఉండదు. వచ్చే బాధ రాకా తప్పదు. పరమ శివుడంతటివాడు ప్రభావం వల్ల మర్రి చెట్టు తొర్రలో శని దాక్కున్నాడు. ఆ కైలాసాన్ని విడిచి దాగవలసిన గతి ఆయనకేం పట్టింది. ఆలోచిస్తే నిరాశలేని ఆశ ఎక్కడా లేదు. పూర్వకాలంలో పెద్దమనిషి కాకుండానే ఆడ పిల్లలకు పెళ్ళి చేసేవారు. పెద్ద మనిషి కాగానే తిథి, వార, నక్షత్రాలు చూసి శుభలేఖలు పంపి వేడుకలు జరిపి, శాంతి చేయించేవారు. ఎంతో తతంగం చేయించేవారు. అంత జాగ్రత్తగా వేదోక్తంగా ప్రతి విషయంలోనూ శ్రద్ధ తీసుకుని ఆడపిల్లల్ని అత్తవారింటికి పంపినా ఎంతోమంది వైధవ్యాన్ని అనుభవించారు. కోడంటికం చవి చూశారు.

భర్త వదిలి పెడితే పుట్టిళ్ళకు చేరారు. పెళ్ళి కాకుండా పెద్ద మనిషయితే ఏలోటూ లేదు. ఏ శుభలేఖలూ లేవు. ఏ శాంతులూ లేవు. ప్రేమ కలాపాల్లో దిగిన వారికి ఏ ముహూర్తాలూ అక్కర్లేదు. ఏ ముత్తయిదువలూ అక్కరలేదు. ఏ మంత్ర తంత్రాలూ అక్కర్లేదు. అంతా సవ్యంగానే జరిగిపోతుంది." అన్నది రమాదేవి. కళ్ళార్పకుండా నావైపు చూసింది.

Light and soft through

**Dralon®**

A FIBRE OF
BAYER, GERMANY

® REGISTERED TRADE MARK OF
FARBENFABRIKEN BAYER AG LEVERKUSEN

# డ్రలాన్®



ఈ
దివ్యమైన—నూలు
ఉపయోగించబడిన
గార్డెన్స్’ రోస్
—బట్టలు
ప్రత్యేక విశిష్టమైనవి.

## డ్రలాన్®

గార్డెన్స్’ రోస్ బట్టలకు
మీకు కావలసినవన్నియు సమకూర్చును:

- అతి తేలికమరియు శీతలం
- సంపూర్ణ ముడత నిరోధకం
- మరకలను తొలిగించును
- అత్యంత సుందరమైన శృంగారం

అనేక ఉల్లాసకరమైన నమూనాలు
మరియు రంగులు...

తయారు చేయువారు:
ది గార్డెన్ సిల్కు వీవింగ్ ఫ్యాక్టరి, సూరత్.
వ్యాపార వివరములకు: భారతి అండ్ కం: మడియాల్ గల్లి మూల్జి జెథా మార్కెట్, బొంబాయి.
అన్ని ప్రముఖ స్టోర్లందు లభించుచున్నవి.

అన్ని ప్రముఖ స్టోర్లందు లభించుచున్నవి.

CBG 6 TEL

ఇల్లాలి కాపురం, ఒక్క దీనురాలి కాపురం, ఒక్క అమాయకురాలి కాపురం నిలబెట్టి ఆ భార్యా భర్తలు ఆనందంగా కాపురం చేసేట్లుగా ప్రయత్నించి ఆ ఇల్లాలిని సంతోషపెట్టమని ప్రాధేయపూర్వకంగా అడుగుతున్నాను. అర్థిస్తున్నాను. వేడుకుంటూ మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను." అన్నాను. నా కళ్లు నీళ్లు కమ్మాయి. ఆ కన్నీటి మసకలో రమాదేవి స్థానంలో అక్కయ్యను చూసినట్లయింది. కళ్లు తుడుచుకున్నాను. రమాదేవి వైపు చూశాను. చిరునవ్వుతో కళ్లార్పకుండా నావైపు చూస్తున్నది. ఆ చూపులో ఉత్సాహం, సంతోషం, ఒక విధమైన ఠీవి, దర్పం, కనబడ్డాయి అప్రయత్నంగా. రమాదేవికి నమస్కరించాను.

నా చేతులు పట్టుకుని కళ్లు మూసుకు వచ్చే కన్నీళ్లని ఆపుకుంటూ, బొంగురు కంఠంతో, "క్షమించండి. అట్లాగే ప్రయత్నిస్తాను" అన్నది.

ఇద్దరం కిందికి దిగాము. వెళ్లలేక వెళ్లలేక వెళ్లాను. జేబురుమాలు అరచేతిలో ఉంచి నోటి కడ్డం పెట్టుకుని బిక్క ముఖంతో తనవైపే చూస్తూ గేటు వాకిట్లో నిల్చున్నది రమాదేవి. సందు తిరుగుతుంటే బావ వస్తున్నాడు. బహుశా వాళ్లింటికేనేమో అనుకున్నాను.

వారం రోజులు గడిచాక ఒక రోజున బావ నాతో అన్నారు.

"సీతా, మీ అక్కయ్య పాపం, ఆ రోజు కారోజుకు నీరసించి పోతున్నది. లేడీ డాక్టరు ఏమన్నది? మందు మార్పు విషయమై ఏమన్నా చెప్పిందా?"

బావ ఎందుకిట్లా అడిగాడో నకర్థం కాలేదు. ఒకవేళ రమాదేవి బావతో ఏమయినా చెప్పిందేమోనని అనుమాన పడ్డాను.

"డాక్టరమ్మ ఏం చెప్పలేదు. అక్కయ్య మానసికంగా బాధ పడుతున్నదనీ, కడుపుతో ఉన్నవారు ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉండాలనీ, ఎప్పుడూ ఏదో విచారంగా ఉంటుంటే, మనిషి కోలుకోవటం చాలా కష్టమనీ చెప్పింది. డాక్టర్లు అట్లాగే చెప్తారు బావా. కుటుంబంలో ఉండే కలతలూ, మంచి చెడ్డలూ వాళ్లకేం తెలుస్తాయి. చెప్పండి. అయినా అక్కయ్య విషయంలో ఆవిడ జీవితానికితోడు ఉత్సాహమేమిటి? సంతోషమేమిటి? అసలు ఆడవాళ్లకి అంత సంతోషకరమైన వాతావరణం మగవాళ్లు కల్పించట మేమిటి ? ఆడది అణిగి మణిగి ఉండే బానిస గాని, ఆడ దానికి మానవత్వం, వ్యక్తిత్వం, స్వాతంత్ర్యం ఇవ్వట మేమిటి? ఏం బావా ఏమంటారు." అన్నాను. ఎందుకో బావను చూస్తుంటే నాకు ఒక రకమైన నిరాదరణ కలుగు తున్నది. గౌరవం పోతున్నది. కాని బావ! అక్కయ్య భర్త! తన సర్వస్వం ఆయనేనని భావిస్తున్నది అక్కయ్య. అలాంటి బావ ఎలాంటి వాడయినా అంత నిరాదరణగా మాట్లాట్టం తప్పే. కాని మనస్సు అట్లా అని పిస్తున్నది. హృదయం ఆక్రోశిస్తున్నది. ఏం చెయ్యాలి. ఆడదాని మాటంటకా, ఆడదాని జీవితానికీ, ఒక విధమైన నోరూ, క్షమా గుణం, సానుభూతి, దయార్ద్ర హృదయమూ ఉండాలి.

అట్లా అన్నానే గాని బావతో మరేం మాట్లాడ

## హృదయ కుసుమాలు

లేక పోయాను. వంచిన తల మెల్లిగా ఎత్తి బావ వైపు చూశాను. ఆ చూపులో ఆర్ద్రత లేదు. అట్లా అన్నానని కోపం లేదు. ఎగతాళిగా తీసుకున్న భావం లేదు. బావకళ్లల్లో అలాంటి చూపు నేనెప్పుడూ చూడలేదు. వణికి పోయాను. గుండెలు దడ దడ లాడినయ్యి. వళ్లంతా ముచ్చెమటలు పోసినయ్యి. బెరుకుగా చూస్తూ అక్కయ్య దగ్గరకు వెళ్లాను. నాకేమిటో భయం కలిగించింది. ఎందుకని అట్లా అని పించిందో నాకు అర్థం కాలేదు. అక్కయ్య మంచం మీద కూర్చుని ఏదో మాట్లాడు తున్నాను. అక్కడికే వచ్చాడు బావ.

"సీతా! అన్ని విషయాలు నాకు తెల్సు. రమాదేవితో నువ్వు మాట్లాడిన విషయాలూ నాకు తెల్సు. మానసిక దౌర్బల్య మనేది, హృదయ దౌర్బల్య మనేది. ప్రతి మానవుడికీ జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు కలుగుతునే ఉంటాయి. ఆ సమయంలో ఇది ఉత్తమము, ఇది అధమము అని తెల్సుకోలేం. ఆ దుర్బలత్వం నాలోను ఉన్నది. కాని ఒక్క విషయానికి నేను బాధ పడుతున్నాను. చిన్నదానివైనా నీకున్న నిశితమైన విమర్శనా జ్ఞానం గాని, విచక్షణా జ్ఞానం గాని, నాకు లేదు. అందరి జీవితాలూ ఏ ఒక్క వ్యక్తీ సరిదిద్ద లేడు. అది మనోభావన మాత్రమే. నీ చేతులో మరోసారి వోడి పోయాను. అనకూడని మాట అంటున్నానని ఏమీ అనుకోకు. బాధ పడకు. కన్నీరు పెట్టకు. నిన్ను భార్యగా పొంది ఉంటే నా జీవితం ఏనాడో రాణించేది. కాని ఇప్పుడనుకొని ప్రయోజనం లేదు. జానకీ! ఒక్క మాట చెప్తున్నా. నేను ఏపరిస్థితుల్లో ఉన్నా, ఎట్లా ఉన్నా, ఎవరితో కాలం గడిపినా, నీకు ఏలోటూ రానివ్వను. సర్వత్రా నిన్ను సుఖపెట్టటానికే ప్రయత్నిస్తాను. భార్యగా, సుఖపెట్టటానికే ప్రయత్నిస్తాను. భార్యగా, గృహిణిగా, ఆదర్శ మాతగా నీకు గౌరవం ఇస్తాను. నీ మనస్సునీ, నీ హృదయాన్నీ, నీ మనోభావాల్ని నీ మదిలోని విచారాన్ని అన్నీ అర్థం చేసుకున్నాను.





'ఏదోసా ...మీ దయ! ఈ మంగలషాపు పెట్టాక ...నా పలాస్త్రీ బిజినెస్ బాగా సాగుతోంది !!'

# వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎట్టి లేబిలు

## త్రాగి దగ్గును ఎదుర్కొండి









విడవకుండా వచ్చే దగ్గు మీలోని రోగమును ఎదుర్కొనే శక్తిని పోగొట్టుతుంది, దేహమును బలహీనపరచి రోగములు కలిగే అవకాశమును కలిగిస్తుంది. వాటర్‌బరీస్ కాంపౌండ్ మూడు విధములుగా పనిచేస్తుంది: దానిలోని క్రియోసోట్ మరియు గయెకోల్ దగ్గునుండి ఉపశమనము కలిగించును. దానిలో చేరే ఇనుముయొక్క సత్తువ, బలవర్ధక పదార్థములు, మాల్ట్, ప్లీహ సారములు ఆకలిని పుట్టించును, కోల్పోయిన శక్తిని భర్తీచేయును, రోగము మళ్లీ రాకుండా ఉండేలా రోగనిరోధక శక్తిని కలిగించును.

ఏ శీతోష్ణస్థితిలోనైనా రోగనిరోధక శక్తికి ఎట్టి లేబిలుగల వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి.



వాటర్‌బరీస్ కాంపౌండ్‌లోగల క్రియోసోట్ మరియు గయెకోల్ కఫమును విడతీసి ఉమ్మిలో పోయేలాచేయును మరియు పుళ్లటను అడ్డును. అవి ఊపిరితిత్తులను శుభ్రపరచును, దగ్గు, జలుబు, ఉబ్బసపు అసౌఖ్యము, శ్వాసనాళపు అస్వస్థతలను పోగొట్టుటలో సహాకరించును మరియు రోగములు మళ్లీ రాకుండా చేయును.

# వాటర్‌బరీస్ కాంపౌండ్

### దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

JWT-WH-2394(R)

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్, బొంబాయి

ఈ రోజునుంచీ నేను నీ వాడిని. మనస్ఫూర్తిగా, నిన్ను ప్రేమిస్తున్నాను. గౌరవిస్తున్నాను. కానీ సీతా ! నా ఆత్మ క్షోభ ఎవ్వరికీ అర్థం కాదు. ఎవ్వరూ అర్థం చేసుకోలేరు. ఎవ్వరూ తీర్చలేరు. చిన్నదానివయినా నేను నిన్ను పెద్దవాళ్లకన్న ఎక్కువగా గౌరవిస్తున్నాను. సీతా ! కాని నా మనస్సులో హృదయంలో నువ్వు, నువ్వు ..... ఏం లేదులే. ఏం లేదు ...... జానకీ, నీ ఆరోగ్యం కాపాడుకో. ఈ రోజు నుంచీ ఏ దిగులూ పెట్టుకోకు." అని కళ్లు తుడుచుకుంటూ గదిలోకి వెళ్లిపోయారు. జానకి విభ్రాంతిగా నావైపు చూసింది. నాకేం తోచలేదు. అర్థం కాలేదు. బావ గదిలోకి వెళ్లింది అక్కయ్య. నా మనస్సు ఆలోచనలతో నిండిపోయింది. ఇంక నేను వెళ్లిపోతే మంచిదేమో అనుకున్నాను. నాకేం తోచలేదు. అంతా అయోమయంగా ఉంది.

రెండు రోజులు గడిచినయ్యి. అక్కయ్యలో మార్పు వచ్చింది. కళ కళ లాడుతూ ఎంతో ఉత్సాహంగా ఉంది. దాని ముఖంలో ఆ కాంతిని, ఆ చిరునవ్వునూ, ఆ చలాకీతనాన్ని, ఆఉత్సాహాన్ని పెళ్లికాక మునుపు దాని ఇంటరు రిజల్ట్సు వచ్చినప్పుడు చూశాను.

"సీతా ! బావ పూర్తిగా మారిపోయారు. వారి మనస్తత్వంలో అనుకోని మార్పు కలిగింది. అన్ని విషయాల్లోనూ నా మనస్సులోని ఆందోళన, బాధ, నిరాశ అన్నీ తీరిపోయినయ్యి. నిన్ను రోజుకు పదిసార్లయినా తల్చుకోంది నిద్రపోను. నిద్రలో కూడా నీపేరే తలుస్తారు. నీపేరే కలవరిస్తారు. నీకెంతో ఋణపడి వున్నానే సీతా. నా కాపురాన్ని అనుకోనంత సంతోషంగా నిలబెట్టావు. చాలా సంతోషం చెల్లీ." అంటూ ఆప్యాయంగా నన్ను కౌగిలించుకుని నా చెంపలు నిమిరి సంతోషంతో నన్ను ముద్దు పెట్టుకుంది అక్కయ్య. నాకు సిగ్గేసింది. అక్కయ్య కాపురం బాగుపడిందన్న సంతోషంతో నా హృదయం నిండి పోయింది. నా జీవితంలో ఇదొక విజయఘట్టం అనుకున్నాను.

అప్పట్నుంచి బావతో మాట్లాడాలని అనిపించటం లేదు. బావ వైపు చూడలేకపోతున్నాను.

మరో రెండు రోజులుండి ఏలూరు వెళ్లిపోయాను. అమ్మతో అన్ని విషయాలూ చెప్పాను. అమ్మ ఎంతో ఆనంద పడ్డది. నాన్న సంతోషంతో నవ్వివూరుకున్నారు.

అక్కయ్య వద్ద నుంచీ వారానికో ఉత్తరం వచ్చేది. దాంట్లో ఎన్నో కబుర్లు ఎన్నో వింతలూ, విశేషాలూ. ఒక ఉత్తరం ఇట్లా రాసింది. ఆ ఉత్తరాలు నావద్ద ఇంకా ఉన్నాయి.

గుంటూరు

సీతా,


నీ ఉత్తరం చేరింది. నా ఆరోగ్యం బాగానే ఉంది. నా మనస్సులో ఇప్పుడు ఏ దిగులూ, విచారమూ లేదు. మీ బావ ఇప్పుడు నన్ను ఒక్క క్షణం కూడా విడిచి ఉంటం లేదు, కాలేజీ వేళల్లో తప్ప. ఈ మనిషిలో ఇంత మార్పు ఎట్లా వచ్చిందా అని నాకే ఆశ్చర్యంగా ఉంది. ఇద్దరం పునర్జన్మ ఎత్తినట్లుగానే ఉంది. అంతా నీ చలవ. నిన్ను తలవని రోజు లేదు. రమాదేవి మీద ఇది వరకు ఎంత కోపమూ, కార్పణ్యమూ పెంచుకున్నానో ఇప్పుడంత సానుభూతి చూపిస్తున్నాను. ఆ విషయంలో నన్ను నేను నిందించుకుంటున్నాను. రమాదేవి ఇప్పుడు నాకు స్నేహితురాలు. రోజూ మనింటికి వస్తుంది. నా యోగక్షేమం కనుక్కుంటుంది. నాతో ఎంతో ఆదరణగా, ఆప్యాయంగా మాట్లాడుతుంది. మీ బావతో సహా ముగ్గురం ఎంతో సరదాగా కబుర్లు చెప్పుకుంటాం. ముగ్గురం సినిమాకు వెళుతున్నాం. ఎవ్వరి మధ్యా ఏ విధమైన న్యూనతా లేదు. అయినా లోకులు కాకులు కదా. లోకులే కాదు. మొదట్లో ఆ అమ్మాయి విషయంలో మనమూ కాకులుగానే వ్యవహరించాం. ఎన్నో అనుమానాలు, అపోహలూ పెట్టుకున్నాం. ఆఅమ్మాయి తత్వం వేరు. ఆలోచనలు వేరు. మనస్సు, హృదయమూ మంచిది. మగవాళ్ల మనస్తత్వాలు రమాదేవికి తెల్సినట్లుగా మనకి తెలియవేమో. మచ్చలేని మనిషి. వెల కట్టలేని మాణిక్యం. ఎప్పుడూ నిన్ను గురించే మాట్లాడుతుంది. నీ వ్యక్తిత్వానికి నమస్కరిస్తుంది. నీ మాటల్ని ఎప్పుడూ సంస్మరిస్తూనే ఉంటుంది. సగం మాటలు నిన్ను గురించే. సంఘంలో ఒకరిని గురించి మరొకరు ఆలోచించే తీరుల్లో అనేక రకాలు. ఒకరిది నిశితమైన విమర్శనా దృష్టి. మరొకరిది మాలిన్యమైన ఆలోచనలతో కూడిన దృష్టి. వేరొకరిది ఈర్ష్యతో కూడిన దృష్టి. అందర్నీ ఏఒక్కరూ సమన్వయ పర్చి సంతోషపెట్టలేరుగా.!

రమాదేవిని గురించి, మీ బావను గురించీ అనేకమైన పుకార్లు. భార్య కడుపుతో ఉంటంతో ఆయన ఈ పిల్లను మంచి చేసుకున్నారని అంతా అనుకుంటున్నట్లుగా కొంతమంది నన్నే అడిగారు. వారితో నేనేం చెప్పి సమాధానం పర్చాలి. మన మనస్సుకు మనం సమాధానం చెప్పుకున్నా అందరి మనస్సుని మనం నప్పించలేమే. పైగా వాళ్ళ్నం తోనే ఇదంతా జరుగుతున్నదని అంతా అనుకుంటున్నారు. కట్టుకున్న భార్యకేలేని విచారం మన కెందు కనుకుంటున్నారు. రమాదేవికి అన్నీ తెల్సు. కాని తను ఎవ్వరి మాటలు లెక్క చెయ్యనంటున్నది. అంతరాత్మ సాక్షిగా తనకు ఏ వాంఛా లేదని ఎంతో జాలిగా నాతో చెప్పింది. కాని లోకం పూరుకోదుగా. అపవాదులూ, అసత్య ప్రచారాల్నీ అభాండాలూ, ఎక్కువైనయ్యి. ఈ పరిస్థితిలో నేను పురుడు యిక్కడే పోసుకుంటే బావుంటుందేమో ? నా మనస్సుకు ఇక్కడుంటేనే నయమనిపిస్తున్నది. నువ్వూ ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి అమ్మకూ, నాన్నకూ చెప్పి సమాధాన పర్చాలి. వెంటనే జాబు రాస్తావుగా సీతా !

నీ ప్రియమైన అక్కయ్య (printed: నీ ప్రియు సోదరి),

జానకి.

( సశేషం )



## 9-10-1964 శుక్రవారము మొదలు 15-10-1964 గురువారము వరకు.

### మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో స్వల్పఆందోళన కలిగినా రానురాను అన్ని వ్యవహారాలూ అనుకూలంగా ఉంటాయి. మీ అభివృద్ధికి దోహద మిచ్చే కార్యక్రమాల్ని ప్రారంభించడానికి తగిన సమయం. అధికారులవలన జరుగవలసిన పనులు సులువుగా నెరవేరడంవలన ఆదాయం పెరుగు తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయుగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో మీ ఆలోచన లకు తగిన అవకాశాలు లభించడంవలన అధికారుల ఆదరణకు పాత్రులు కాగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. బంధువుల వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును.

9, 10, 11 తేదిలు మంచివికావు. మిగిలినవి మంచివి.

### వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగ 1, 2 పా.)

ఈవారం అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. మున్ముందు ఆర్థికంగా యోగించుటకు అవసరమైన మార్పులు జరుగుతాయి. వృత్తి వ్యాపారాల్లో మీ స్వంత వ్యవహారాల్లో కంటె ఇతర వ్యవహారాల్లో ఎక్కువ శ్రమ పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో మార్పులకోసం చేసే ప్రయత్నాల్లో అధికారుల తోడ్పాటు లభిస్తుంది. మీరు ఇంత వరకు రాదనుకొన్న డబ్బు కూడా వారాంతంలో చేతికి రావచ్చును. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. రాజకీయ వ్యవహారాల్లో నూతన గౌరవాన్ని పొందుతారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీకు ఇష్టంలేకపోయినా అనవసర వ్యయం జరుగుతుంది.

11, 12, 13 తేదిలు మంచివికావు. మిగిలినవి మంచివి.

### మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు, 1, 2, 3 పా.)

ఈవారం వృత్తి వ్యాపారాల్లో పెద్ద మార్పులు ఏమీ జరుగవు కాని, కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నము చేస్తారు. అన్ని వ్యవహారాల్లోను జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. భాగస్థులతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగం మామూలుగా జరిగిపోతుంది. వృత్తిలో ప్రయోజనం కంటె ప్రయాస అధికంగా ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు జరిగే సూచనలు ఉన్నాయి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

| మీ | మే | వృ | మి |
|---|---|---|---|
| | | గు | రా |
| శ | వారఫలం | | కు |
| | మహేష్ | | శు |
| కే | చం | | ర బు |

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉన్నా బలహీనత కన్పించవచ్చును. సాంఘిక కార్యక్రమాల్లో కొన్ని మార్పులు వస్తాయి. నూతన విషయాలను తెల్పుకొంటారు..

12, 13 తేదిలు మంచివి, మిగిలినవి మంచివి కావు.

### కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

ఈవారం ఏ వ్యవహారమూ మీరు అనుకొన్నట్లుగా జరగకపోయినా, జరిగినదాంట్లో మీకు నష్టం కలిగే సూచనలు లేవు. సాహసముతో కూడిన వ్యవహారంలో స్వల్ప లాభం రావచ్చును. భారీయెత్తున చేసే వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. వృత్తిలో సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును. ఉద్యోగంలో మీ పరిస్థితి గతవారంలో కంటె బాగా ఉంటుంది. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాల వల్ల ఆర్థికంగా యిప్పుడు ఒత్తిడి రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు మామూలుగా ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో విజయాన్ని సాధిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

11, 12, 13 తేదిలు మంచివికావు. మిగిలినవి మంచివి.

### సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

వృత్తి వ్యాపారాలు ఆరంభంలో ఆకర్షణీయంగా కనిపించినా ఫలితం చేతికి రాబోయేసరికి అంత ప్రోత్సాహకరంగా ఉండవు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో కొంతమంది మిత్రులతోడ్పాటు లభిస్తుంది. వృత్తిలో మీ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిష్కారం కాగలవు. ఉద్యోగంలో యధాతధ పరిస్థితిని కాపాడుకొంటారు. కోర్టు వ్యవహారాల్లో వ్యయప్రయాసలు అధికం కాగలవు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ప్రేమ వ్యవహారాల్లో ప్రోత్సాహం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో ఉన్న భేదాభిప్రాయాలు తొలగిపోతాయి. విలాస వస్తువులు కొంటారు.

### సూచన

మూలవ వ్యవహారాలు ప్రారంభించ డానికి, ముఖ్యమైన నిర్ణయాలు చేయడానికి మంచివి అని వ్రాసిన తేదీలు అనుకూలంగా ఉంటాయి. మంచివి కాని తేదీల్లో అననుకూలమైన సంఘటనలు జరగడానికి అవకాశం ఉంది. కాబట్టి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

14, 15 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

### కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈవారం ఆర్థికంగా సామాన్యంగా ఉన్నా వృత్తి వ్యాపారాల్లో గౌరవం బాగా ఉంటుంది. మీకంటె పెద్దవారు కూడా మీ ఆలోచనలను, అభిప్రాయాలను మన్నిస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో అభివృద్ధి ఉంటుంది. నూతన వ్యాపారాల్లో ప్రయాసకు తగిన ప్రతిఫలం లభింపక పోవచ్చును. వృత్తి ఉద్యోగాలు సామాన్యంగా ఉంటాయి. మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో కొన్ని చికాకులు తలయెత్తగల సూచనలు ఉన్నాయి. ఉష్ణ సంబంధమైన అనారోగ్యం చేస్తుంది. సజ్జన సహవాసం లభిస్తుంది.

స్త్రీలకు—సంతానానికి స్వల్ప అనారోగ్యం చేస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా ఏ కార్యక్రమమూ ఆగిపోదు.

9, 10 తేదిలు సామాన్యం. మిగిలినవి మంచివి.

### తుల :

(చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పా.)

ఈవారం కూడా అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. వృత్తి వ్యాపారాల్లో మామూలుగా జరిగే వ్యవహారాల నిమిత్తం కూడా ఎంతో ప్రయత్నం చేయవలసి వస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన అనవసరమైన వ్యయప్రయాసలకు గురి కాగలరు. వృత్తిలో ప్రయాణంద్వారా కార్యసాధన చేయగల సూచనలు ఉన్నాయి. ఉద్యోగంలో ఇతరుల పొరబాట్లకు కూడా మీరే బాధ్యత వహించవలసి ఉంటుంది. స్థిరాస్థి వ్యవహారాల్లో ఏర్పడిన చికాకులు తగ్గుముఖం పడతాయి.


స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరిగినా మీ గౌరవం కూడా పెరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

12, 13 తేదిలు సామాన్యం. మిగిలినవి మంచివి.


### వృశ్చికం :

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

యోగవంతమైన కాలం. వృత్తి వ్యాపారాల్లో మీరు కొంతకాలంగా ఆలోచిస్తున్న మార్పులు చేయడానికి తగిన సమయం ప్రయత్నించిన ప్రతి పని



ఎన్నో రకముల
యింట్లో వాడుకొనే క్లియర్‌టోన్ ఉపకరణములు
Kleertone
రేడియంట్
హాట్ ప్లేట్
ఇంపీరియల్ ఇస్త్రీపెట్టె
ఇంట్లో వాడుకొనే ఇస్త్రీపెట్టె
కెటిల్
టోస్టర్
టేబుల్ మరియు
సీలింగ్ పంకాలు
ఎలెక్ట్రిక్
గడియారం
మడతపడే స్టీల్ ఫర్నిచరు
క్లియర్‌టోన్ డీలర్లవద్ద మరియు నేషనల్-ఎక్కో డీలర్లవద్ద లభిస్తున్నాయి. ఇంకా యీ క్రింది ఎడ్రసులవద్దకూడ లభిస్తున్నాయి:
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి . కలకత్తా . మద్రాసు . ఢిల్లీ . బెంగుళూరు . సికిందరాబాదు . పాట్నా
GRA
JWTGRA-2804 (A)

ASP/GM/23 TEL
పళ్లు రావటమా?
వాతమా?
కడుపు నొప్పా?
మేనర్స్
గ్రైప్ మిక్శ్చర్
యివ్వండి
చిరునవ్వుల
చిందులాట చూడండి
అధునిక తల్లులు తమ
పిల్లలకు మేనర్స్ గ్రైప్
మిక్శ్చర్ యిస్తారు. నోటికి
యింపైన రుచి పరిశుద్ధముగా
ప్యాక్ చేయబడినది.
ఇప్పుడు
ఉల్లాసకరమైన
ఎరుపు నీలిరంగుల్లో
ప్యాకింగ్
MANNERS
GRIPE MIXTURE
FOR LUCKY BABY
అదృష్టపాపలు పొందుతారు మేనర్స్ గ్రైప్ మిక్శ్చర్
GEOFFREY MANNERS & COMPANY LIMITED

# వారఫలం

మొలువుగా పెరవేరి లాభం కలుగుతుంది. భాగస్వాములతో కలిపి చేసే వ్యాపారాలకంటే స్వంతంగా చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించవచ్చును. వృత్తిలో మీకు ఏర్పడిన పరిచయాలవల్ల ప్రయోజనాన్ని పొందుతారు. నూతన వ్యవహారాలు రాణిస్తాయి. ఉద్యోగంలో మీ శక్తి సామర్థ్యాలు గుర్తింపబడతాయి. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. అనవసరమైన వ్యయం చేస్తారు. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి.

14, 15 తేదీలు సామాన్యం. మిగిలినవి మంచివి.

## ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ప్రతి వ్యవహారంలోను ఆరంభంలో ఎన్నో చిక్కులు వచ్చేటట్లు కనిపిస్తాయి గాని, వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు ఏ ఆటంకమూ కలగదు. కొంతమంది వ్యక్తులు మీకు ఇబ్బందులను కలుగజేసి సంతోషించడానికి ప్రయత్నం చేస్తారు. ప్రతి వ్యవహారమూ సాధ్యమైనంతవరకూ వ్యయంగా చూడడం మంచిది. వృత్తిలో శ్రమమీద కొంత అభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగం సామాన్యంగా ఉంటుంది. మీ ఆరోగ్యం బాగా ఉన్నా మానసికాందోళన కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

స్త్రీలకు—సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. బంధువులకు సహాయం చేస్తారు. సాంఘిక కార్యక్రమాల్లో పలుకుబడి పెరుగుతుంది.

9, 10, 11 తేదీలు మంచివికావి. మిగిలినవి మంచివి.

## మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈవారం కూడా అన్ని వ్యవహారాల్లోను జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం. మీరు శ్రమపడి ఇంతవరకు ఒక దారికి తెచ్చిన వ్యవహారాల్లో కూడా మరల చిక్కులు రావచ్చును. వ్యాపారంలో మీకు సహాయంగా ఉన్నవారే మీపట్ల వైముఖ్యం చూపడంవల్ల మీకు మానసికంగా బాధ కలుగుతుంది. ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల్లో కొంత డబ్బు చిక్కుబడిపోయే ప్రమాదం ఉంది. వృత్తి ఉద్యోగాల్లో మార్పులకోసం ప్రయత్నము చేయడానికి ఇది సమయంకాదు. ఆరోగ్యం అంత బాగా ఉండదు.

స్త్రీలకు—బంధుమిత్రులతో మాట పట్టింపులు రావచ్చును. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

11, 12, 13 తేదీలు మంచివికావు మిగిలినవి మంచివి.

## కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భా. 1, 2, 3)

ఈవారం మీరు ఘన విజయాల్ని ఏమీ సాధించలేకపోవచ్చును. గాని నిరుత్సాహపడవలసిన అవసరం కూడా ఉండదు. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధిస్తారు గాని కొంతమంది ఇష్టులతో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి. పెట్టుబడులకు మాట పట్టింపులకు సమయంకాదు. ఆర్థికంగా కొంత ఒత్తిడి వచ్చినా మీ సమయోచిత ప్రజ్ఞ వలన వ్యవహారాల్ని పరిష్కరించుకొనగలరు. ఉద్యోగంలో బాధ్యత పెరుగుతుంది. ఆరోగ్యం అంత బాగా ఉండకపోవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యారంగంలో మీ కృషి రాణిస్తుంది.

14, 15 తేదీలు మంచివికావు. మిగిలినవి మంచివి.

## మీనం :

(పూ. భాద్ర, 4 పా, ఉ. రేవతి.)

అందరూ సలహాలు చెప్పేవారే గాని సహాయం చేసేవారు ఒక్కరూ ఉండరు. రాబోయే విషయాన్ని గాని, డబ్బును గాని నమ్మి ఏ వ్యవహారమూ ప్రారంభించడం మంచిదికాదు. సాహసముతో కూడిన కూడిన వ్యవహారాల్లో నష్టం రాగల సూచనలు ఉన్నాయి. వృత్తిలో ఆదాయం మామూలుగా ఉన్నా ఆందోళన అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో ఉన్నది కాపాడుకొంటే చాలనే పరిస్థితి ఏర్పడవచ్చును. వారాంతంలో అనుకూలమైన మార్పులొస్తాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయరాదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది.

14, 15 తేదీలు మిక్కిలి మంచివి. మిగిలినవి కూడా బాగా ఉంటాయి.

★

# జన్మదినఫలం

## అక్టోబరు-9

సంవత్సరం గత సంవత్సరంకంటే కొంచెం బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాలు మీరు అనుకున్నట్లు జరుగకపోయినా, మొత్తంమీద అనుకూలంగానే ఉంటాయి. వ్యాపారంలో మీరు ప్రయత్నించకుండానే కొన్ని మార్పులు రాగల సూచనలు ఉన్నాయి. వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వృత్తి ఉద్యోగాల్లో కొన్ని చికాకులు వచ్చేటట్లు కన్పిస్తాయిగాని మీ కార్యక్రమాలకు ఆటంకం రాదు. కోర్టు వ్యవహారాల్లో ప్రతిపక్షాల బలం తగ్గడంవలన మీకు అనుకూలత ఏర్పడుతుంది. వృత్తిరీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సాఫీగా సాగిపోతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. బంధు వ్యవహారాల్లో శ్రమమీద విజయాన్ని సాధిస్తారు. విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు.

## అక్టోబరు-10

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రాను రాను అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో శ్రమకు తగిన ప్రతిఫలం ఉంటుంది. గాని సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వచ్చే సూచనలు ఉన్నాయి. భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు అంత అనుకూలంగా ఉండకపోవచ్చును. వృత్తిలో పోటీ కొంతవరకు తగ్గుతుంది. ఉద్యోగంలో స్థాన చలనము కలగవచ్చును. కాని మారబోయే స్థలం కూడా బాగానే ఉంటుంది. మీరు ఇదివరకు చేసిన వాగ్దానాలవల్ల ఆర్థికంగా ఒత్తిడి రావచ్చును. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు కొంచెం శ్రమమీదకి నెరవేరతాయి. రాజకీయాల్లో నూతన గౌరవంతోపాటు బాధ్యత పెరుగుతుంది. విద్యార్థులు కొంత శ్రమమీద కృతార్థులు కాగలరు.

## అక్టోబరు-11

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనిపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు. ప్రతి వ్యవహారంలోను మీకు సందేహాలు కలుగుతూ ఉండడం వలన సాహసించి ఏ పనీ చేయలేరు. సంవత్సరాంతంలో వృత్తి వ్యాపారాల్లో కొన్ని మార్పులు రావచ్చును. ఉద్యోగంలో అధికారుల ఆదరణ లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి చేతికి రాక లాభం రావలసిన వ్యవహారాలనుకూడా సంవత్సరం మధ్యలో విడిచిపెట్టవలసిన వస్తుంది. కోర్టు వ్యవహారాల్లో అనుకూల పరిణామాలు ఏర్పడతాయి. ఆరోగ్యం బాగావున్నా మానసికాందోళన కలుగుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. శుభకార్యాలు విషయంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాల్లో ఎదురు చూడని ప్రోత్సాహం లభిస్తుంది. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు.

## అక్టోబరు-12

అన్ని వ్యవహారాల్లోను అనుకూలంగా ఉన్నా మీకు మానసికంగా శాంతి లభించక పోవచ్చును. వృత్తి వ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ ఎప్పుడు ఏవో చిక్కులు వస్తూ ఉండడం వలన సంతృప్తి లభించదు. వ్యాపారంలో దీర్ఘకాలానికి ఫలితాన్ని ఇచ్చే మార్పులు జరగవచ్చును. వృత్తిలో శ్రమమీద అభివృద్ధిని సాధిస్తారు. ఉద్యోగంలో మీకు అనుకూలమైన మార్పులు రాబోయేసరికి ఏవో అడ్డంకులు రావచ్చును గాని మీకు సహాయం చేయగల అధికారులు ఉండడం వలన మీరు తగిన ఫలితాన్ని పొందగలరు. మీ ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కాని కుటుంబంలో పెద్దలకు అనారోగ్యం చేయవచ్చును. సాంఘిక వ్యవహారాల్లోనూ మీకు అనుకూలమైన మార్పులు వస్తాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

## అక్టోబరు-13


ప్రతి వ్యవహారమూ మీరు ఆదర్శవంతంగా నెరవేర్చడానికి ప్రయత్నించడం వలన అనవసరంగా కొన్ని వ్యయ ప్రయాసలకు గురికాగల సూచనలు న్నాయి. మీరు ఇదివరకు జరిపిన వ్యవహారాల్లో ఇప్పుడు ఏర్పడిన చికాకులను పరిష్కరించడంలో నిమగ్నం కావడంవలన వృత్తి వ్యాపారాల్లో మీరు చెప్పతగిన అభివృద్ధిని సాధించలేరు. వ్యాపారంలో మీ అభిప్రాయాలను అమలుజరపడం కంటే భాగస్థుల నిర్ణయానికి విడిచిపెట్టడం మంచిది. ఉద్యోగంలో అవస్థ మీది అనుభవం వేరొకరిది అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది కానీ కా[illegible]డం జారిపడడంవంటి ప్రమాదాలు కలగవచ్చును. కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు బాగా ఉంటాయి.

## క్టోబరు-14

ఈ సంవత్సరం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. మీరు ఇదివరకు ప్రయత్నంచేసి అసాధ్యాలుగా భావించి వదలివేసిన వ్యవహారాలుకూడా ఇప్పుడు సాధ్యం కాగలవు. వృత్తి వ్యాపారాల్లో పోటీ వారితో కలహ ప్రసంగం రావచ్చును. భారీపెట్టుబడివేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వృత్తిలో సంవత్సరం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అధికారులతో అభిప్రాయభేదాలు వస్తాయి కాని తరువాత మీ అభిప్రాయాలే సరియైనవని, రుజువు కావడంవలన ఇతోధికమైన అనుకూలతను పొందగలరు. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు. రాజకీయాల్లో స్వల్ప ప్రతిఘటనల మీద విజయాన్ని సాధిస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

## అక్టోబరు-15

ఈ సంవత్సరం మొత్తంమీద బాగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో కొన్ని మాట పట్టింపులవలన వివాదాలు రాగల సూచనలు ఉన్నాయి. సాధ్యమైనంతవరకు అన్ని వ్యవహారాల్లోను తటస్థంగా ఉండడం మంచిది. వ్యాపారంలో ఆదాయం, అంతస్థుకూడా పెరుగుతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో పోటీవారితో పోటీ పెరిగినా మీ అభివృద్ధికి ఆటంకాలు ఉండవు. ఉద్యోగంలోకూడా అనుకూలమైన మార్పులు వస్తాయికాని, కొంతమంది వ్యక్తులు మీమీద నిందా ప్రచారం చేయడం వలన మానసిక శాంతి లభించదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో ఉన్న చికాకులు తొలగిపోయి అన్ని కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సాంఘిక వ్యవహారాల్లో నూతన గౌరవం లభిస్తుంది. విద్యార్థులు శ్రమమీద కృతార్థులు కాగలరు. ★





పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదిన్ని, మీ సరియైన చర్యము గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డు పైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మా ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలను. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.



# ప్రతి కుటుంబము కొనగలిగే ఒక ఉత్తమమైన టాల్కం పౌడరు!




## పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

### చల్లనైనది • సువాసనగలది • నవోత్సాహము కలిగించేది

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ కుటుంబములోని వారందరూ అన్ని కాలములలోను వాడదగిన ఉత్తమమైన టాల్కం పౌడరు. ఎండలు మండుతున్నప్పుడు మృదువైన, ఉపశమనము కలిగించే పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సౌఖ్యముగా ఉంచుతుంది. ఉక్కగా ఉన్న వాతావరణములో చెమటను పీల్చే మరియు తేలికైన సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ రోజంతా మిమ్మల్ని సువాసన వెదజల్లుతూ, హాయిగా ఉండేలా ఉంచుతుంది! నేడే ఒక పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ డబ్బాను కొనండి — ఇప్పుడు ఇది 3 సైజులలో లభిస్తోంది!

చీస్‌బ్రో - పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఏ.లో స్థాపితము) JWT-P. 12[illegible]

# సరాగమాల

వి.ఎ.కె. రంగారావు

గత నాలుగు వారాలలో సరాగమాల కనపడనందుకు కొంత కారణం నేను మద్రాసులో లేక హైద్రాబాదులో వారం రోజులపాటు ఉండడం. పని వంకమీద వెళ్లినా, ఆ వారం రోజులూ పనికి పనీ జరిగింది. తీయని కలలా హాయిగానూ ఉంది. ఆ హాయికి కొన్ని కారణాలు అక్కడ చూసిన 'ఫరియాద్' చిత్రంలో పాటలు, కలుసుకున్న కొందరు వ్యక్తులు తటస్థపడిన కొన్ని సన్నివేశాలు.

'ఫరియాద్' పాటలు పై వారంలో పరిచయం చేస్తాను. సన్నివేశాల గురించి కొన్నివారాల తరువాత వీలుచూసుకొని తీరుబడిగా ముచ్చటిస్తాను. ఈ వారం చెప్పబోయేది నేను కలుసుకున్న వ్యక్తుల గురించి. అందులో సరాగమాలకు ముఖ్యులు సరాగమాల పాఠకులు.

రచయితలకు (అచ్చులో పడినదంతా సాహిత్యమనే దృష్టితో కాకుండా కేవలం వ్రాసేవాడు రచయిత అన్న ఉద్దేశంతో ఆ పదాన్ని వాడుతున్నాను) అత్యంతానందదాయకమైనది ఏది అంటే, ఎన్నో ఉన్నాయి. అందులో ఒకటి చదువరులను కలుసుకోవటం. ఏదో విస్సన్న చెప్పిందే వేదం అనే పద్ధతిలో గుడ్డిగా, మోజుతో చదివేవారిని కాకుండా, విమర్శనా దృష్టితో, నిష్పక్షపాతంగా చదివి కొన్నిటి గురించి ఎదురు ప్రశ్నలు వేసే దిట్టలయిన పాఠకులను కలుసుకోవడం. ఇటువంటి పాఠకులనే కొద్దిమందిని భాగ్యనగరంలో కలుసుకునే భాగ్యము నాదయినది. ఒక సమావేశం హోటల్లో జరిగింది. మరొక ఇద్దరు సినిమా హాల్లో పలకరించారు నా నోట్‌పేడ్ మీద పేరునుచూసి. సమావేశంలో సుమారు రెండున్నర గంటలు. వీరితో సినిమా అయిన తరువాత చాయ్ (అంటేటీ త్రాగటానికి పట్టే) నిమిషాలు ఇష్టాగోష్ఠి జరిగింది. వాటిలో కొన్ని ప్రశ్నలు.

"పదేళ్లనాటి చిత్ర సంగీతానికీ ఇప్పటికి ఏమిటి ముఖ్యమయిన తేడా? ఏయే అంశాలలో దిగజారిందో ఏ విధంగా పైకెగబ్రాకిందో చెప్పండి?"

ఒక్క వాక్యంలో నసుగుడు లేకుండా చెప్పాలంటే ఈనాటి సంగీతానికన్న పదేళ్లనాటి సంగీతమే ఎంతో మెరుగు. ప్రత్యేకంగా తెలుగు చిత్రాలలోనేకాదు. ఒక్క కన్నడ భాషా చిత్రాలలో తప్ప. (గత అయిదేళ్లుగా ఆ చిత్రాలలో సంగీతం బ్రహ్మాండంగా ఉంటోంది) తమిళ, హిందీ, మళయాళ చిత్రాలలో పదేళ్లనాటి సంగీతానికి ఈనాటి సంగీతం చాలా తీసికట్టు. దీనికి ఒక కారణం అంటూలేదు. ఉన్నా ఎన్నో కారణాలలో ఒకటి విన్న కంఠాలే మరల మరల వినిపిస్తుండడం. ఆనాడు జిక్కి, రాణి, వైదేహి, కోమల, మనోహరి, పద్మప్రియ, ఎం.ఎస్.రామారావు, సౌమిత్రి, పి.లీల, పసుపులేటి లీల, బాలసరస్వతి, వీరందరూ అడపాదడపా పాడుతుండేవారు. ఈనాడు వారిలో కొందరు వినిపించడమే లేదు. కొందరు నూటికో కోటికో ఒక పాట. వారి స్థానే కొత్త గాయకులు అంతమంది పరిచయమయ్యారా అంటే అదీలేదు ఒక్కచూపులో కనబడేది వసంత. బసవేశ్వర్, సత్యారావు, బి. గోపాలం, ఇంకొక కారణం ఈనాటి పాటల వరుసలలో ప్రాముఖ్యత వాద్యానిది, మాధుర్యానిదికాదు. వాద్య గోష్ఠిలో శబ్దానిది. పాడిన పాటకు ఎదురుగా, పక్కగా ఏటవాలుగా, వంకగా, కౌంటర్లు ఈ గోల పాటను ఆనందించటానికి ఒక ప్రతిబంధకమవుతున్నది. "సుందర మాలతి ఎందరి మనమిటు కలచి కులికెదవే" అనే ట్యూను కడితే ఈనాటి శ్రోతలు వింటారా, ప్రేక్షకులు ఉంటారా అని ఒక సంగీత దర్శకుడు నన్ను ప్రశ్నించాడు. ఏమో నాకు తెలియదు నిజం చెప్పాలంటే.

సాంకేతికంగా శబ్దగ్రహణం మాత్రం చాలా ముందంజ వేసినదని చెప్పకమానదు. ప్రతిధ్వనివలె రికార్డు చేయుటం, ఇంకా ప్రత్యేకమయినవి సాధించడం ఈనాడు చాలా నిర్దుష్టమైన పద్ధతిలో సాగుతున్నది. మన పురోగమనం కేవలం ఇందులోనే ఉన్నదని చెప్పటానికి విచారిస్తున్నాను.

భానుమతి "నగుమోము గనలేని" 'వివాహబంధం'లో మార్చి పాడినది గదా! ఆ పనిని మీరెలా సమర్థిస్తారు?"

'నేను చేసిన పనులకే నేను సమర్థించుకోను. అటువంటప్పుడు మరొకరు చేసిన సంగతి సమర్థించటం అనే ప్రశ్న రాదుగదా! కాని భానుమతి చేసిన పనిని కొనియాడడంగాని తెగనాడటంగాని చేసేముందు రెండు విషయాలు తెలుసుకోవాలి. ఒకటి భానుమతి పక్షం. ఈ కీర్తనే సుప్రసిద్ధ త్యాగరాజ కృతికాక మరెవరో కవిరాజుదనుకుందాం. కేవలం రాగం తాళంతప్ప పాడే విధానాన్నిబట్టి ఈషణ్మాత్రమూ మనకు తెలియదనుకున్నాము. అప్పుడు దాన్నిబట్టి వరస కట్టాలి? సాహిత్యాన్ని ఆకళింపు చేసుకొని గదా! ఈ పద్ధతిని వరస చేయుటం సమంజసమే. అయితే భానుమతి చేసిన పని సమర్థనీయమే. రెండవ విషయం ప్రతిపక్షానికి ఉపకరించే విషయం. త్యాగరాజ కీర్తనలకు రాగస్వర ప్రస్తారాలు నిర్దేశింపబడిన పరిధులలోనే జరగాలి. దానికి ఒక్క గీటు కూడా అటూ ఇటూ ఉండకూడదు. ఒకవేళ మార్పులు ఏమైనా జరిగినా అవి సంగీత అకాడమీలలో తల నెరసిన విద్వాంసుల తగవులాటలో తేల్చవలసిన విషయాలుకాని ఒక సినిమాలో, అందులో ఒక సినిమా తారతో తేలవలసినవి కానేకావు. ఈ రెండు వాదాలలో మీరు దేనిని అవలంభిస్తారో అది మీ మనస్తత్వాన్ని అనుసరించి ఉంటుంది.

భానుమతి చేసిన పనిని నేనూ వెక్కిరించవచ్చు. అయిదువేల పండితులు చేయలేని విధంగా "సా విరహే తవాదీనా" అన్న మధురాష్టపదిని యాభైవేల శ్రోతలకు భానుమతే పరిచయం చేసిందన్న సంగతి విస్మరించనూవచ్చు. కాని ఒకటిమాత్రం నిజం. ఆ క్రొత్త ప్రయోగం ఉత్తమ స్థాయిలో ఉంటే నిలుస్తుంది. లేకపోతే కాలగర్భంలో కలసిపోతుంది.

"సరాగమాల శీర్షికలో కొంతమంది నటీనటులకు పక్షపాతం చూపిస్తున్నారని అనిపిస్తున్నది. గాయకులైతే సరిపెట్టుకుందుముగాని తారలలో ఎందుకు చూపించాలని?"

"నేను తప్పక కొందరు నటీనటులంటే పక్షపాతం చూపిస్తాను. ఆ కోవకు చెందినవారే నాగయ్య, రఘురామయ్య, సి.ఎస్సార్ కొంతవరకు (అంటే బాలరాజు వరకు) నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి, భానుమతి, శాంతకుమారి, సూర్యకుమారి మొదలైనవారు. దీనికి కారణం మీరూహించలేకపోవటం చాలా విచిత్రంగా ఉన్నది. ఇంకా అంజలిదేవి, కమల మున్నగువారంటే ప్రత్యేకాభిమానం చూపటంలో కారణం ఇది. పూర్వలావణ్య సమన్వితాలయిన నృత్యాలకు, దానికి జోడైన సాహిత్యానికీ వారు ప్రాణప్రతిష్ఠ చేసినందుకు. ఇంతకు తప్ప నా పక్షపాతానికి వేరే కారణాలంటూ లేవు".

"సంగీతాభిమానులగు పాఠకలోకానికి మీరు యిచ్చే సందేశ మేమయినా ఉందా?"

'సందేశం కాదుగాని సలహా! ఆజ్ఞ కాదుగాని అభ్యర్థన. ఇలా మీరు చేస్తే రెండేళ్లలో సినిమా సంగీత సాహిత్యాలలో తప్పక మంచికి మార్పు వస్తుందని బల్లగుద్ది చెప్పగలను.

ఈనాడు ఆంధ్రదేశంలో ఎక్కువగా రికార్డులను కొంటున్నది ఆంప్లిఫైయర్లు అద్దెకు ఇచ్చేవాళ్లు. వీళ్ల అభిరుచి "తడికో తడికా", "రెండూ జాగరత", "ఏం పిల్లో చింకిరి చింకిరి గున్నావు" పాటలకే పరిమితం. ఆ రికార్డులు అమ్ముడుపోయినన్ని "అశోకవనమున సీత", "మనలో మాట సుమా", "మనసేమిటో" వంటి పాటలు అమ్ముడుపోవు. నిర్మాతలకు ప్రజలవాడి తెలుసుకోవాలంటే ఇప్పుడున్న ఒకే ఒక మార్గం రికార్డుల అమ్మకం. దీన్నిబట్టి అందరూ అటువంటి పాటలనే మెచ్చుకుంటారనే అపోహ వారికున్నదంటే ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ఈ విషమ పరిస్థితిలో మీరు విద్యావంతులు, విజ్ఞత నెరిగినవారు చేయగలిగిన పని ఒకటే. మీరు ఒక పాట నచ్చితే వెంటనే అరు నయాపైసల కార్డు ఒకటి నిర్మాతకు ఆ విషయం తెల్పుతూ వ్రాయండి. "కలల అలలపై", "గాలిలో కనకవీణ" వంటి పాటలు కొందరికైనా నచ్చినవని నిర్మాత తెలుసుకుంటాడు. అటువంటివి అన్నీ కాకపోయినా, ఒకటో, రెండో వచ్చే చిత్రంలో ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తాడు. మీరు ఒక పాట అసహ్యంగా కనిపించిందా (నచ్చకపోతే కాదు. అసహ్యంగా ఉంటే) నిర్మాతకు ఘాటుగా వ్రాయండి. నే నొక్కణ్ణే వ్రాస్తే ఏం జరుగుతుందని నిరుత్సాహపడవద్దు. అలా వూరి కొక్కరు వ్రాస్తే చాలు. మన సినిమా సంగీతపు దశ మారటానికి.

ఆ మరుసటిరోజు ఇతర పత్రికా ప్రతినిధులను కలుసుకున్నప్పుడు కూడా ఈ విషయమే చెప్పి వారి సహాయాన్ని అర్థించాను. ఏకగ్రీవంగా అందరూ అలానే అని అభయమిచ్చారు. ★



# ఆశల వాన

ఇక్కడే ఉన్నోయి. నేనక్కడికొచ్చి, ఆ కూయదింటూ తుంగవ చాకిరి చేత్తా ఉండలేను.

"ఇట్లా గంటున్నానని నన్ను కోప్పడొద్దు, నా కొరకు మీరు ఎవరైనా వత్తే నేను దొరికేది లేదు. ఎవ్వరూ రావద్దు. అమ్మకు నా దండాలు చెప్పు. పెద్దన్న రాములుకు నా దండములు చెప్పు.

"నీ కొమారుడు, లక్ష్మయ్య"

పండ్లు పటపట కొరికిండు రాములు. కండ్లు ఎర్రగా మొక్క జొన్న కంకికిమల్లే అయినాయి. కింది నుంచి మీది దాకా వూగిపోయిండు.

"ఈ దొంగ గాడిదికి ఇంత పొగరా. నేను పొలం దున్నుతూ, ఆడికి బాగా, కడుపునిండా బెట్టుతూ, మిషిను పని నేర్పితే ఇట్లా పోతడా ! ఆడికొరకు ఎవ్వరూ రావద్దనీ రాసిండు చచ్చు ఎదవ. ఆడికన్న ఈనం ఇక్కడెవడున్నాడనుకుంటాండో ? నాన్నా! నే బోత. ముక్కు లిరగ దన్ని ఈడ్చుకొత్తా."

లచ్చి నర్సయ్య మవునంగా కండ్లు దుడుసు కున్నడు. ఏమీ అనలేక పొయ్యిండు. గొంతు కాడేదో అడ్డంవచ్చి, ఒక్క మాటా బయటికి రాలేదు.

"చిన్నోడు బుద్ధిమంతు డయిండు. మిషిను కుట్టత్తాంది. నాలుగు పైసలు దెత్తే చిల్లరకు సరి పోతయి, అనుకొని ఇంత సంబర పడ్డడు ! కాని ఎవరితోని జెప్పకుండ అట్లా ఎందుకు బోయినడు! తను ఎంత సందడి జేసి పోయిండో ఆడికేం ఎరుక. మూడు రోజులూ వచ్చి నీళ్లు ముట్టిండా తను." చిరాకు లేసింది ఆయనకు. ఆ తరువాత యిరక్తి గూడా కలిగింది.

"హాన్నా ! ఎవన్నని యేమి లాభం. ఇది కలికాలం. తండ్రి అంటేందో కొడుక్కు తెలవదు. అన్నం టేందో తమ్ముడికి తెలువదు. తెలిసింది కొడుకులు, బిడ్డలు అంటేందో తల్లి దండ్రులకే. ప్చ్ ! ఏదో పుట్టినం. నాల్గు దినాలు ఎట్లో బతికి పోతేపోయింది ఆడు నా కొడుకనీ, ఇది నా పెండ్లామనీ చెప్పుకోనీ బాపుకునే దేముంది. ఆడి సందాన ఆడు బతకనీ. ఇక్కడుండే దానీ కన్నా, అక్కడుంటేనే నాకు ఎంతో బువ్వ దొరుకుతాంది అంటాండు వాడు. అంత సౌక్యం ఆడికి కలుగంగ

మనం బోతే ఆడి నోట్లో మన్ను కొట్టినట్టు అవు తాది. బతకనీ. అసలే వాడు పోక పోనుండె. పోయి నోడు ఈ రోజుల్లో మళ్లా వచ్చేవోడికింద లెక్క ! ఇది అందరికీ అలవాటయి పోయింది. తమ రోజుల్లో ఇట్లా బొయ్యే వాళ్లమేన. నాన్న ఒక్క గీటు గీత్తే, దాన్ని దాటే వాండ్లమేన. అందుకే ఇట్లా నశనం అయిపోతాండ్లు. ధర్మంగా నడిచింది గాబట్టే, ఆ కాలం వానలు బడినయీ, పంటలు బండినయి. ఇప్పుడెక్కడివి. అదీలేదు, యిదీ లేదు."

నిదువు నిట్టూర్చిండు లచ్చినర్సయ్య.


రావ లచ్చమ్మకు దుఃఖం ఆగలేదు. ఏడుత్తోంది. "కన్న కొడుకు ఎక్కడో, దేశాన ఏ మూలకో, ఏకాకి లోలిగే, ఎవ్వడూ దిక్కులేనట్టుగా, పిచ్చో డిగె బతుకుతాండు. బువ్వ సరిగ్గా దొరుకుతాందో లేదో ! ఆడట్లా అంటాండు గానీ, ఆడి తిండి తనకు తెలువదా. కంచం నిండా తినే వాడికి ఆళ్లేం బెడతారు. అసలే పట్నం వోళ్ల తిండి ఏ కొద్దిగానో. ఆళ్లు దినేంతే ఈడికి బెడతరు. అది ఈడికేం సరిపోతది ! అన్నం అనీ మురిసి పోతుండాడేమో !" అనుకున్నది. ఎంతైనా కన్న కడుపు. పోయి యేం సుక పడ్తాండో అనుకుంటే ఏడుపు ఆగలేదు.

"ఏవిటె నాన్నా ! నేనన్నది నువ్వింటానవా, లేదా ? ఆడ్ని ముక్కు లిరగదన్ని తీసుకొత్తే. ఎదవ గాడిద. పోయింది పోక ఉత్తరం గూడా రాసిండు ఆడి మొకానికి." భగ్గుమన్నడు రాములు.

"వూరుకోరా ! ఆడ్నేమంటాన్నవూ." రావ లచ్చమ్మ అన్నది.

"రాములూ ! పోయి నీ పనీ జూసుకో. ఎడ్లకు మేతేసి, నీళ్లు బెట్టు. మనం బతకకున్నా ఆడైనా బతక నివ్వాలి. ఫో ! ఆం అడ్నే పేడ ఉంటే, దాన్ని గూడా దీసెయ్యి."

రాములుకు కోపం ఆగలేదు. ఆడ్ని తిట్టకుండా తననే అంటున్నారు. బుసలు గొట్టుకుంటూ, కోరలు దీసేసిన పామోలిగె జూసిండు. ఆడ్ని




దీసుకవత్తానంటే వద్దంటాండ్లు ? పొయ్యి ఎడ్లకు మేతెయ్య మంటాండ్లు ? తన మాటలకు ఇలువే లేదా !— అగ్గి బుగ్గయినాడు.

"రాములూ ? నీ మనసు దెలుసురా నాకు. వాడే రాసిండో నువ్వే చదువుతివి. నన్ను ఎతుక్కుంటూ రావద్దనీ ఆడేరాసె. అయితే ఆడు అంత మనల్ని దీసేసినప్పుడు, మన మీద గౌరవమే మూపనప్పుడు మనం ఎల్లి ఆడ్ని బతిమాలాలట్రా ? అందుకే అన్ననా మాట. ఆడిసందాన ఆడు బతకనీ. ఇంత మాత్రానికే అలా అగ్గై పోతున్నావేంట్రా ?" బుజ్జగించినట్టుగా మాట్లాడిండు లచ్చినర్సయ్య.

కూసంత సల్లబడ్డడు రాములు. తన మాటలకు నాయిన కాస్త విలువిచ్చిండు, అన్న వూహే ఎంతో సల్ల బరిచింది. నెమ్మదిగా అక్కడ్నుండి కదిలెల్లి, తన పనిలో నిమగ్నుడైండు.

*   *   *

పొలం వేపె ల్లిండు లచ్చినర్సయ్య.

పచ్చగా కలకల్లాడుతూ ఉండవల్సింది ఎర్ర బడింది రాగోలిగె. మొలుసుడు బాగానే మొలిసింది చక్కగా. ఆ పెద్దవానే మోసప్పిచ్చింది. మృగశిర సొచ్చగానే బాగా కురిసింది వాన. ఈ యాడాది పంటలు బాగా పండుతాయి రోయి ! అనుకొని రైతులందరూ సంబరపడ్డరు. నాగళ్ళి గట్టి చకా చకా దున్ని పారేసిండ్లు. ఉత్సాహంతో పని మరింత తొందరగ జరిగిపోయింది. ఇత్తనాలు చల్లిండ్రు. మొలిచినయి. అప్పటి వరకూ తుంపర తుంపరగ పడ్తానే ఉన్నది. కాబట్టి ధైర్యంగానే అన్నీ పనులూ జేసిండ్లు. బయటికొచ్చిన మొలకల్ని జూస్తుంటే, తమ యెదల్లో గూడా ఆశలు మొలకెత్తినయి. ఆ సంతోషానికి మేరలేదు, గట్లేలేవు.

"అబ్బ ! ఏం యెండ. ఎండ కాలంలోని ఎండ లకు మల్లే కొట్టుతానయి. ఒళ్లు మాడిపోతాంది." అనుకున్నాడు లచ్చినర్సయ్య సూర్యుని కడ్డంగానే చెయ్యెత్తి పెట్టుకోని పైకి జూత్తా.

మొలకెత్తిన ఆశల లల్లాగే ఉండి పోయినయ్. పచ్చగా ఉన్నవన్నీ రాగి రంగు దాల్చుతున్నయ్. ఒక్క మబ్బు తునక లేదు ఆకాశం మీద. అంతటా తెల్లగ, నీలంగ ఉన్నది. నలుపన్నదే లేదు. ఆ ఎండ లకు రైతుల యెదలన్నీ భగ్గున మండి మాడి పోయి నయ్. అలేకాశులై పోయిండ్లు. ఒక్కో మొలక వంగిపోతున్న కొద్దీ మెలికలు దిరిగి పోజొచ్చిండ్లు. పొలాల్లో నిలబడి, ఆకాశంకేసి ఆశగా, దీనంగా సూడ జొచ్చిండ్లు. నుదుటి మీద నుండి కారిన చెమటకు బట్టలు తడిసి పోయినయ్. తడిసిపొయ్యిన బట్టల్నుండి ఒక్కో చుక్క బడుతూ, పొలంలో బడి మాయమై పోతున్నయి. ఆ పది సుక్కలు అంత పొలానికెట్లా సరిపోతున్నయ్.

లేచిండు లచ్చినర్సయ్య. గట్లు వెంబడే నడువ సాగిండు. పోతూ బుజాన ఉన్న పంచె దీసుకుని నెత్తి నేసుకున్నడు. వేసుకునేటప్పుడు నెత్తిన జుత్తుకు చెయ్యిదాకంగనే చుర్రుమన్నది. అట్లాగే పోతూ చెరువు గట్టు ఎక్కిండు. కట్ట మీది నుండి నడుచుగుంటూ, ఎల్లి హో ఈత చెట్టు నీడ సెయ్యి మీద బడంగనే సల్లగా దోచింది. అక్కడనే కూకు న్నడు. ముందు చెరువు కనిపిత్తోంది. నీళ్లన్నీ సూరీని దగ్గరికెల్లి పోతున్నయి. ఆ సూరీని గ్గూడా

కై తులంటే కోపమేనా ! చెరువులోని నీళ్ళన్నీ పీల్చుకుంటాడు అవురావురుమంటూ. అన్నీ పీల్చు కుంటే అందువిని మిగిలి పోయి, అడుగున బుర దగ ఉన్నది. ఆ బురదలోని తడిని గూడ వాకేందుకు యత్నం చేయ సాగిండు. మనుషులంటే ఇంత గుర్రా అయినికి ! ఇంత దప్పికైతుందా ? దప్పిక తీర్చుకొని బతుకుదా మనుకుంటాడు. ఇట్లా నీళ్ళు లేక అందరూ సచ్చిపోతే, తను బతికి వొరికి ఎలుగిత్తా వను కుంటాండు!

"ఛ ! బుద్ధిలేని దేవత !" తిట్టుకున్నాడు లచ్చినర్సయ్య.

తనొచ్చినప్పుడు చెరువు అడుగున బురద బుర దగా ఉన్నది. నీళ్ళు అక్కడక్కడ గుంటల్లో ఉన్నది. కాని, అచ్చి కూసుండగనే, ఒక్క సుక్క గూడా కనిపిత్తా లేదు. బురదలోని తడి గూడా ఆరిపోయింది. సూత్తాండగనే గట్టిపడింది. ఆ తరువాత బీటలు బారుతున్నది ! ఏమిటీ మాయ! ఇట్లా అవుతే పంట ఎట్లా బతుకుతుంది ! ఒక్కొక్క రికి ఆరుగురి సొప్పున పోరగాండ్లుంటే, ఇట్లా పంటలు పండకుంటే ఎట్లా సరి పోతది ! అంబలిలేక తామే సచ్చిపోతున్నారాయె. ఇంక పట్నంలో ఉన్న వాండ్లు ఎట్లా బతుకుతారు ?

ఆలోచనలతో బుర్ర విరిగి పోయింది లచ్చి నర్సయ్యకు.

ఏంతో ! ఈ బుద్ధిలేని గాడిద ఆలోచనలకు ఎట్లా సరిపోతది ఇషయం. ఎక్కడి కందుతది. పెరుగు తోసుకుని, ముద్దలు జేసుకొని మింగి బతక లేదా. ఉంత గుజ్జు, తాటి గుజ్జు తిని బతకలేదా అల్లందరూ సచ్చే పోయిండ్లా. ఇప్పుడూగంతే ? బతికేవోల్లు ఎట్లైన బతుకుతరు అవునుండాలే గాని !

వేదాంత ధోరణిలోనికి దిగిపోయిండు లచ్చి నర్సయ్య. ఎంత ఆలోచించుకున్నా, రకరకాలం తిగినట్లే, మత్తడి బడిన నీటికి మళ్ళే, వూటనీటికి మళ్లె ఎంతకూ తెగడం లేదు. ఏంతో ఈ ఆలో చనలు. ఏం తెలుతయి, బుర్ర బద్దలు గొట్టుకోడనే తప్ప.

భారంగా నిట్టూర్చిండు. ఆకలి పర్రుమనం గనే పానం జావ్వమంది. బుర్ర ఇంటివేపు మళ్లింది. లేచి పంచె దులుపుకొని, నెత్తి మీదేసుకుని, ఇంటి వేపు నడక సాగించిండు.


* * *

"మాకల్లై లేయిన యయ్యా ?" ఇంటికి రాంగనే అన్నది రావలచ్చమ్మ. ఉసూరు మన్నడు లచ్చినర్సయ్య. నా స్వంత పిచ్చిగూడా లేచినట్లైంది ఏం జేయాల్నో దోత్తా లేదు.


"అయితే వన్నెం జేయమన్నవే." తలగొట్టు కొన్నాడు, లోపల మెద ముడుచక పోతాంటే.

"అట్లాగంటావేమయ్యా, పోరడు మొత్తు కుంటాడు. సుబ్బమ్మ నడిగి పోలెడు బదులు దెచ్చిన ఇయ్యాల నరిపోతది. మరి రేపెట్ల !"

ఇయ్యాల మీదనే నమ్మకం వచ్చిపోతాందే? రేపటి సంగతి సూత్తాంది పిచ్చిది ! అంత ఇచారం లోనూ నవ్వుకున్నాడు. ఇది మానూలు సంగతే, మాకలు లేవడనవ్వా, తాను మొర్రోని కాపేపు మొత్తుకోడవ్వా జరుగుతున్నయే. ఇయ్యాల అది


తన చిన్నపిల్లవాడిని గురించి ఆమె ఎంతో గర్విస్తుంది. అతడు రూపము లోను, చదువులోను-ఎంతో చక్కగా వుంటాడు. అతని బట్టలు ప్రతి రోజు ఎంతో తెల్లగా-టినోపాల్ వల్ల వుంటాయి.



ఆఖరున కడిగేటప్పుడు, కొద్ది టినోపాల్ వేస్తే, షర్టులు, ట్రౌజర్లు, చీరలు, ఫ్రాక్‌లు, దుప్పట్లు — మీ అన్ని తెల్లటి బట్టలకు ఎంతో అద్భుతమైనవ్యత్యాసం కలుగుతుంది. అయితే, దాని ఖరీదుఎంత అవుతుంది: బట్టకుఒకనయా పైనకూడా అవదు! అందమైన తెల్లటి బట్టలకొరకు ప్రతిరోజు టినోపాల్‌నే వాడండి! ప్రతిచోట అందమైన బట్టలను ధరించువారు టినోపాల్‌నే వాడతారు. టినోపాల్ ఆధునిక సైంటిఫిక్ పద్ధతి ప్రకారము తెల్లదనము నిచ్చును...ఇది ముఖ్యముగా మాలు బట్టలకు అత్యధికమైన తెలుపుదనము నిచ్చును మరియు టెరిలిన్, సిల్కు, వూల్ తదితర బట్టలకు ఏ విధమైన హాని కలుగజేయదు.

టినోపాల్, జె.ఆర్.గైయిగి ఎస్.ఎ. బాల్, స్విట్జర్లెండ్‌వారి రిజిష్టర్డు చేయబడిన ట్రేడ్ మార్కు.

సుహ్రిద్ గైయిగి లిమిటెడ్, పి. ఒ. బాక్సు 965, బొంబాయి-1. బి. ఆర్.

Shilpi SGT-49 TEL

కొత్తరి గాక వీడెం చేత, అంతగా బాధ పడలేదు. తనకూ ఆకలి మంట పేగుల్ని మాడుత్తోంది. కడుపు నకనక లాడుతాంది.

"ఇంతుందా అంబలి" అన్నడు ఎండి పోయిన కడుపును చేత్తోనే తడుముకుంటూ.

"ఇంకేం కర్మ! పొరెడు నూకల అంబలున్నది. కానీ అది ఇందరికి ఎట్లా సరిపోతది. నల్గురు పోర గాండ్లకూ, నీకూ, నాకూ సరిపోతదా ?" మగురు గొట్టుకున్నది.

లచ్చినర్సయ్యకి కోపమూ, దుఃఖమూ కల్గి నయ్. ఆవేశం వచ్చింది. గబగబా ఇంట్లో కెళ్లింది. పెక్క పెట్టె మీద మూత దీసి, నాలుగైదు ఉబ్బాలు బయటికి దీసిండు. ఒక్కొక్క దాంట్లోకి సూత్తే యేమీ గనిపించలేదు. చేయి ఇంకా లోనికి పోనిచ్చిండు. అట్లాగే అటూ ఇటూ వెదికితే ఓ మాసిన గుడ్డపేగు పైకి దీసి ముడి విప్పిండు. రూపాయిబిళ్ల తెల్లగా కండ్లల్ల మెరిసింది. ముఖం చాటంతయింది.

"ఇగో! ఈ రూపాయి బిళ్ల దొరికింది ఇకు కంగ! దీంతోనే సరిపెట్టు రొండ్రోజులు."

"రొండ్రోజులు ఎట్ల సరిపెట్టేదయ్యా ? సంపాదనమాటే ఏం మాటుంటావు ? నూకటేమన్నా ఒగ్గిన ఉన్నయనుకుంటావా ?"

"అబ్బ! ఏతోసు నేను లేగలేనే. మరి నేన సచ్చేదా. నా రగత మంతా పిండుకు పోతున్నదా! ఇగ నేనేం జేయాల్నో చెప్పు." కసురుకున్నడు లచ్చినర్సయ్య.

మూసుకొని రావలచ్చమ్మ అక్కడ్నుండి వెళ్లింది.

ఆ రోజు గడువ అట్లాగ ముగిసింది.

*   *   *

"ఏందే, ఈ నిత్తె గండంలో నే బతకలేనే. నానా బడలా కాదు, ఆకలా నత్తాలేరు. ఇంట్ల కాసులా లేవు ఇగ ఎట్ల బతుకుతామే!" వాపోయ్యిండు లచ్చి నర్సయ్య.

"ఏం జేద్దామయ్యా! పోరగాండ్ల ఆకలి మాప్ప లేక సత్తున్నా. పొద్దట్నుంచి ముద్ద నోట్ల బెట్ట లేదు. పురి బెట్టుకొని సావాల్ననిపిస్తోంది."

ఉన్నట్లుండి లచ్చినర్సయ్య కండ్లు మెరిసినయ్. ముఖం విప్పారింది.

"ఏమే, ఇటురా" అని పిలిచిండు మెల్లగ.

రావలచ్చమ్మకి ఏదో కొత్తగా అనిపించింది. ఇంతకాలం లేక పోని తడు ఇట్లా గింజుకున్నాడేమో అనుకుంటది. "ఏందో" నని కుతూహలంగా దగ్గరి కెళ్లింది.

"నువ్వే ఏం వనుకోవు కదా ?" అనుమానంగా జూసిండు.

"ఏం వనుకొంటానయ్యా? చెప్పేదే మానను ఏమీ చెప్పరాదూ !"

"ఇగో! మొన్న నేను బస్తీ కెళ్లిన్నా. అక్కడ పోరగాండ్ల ఎక్కువ బుడుతాండ్లని పెండ్ల మొగుళ్లకు ఏదో ఇస్తున్నరట !. . . ."

రావలచ్చమ్మ పరిపెంగా, కుతూహలంగా జూసింది. పోరగాండ్ల ఎక్కువ బుట్టనోళ్లకు ఏమన్నా ఇత్తారో ?

"ఏంవన్నరట ?"

# ఆశలవాన

"పెండ్లాం మొగుల్లకు ఏదో సూదిత్తారట. ఇచ్చినంక కొన్ని పైసలు గూడా ఇత్తరట. పైసలు ఏం వనుకున్ననే, రూపాయిలు ?"

"అబ్బ! ఎంత సల్లని కబురు చెప్పినవయ్యా! నేను నమ్మత ననుకున్నవా ? ఆల్లే సూదిచ్చి పైసలు గూడా ఇత్తరట! మొన్న పిల్లోడి జొరం వత్తే, సూదిచ్చి రొండు రూపాయిలు దీసుకొన్నరు. వన్నంత తెలివిమాలిన దాన్ననుకోకయ్యా!" ఫక్కున నవ్వింది.

"అట్లగాదే. ఆ సూదిత్తే పిల్లలు బుట్టరట.

అమెరికాలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్న రోజులవి. లింకన్ ప్రత్యర్థి ఒక సభలో అతన్ని గురించి ఇలా అన్నాడు, "లింకన్ బార్ (సారా దుకాణం)లో ఎప్పుడూ ఉంటుండేవాడు- మేము ఎప్పుడూ వెళ్లినా సారా అందించేవాడు" అని.

ఆ విషయం లింకన్‌కు తెలిసి, ఇలా అన్నాడు. "నిజమే. నా ప్రత్యర్థిని నేను పనిచేసే బార్‌కు (సారా దుకాణానికి) హమేషా? సాయంత్రం తమాషాగా వచ్చి సారా త్రాగి పోతుండేవాడు... ఇప్పుడు నేను ఆ బార్ (సారా దుకాణం)ను వదిలేసి, ఈ బార్ (లా)లో పనిచేస్తున్నాను. అతడేమో ఇంకా అక్కడికే (సారా దుకాణానికి) ఇప్పటికీ వెడుతున్నాడు."

ప్రకాశం (అవంతిపూర్)

జనం ఎక్కువైతే, బువ్వ దొరుకుత లేదని ఇట్ల చేత్తాండ్లట ?"

రావలచ్చమ్మ ఆశ్చర్యం నుంచి తేరుకున్నాక, కోపంతో బుస్సున లేసింది, తాసుపామును మరిపిత్తా.

"ఏమయ్యా! నీ ఉద్దేశమేంటి ? ఆ దేవుడో పనికిమాలినోడు పిల్లగాండ్ల బుట్టకుంట సూదిత్తా నంటే, మవ్వు దీసుకుందామనుకున్నావా ?"

"అట్లగాదే. నేనేం జెప్పింది ఇంటావవా ? లేదా ? అయిదుగురయిండ్లు! ఆ సూది తీసుకుంటే, రూకలొత్తయి, సుకంగా బతుకొచ్చు." నూరిత్తా అన్నాడు.

పడగ ముందుకు గొట్టబోయింది తాసుపాము.

"ఇంగ సాల్లేనయ్యా! నా చెప్పెత్తానవూ" ఉన్నదాంతో ఆల్నా, మనమూ తిందాం. లేకపోతే సత్తాం. ఓ పాడు బుద్ధులన్ని ఎట్ల బుట్టినయి నీకు! మల్లా ఆ సొంటి మాటయింటే నే వినేదిలేదు."

నోళ్ల ఎల్లబెట్టి సూత్తున్న కొడుకుల్ని ఒళ్లోకి తీసుకున్నది. లచ్చినర్సయ్య కిక్కురు మన్లేదు. మూసినవోరు మూసినట్లే ఉన్నది. రూపాయిలు దొరుకుతయన్నా, ఈ బాదా తప్పుద్దనుకుంటే, దాన్ని మొదట్లోనే తెగేసింది దొంగనన్నాసి. కాస్త కోపం గూడా వచ్చింది ఆయనకు.

"మరేం తిందా మనుకుంటాన్నవు. రేపటికి ఎట్లాగో ఆ రూపాయి బిల్ల సరిపోతది. మా అను కుంటే ఎల్లుండికి. ఇంగ ఆవతెల్లుండి ఏం దింటావో చెప్పు. చెప్పవేమే !"

ఏమనాల్నో దోసక అయోమయంగా సూసింది రావలచ్చమ్మ.

"నా మాటని వన్నర్థం జేసుకోయేం. పుట్టి నోళ్లు పరిపోరా. ఇంకెందుకు చెప్పు. బస్తీ. . . ."

తారాజువ్వలా లేసింది. "ఊరుకుంటున్నవని ఇంకా ఎక్కువంటాన్నవా. నువ్ బ తెపో. ఆ సూదేదో తీసుకో. కాని, నన్ను ఇట్లా ఈ కొవదలో నడిపికి తేసేసి ఎల్లిపో" ఆ తరువాత బావురుమన్నది రావలచ్చమ్మ. 'వాదేం ఆదురుట్టం దేవుడా! ఈనకేం వన్న పిచ్చి బట్టిందా దేవుడా ?" అని రాగంతో యేడవ సాగింది. లచ్చినర్సయ్యకు చిర్రెత్తి పోయింది. తన వర్థం జేసుకోలేదు. ఇట్లాగేడు త్తాంది. కోపం గొంతుక దాకా వచ్చింది. చంటి పిల్లగాడు గూడా రాగ మందుకున్నాడు.

లెగిసి గంతులేసిండు కోపంతో.

"ఇంగ వూరుకుంటవా, లేదా ? నేనేం బోను లేవే. అబ్బ ! వూరుకోయేం. ఏతోడు. తీసుకుంటే ఇద్దరూ దీసుకోవాల్నట. నే నొక్కన్ని ఎట్లా దీసు కుంటానే. నువ్వైతే వద్దంటానవు." అని సముదా యించ సాగిండు. కాస్త నెమ్మది పడింది. ముక్కు చీదింది.

*   *   *

"ఏమే? మన పెద్దోడు గండ్ల బడకలేడు. ఎక్కడి కెళ్లిండే." పొలానికెళ్లి వచ్చిన లచ్చినర్సయ్య ఇంట్లోకి సూత్తా అన్నడు.

"నిజంవేనయ్యా! ఏ ఇంటో కెళ్లిండనుకున్నా. అక్కడ లేడా ?" అయోమయంగా అన్నది రావ లచ్చమ్మ.

"లేకపోతే నే గాడె అడుగుతాన. రాములు దోస్తు గూడా అడిగిండు, వాడు లేడాని. అంటే ఆడి దోస్తు దగ్గర గూడా లేడా! ఇంట్లో ఉన్నాడనుకుంటే ఇక్కడ గూడా లేడా ?" ఆందోళనగ అన్నడు.

"మొన్న బువ్వ దిన్నంక సూసిన మాప్పు. మల్లా గనిపించనే లేదు. నిన్న కండ్ల బడకుంటో ఎలదిలోనే ఉన్నాడనుకున్నా. ఇయ్యాల నువ్విట్లా అంటానవు. ఏమైందయ్యా ఆడికి. ఎక్కడి కెళ్లిండు." రావ లచ్చమ్మ కండ్లల్ల నుడిగుండాలు దిగుతున్నాయి.

"అన్నవని బోలె ఈసుగూడా ఎల్లిండా ?"

"అయ్యొ దేవుడో ? ఈను గూడా ఎల్లిండా ?" ఏడువసాగింది.

"మొన్న అడెల్లిపోతే ఎన్ని కూకలేసిండు? ఈడ కేం తగలడ్డదే? ఇదేం పోగాలమే. రెక్కలొచ్చి

యిని గూళ్ళు పచ్చులోలిగె ఎగిరిపోతున్నారేంవే?"

రావులచ్చమ్మ రాగం ఎక్కువైంది. రాముల్ని దలుసుకొని ఏడుత్తాంటే నల్లగూ సాగ యుండ్లు. వాండ్లు వసుదాంయుత్తాంటే ఆమె రాగం ఇంకా ఎక్కువైతాంది. వచ్చినోళ్లని కావలించుకోవ ఒకటే ఏడుపు.

లచ్చినర్సయ్యకి గూడా ఇంచుమించు అట్లాగే గున్నది. చిన్నోడు చేతికందినోడు బొయ్యిండంటే దుఃఖమే వచ్చింది. వాడున్నంతసేపూ, కష్టపడి పని జేత్తే, మిషినిగుట్టితే కాసిన్ని పైసలొచ్చేయి. కూర నారకు ఇబ్బంది ఉండేది గాదు. ఆడు ఎల్లిపోతే ఆటికి కొరతే వచ్చింది. అయిన పెద్దోడుండబట్టి సర్దుక పొయ్యింది. తాను పలాని కెల్లితే, ఆడూ వచ్చేనాడు. ఇంటికాడున్నప్పుడు షేషనుకెల్లేవోళ్ల కు సామాన్లు మోసుకెల్లితే, పావులో, బేడో వచ్చేది. ఇగ వాడూ బొయ్యిండు. తవకుడి చేయి ఇరిగింది. రొండు చేతులూ ఇరిగి పోయినయ్.

తల బట్టుకొని బాపురుమన్నడు. ఆ వూర్లో ఉన్నయే ఇరవై ఇండ్లు. ఆ ఇరవై ఇండ్లోల్లూ వచ్చిండ్లు. ఇగ ఎక్కడికి పోతడు. అట్లా అనుకుం టాంటే పెద్దోడు దోస్తు వచ్చిండు.

"ఏందా సోమిగా ! మావో డేడిరా ?" అనడి గిండు ఆదుర్దగా. వాడు బిత్తర పోయిండు.

"నేనందుకే వచ్చానయ్యా ! సిద్రగానే ఆడు కుందామంటే ఓరూ లేరని, మీవోడి దగ్గరికొచ్చిన"

ఉన్న ఆశ ఎగిరి పోయింది. బాపురుమన్నడు లచ్చి నర్సయ్య. ఎంతైనా తాను మొగోడు. అందరుదోండ్ల ముంగట యేడిత్తే బాగుండదనుకున్నడు. సెండ్లాం దగ్గరికెళ్లి, "ఆగే, ఎందుకేడుత్తవా ఆడెక్కడికి బొయ్యిండో ఎట్లా తెలుత్తది. నువ్వాగుకో. నేను బస్తి కెల్లుతా. అక్కడ గాలిత్తే దొరికితే దొరికిండు. లేకుండే ఆడుగూడా రొండోడి తోనంతే. రెక్క లొచ్చిన పచ్చులను ఎంతని అపుతాం." దారగా కారుతాన కన్నీటిని అపుకుంటూ అన్నడు.

"ఏందోనయ్యా ? నాకు కూసంత గూడా లేదు ఆస. చిన్నోడు సుక పడుతున్నా డంటే ఆడికి కోప మొచ్చిందనుకున్నావా ? ఇప్పుడు తెలుత్తాంది నాకు. ఆడి సుకానికి ఈడు ఈర్ష్య పడ్డడు. ఆడక్కడ సుకంగా బతుకుతాంటే, తానిక్కడ ఈ జొన్న కూడు దింటూ ఉండ ననుకున్నాడు. ఆడు గూడా అక్కడికే పొయ్యిండయ్యా !" ఎక్కిళ్ల మధ్యన అన్నది.

వచ్చిన ఆడోల్లు ఒక్కొక్కరూ ఎల్లిపోయిండ్లు.

లచ్చినర్సయ్యకు దుఃఖం ఆగుతాలేదు. ఇటు సెండ్లాం అన్న మాటయు నిజమే ననిపిత్తాంది. లేకుంటే బుద్ధిమంతుడనుకున్నాడు ఈడికి కూడా ఇదేం కర్మ ! నవ్వా ! యెందవమాలోకం. కన్నందుకు పలితం గూడలేదు. భూమ్మీద పడ్డప్పట్నుంచి కంటికి రెప్పలా సూసుకుంటూ, తాము దినకున్నా, ఆండ్లకు బెడుతాండే కొవ్వెక్కుతది. రెక్కలు రాంగనే చేతుల్ని, కాళ్లు గట్టి పడంగనే పారి పోతరు యెందవలు. చేతులు, గాళ్లు, గట్టిపడితే బుద్ధి గట్టి పడద్దా వూరుగాని వూర్లో ఎట్లా బతుకుతరు. బజార్లపొంట కుక్కోలిగె దిరుగుతూ, పడేసింది తీసుకుంటూ నంటడా? చిన్నోడికంటే మిషిను గుంటది. ఈడికేం పని ది మున్ను. ఆడి దగ్గరి కెల్లితే ఆడు నోరుత్తడా? ఆడికే సరిగ్గా కూడు దొరుకుటలేదు. ఈడికేం బెడ్తడూ. ఈడిగతేం గావాలె. బజార్ల పొంట, చినిగిన బట్టల్తో దిరిగితే ఎవర్లో ఇంత బాదేత్తే. . .

నుదురు గొట్టుకున్నడు లచ్చినర్సయ్య. తల్లి దండ్రి ఉండంగనే ఆడికి ఆడుక్కుతినవల్సి వస్తుందా. తాముండే లేనట్టేనా ?

అసలు ఆడికదేం కర్మ ! కండలు బెంచినోడు. కూలి సేసైనా బతికే రకం. షేషనుకెల్లే తోండ్ల సామాన్లు మోత్తే డబ్బులిత్తే, మారాజాలా దిం టడు.

కన్న కొడుకు దీనత్వాన్ని సయించలేక పోయిండు. అందుకే ఇట్లా బోయింది ఆలోచన.

అట్లాగే యేడుత్తూ, ఆలోచిత్తూ ఉండ గానే పొద్దు గడిచి పోయింది. పడమర ఎర్ర బడు తోంది. జావు క్రితమే రైలు మోత ఇన్పించింది ఎక్కడో దూరాన.

"నాన్నా ?" అంటూ నవ్వుకుంటూ, సరుగెత్తు కుంటూ వచ్చిండు పెద్దోడు లచ్చినర్సయ్య ఉలిక్కి పడి కొడుకును సూసిండు. అచ్చెరువుతో ఉక్కిరి బిక్కిరి అయిండు. తన పాడు ఆలోచనలన్నీ అట్లా బోయినందుకు తిట్టుకుంటాంటే, కండ్లల్ల నుండి నీల్లు బయటికి వచ్చినయ్.

"నాన్నా ? నేను మీకు జెప్పకుండా, అటే మందమర్రి కెల్లిన. అక్కడ బొగ్గు బాయిలు దవ్వు తాండ్లు నాయినా. అక్కడ నన్ను పనికి దీసుకున్నారు. నెలకు ఏనభై రూపాయిలిత్తరట ! తమ్ముణ్ణి గూడా తీసుకుంటానన్నారు. అన్ని పట్నం యెల్లి నువ్వు దీస్కరా. మేం అక్కడ పన్జేత్తాం, ఇక్కడ నువ్వు సున పొలాన్ని సూత్తువ్వుండు." సంతోషంగా సెప్పుతూ, వూపిరి గూడా సరిగ్గా పీల్చలేక పోతాండు రాములు.

లచ్చినర్సయ్య కండ్లల్ల నుంచి నాలుగైదు సుక్కలు భూమ్మీద బడినయ్.

అదేవేళ ఆకాశం ఉరుములు మెరుపులతో పట్టరిల్లుతూ దీవిస్తుంది! ★



'మీరు లావు తగ్గడానికి యీ మాత్తర్లు మింగనక్కర్లేదు! ఈ సీసాలో వున్న మాత్తర్లన్నీ రోజూ మూడుపూటలా యిలా కింద పారబోసి... ఒక్కొక్కటీ యిలా మళ్లీ లెఖ్కపెడుతూ సీసా కెత్తాలి! అంతే!!'



మందరపు లలిత

## 2

రెండు రోజులు కాదు, నాలుగు రోజులు గడిచినా ఇంకా జానకమ్మ లేచి తిరగలేకపోతున్నది. సుధాకర్ కదిలేజాడ కనబడలేదు. అమ్మాయిలు అతనికి కావలసినవన్నీ అందించలేక అలసిపోతున్నారు.

నిమిషానికో సిగరెట్టు, టిప్‌టాప్‌గా డ్రెస్సు! అబ్బాయి వరసిపే అమ్మాయిలకు నచ్చలేదు.

"రెండు రోజులుండి వెడతానన్నాడు కదా? రెండు రోజులు గడచినా అబ్బాయి రైలెక్కే జాడ కనబడలేదే? ఇంకా ఉండాలనుకుంటే ఊళ్ళో ఎన్ని హోటళ్ళు లేవు? ఇదేం హోటలనుకున్నాడా? సత్రం అనుకున్నాడా? అర్ధరాత్రిపూట పెద్ద ఆఫీసరులా బూట్లు టకటకలాడిస్తూ వస్తాడు! అందరి నిద్దలూ పాడు!" అంది గీత మండుతున్న కళ్ళు నులుపుకుంటూ.

"మరే! అర్ధరాత్రిపూట రావటం 'ఐయామ్ సారీ' అనటమూనూ! అబ్బాయిగారి వరస ఏం బాగుండలేదు!" అంది చిత్ర వేస్తున్న బొమ్మను మధ్యలో ఆపి.

అయిదుగురమ్మాయిలు అలా కలిసి కూర్చుని మాట్లాడుకోవటమంటే రామయ్యగారి కుటుంబ చరిత్రలో అసాధారణ విషయం. అలా జరిగిందంటే అయిదుగురమ్మాయిల్నీ ఆకర్షించిన ముఖ్యమైన విషయం ఒకటి ఉన్నదన్నమాటే! అలాంటి సమయాల్లో గీత పాడుకునేగది వాళ్ళందరికీని ఆప్యాయంగా ఆహ్వానిస్తుంది.

ఈ రోజుకూడా అమ్మాయిలంతా ఆ గదిలోనే సమావేశమయ్యారు. ఉష పరికిణీ లేసొకటి శ్రద్ధగా అల్లుతున్నది. చిత్ర డ్రాయింగు పేపరును బోర్డుకు గుచ్చి పెన్సిలుతో సీనరీ ఒకటి వేస్తున్నది. మిగతావాళ్ళు ఖాళీగా కూర్చున్నారు. చిత్ర మాటలు వినగానే గీత అందుకున్నది.

"పగటిపూట మాత్రం? అందరి భోజనాలు తొమ్మిదింటికే అయితే ఈ మహానుభావుడు వూరంతా చుట్టిచుట్టి మిట్ట మధ్యాహ్నం ఇల్లు చేరుకుంటాడు......ఎండాకాలం కదా మధ్యాహ్నం కాస్సేపు నిద్రపోదామన్నా వీల్లేకుండా చేస్తున్నాడు! అని విసుక్కుంటూ గీత పట్టె నేలమీద పొగిలి పడింది.

బీరువా ఆనుకుని కూర్చున్న కళ నిట్టూర్చింది.

"నా అవస్థముందు మీ అందరూ పడేపాట్లు ఎంత? అర్ధరాత్రికాదు తెల్లవారి ఝామున వచ్చినా అతను తింటేనేకాని నాన్నగారు ఒప్పుకోరు. అతను వొచ్చే వేళకు నేను నిద్రపోతూ ఉంటే నన్ను కాస్త లేపి 'వడ్డించమ్మా!' అంటూ అబ్బాయిని వెంటబెట్టుకుని వంటింట్లోకి తీసుకొస్తారు. నాన్న గారు!" అన్నది కళ.

వ్రేళ్ళమీదినుంచి జారిపోయిన దారాన్ని తిరిగి వేలిమీదికి వేసుకుంటూ "అందర్లోకి పెద్ద దానివి కదూ అందుకని నువ్వంటే నాన్నగారికి ముద్దు. అందుకని అన్నిటికీ 'కళా! కళా!' అని నిన్నే పట్టిస్తారు!" అంది ఉష కళను చూసి నవ్వుతూ.

కళకు కోపం వచ్చింది.

"ముద్దేలే! మీలా నాకూ కడా మొద్దు నిద్ర పడితే ఏ గొడవా లేకపోను. పిలిచినా, కుదిపినా ఇటునుంచి అటు దొర్లటంకూడా ఉండదు కాని నిద్ర పొడైనట్లు వెధవ అబద్ధాలు!"

"రాత్రిపూట తెలివొచ్చినా పక్కమీదనుంచి లేవవేం! అయితే పొద్దుటిపూట మేంమాత్రం సాయం చేయటంలేదా" అని ఘాటుగా జవాబిచ్చింది గీత.

ప్రక్క గదిలో అతిథికి మంచం అరువిచ్చి చాపమీద నిద్రపోతున్న జానకమ్మ ఈ గొడవకు లేస్తుందేమోనని శారద భయపడింది. పాపం! అసలే వంట్లో బాగుండలేదు. పట్టక పట్టక నిద్ర పడితే ఎవరి గురించో ఎందుకొచ్చిన రాద్ధాంతం?

అంతవరకు మాట్లాడకుండా సంభాషణనంతటినీ వింటున్న శారద చటుక్కున కలగజేసుకుని "కొన్నాళ్ళు ఇబ్బందిపడితే సరిపోతుంది తెండ్రా! ఎల్లకాలం ఇక్కడే ఉండి పోడుగా?" అంది.

కళ కోపంగా చిరాకుపడింది.

ఇది చూడబోతే చిన్నదేకాని మాటలన్నీ పెద్ద పేరక్క మాటలు!.....అంత సరదాగా ఉంటే నువ్వే వడ్డించరాదూ?"

"...అమ్మో! నాకు చేతకాదు......" అంది శారద భయపడుతూ, సిగ్గుపడుతూ.

**అబ్బాయిని సాగనంపే ఉపాయం తోచక** కళ తల పట్టుకున్నది.

''అది సరేగాని అబ్బాయిని సాగనంపే ఉపాయం చెప్పినవారికి.......''

''ఏమిస్తావ్?'' అని రెట్టించింది గీత.

''స్వయంగా వళ్లొంచి నా చేత్తో మంచి టిఫిన్ చేసిపెడతాను!'' అని బ్రతిమాలింది కళ.

''మైగాడ్! మాకెందుకంత శిక్ష?...... భలే మంచి ఐడియా! ఇదే అబ్బాయిమీద ప్రయోగిస్తే?''

''ఏమిటేమిటి?'' అనడిగింది చిత్ర వివరంగా బోధపడక.

''మరేంలేదు! కళ రెండు రోజులపాటు అతిథికి వంటచేసి పెడితేనో?'' అంది గీత.

''అక్కడికి నా వంట ఏం బాగోనట్టు! చిన్నా లేదు, పెద్దా లేదు అస్తమానం నాకు తాటాకులు కడతావ్?'' అంటూ కళ మూతి ముడుచుకుంది.

''పెద్ద దానివంటే అమ్మమీద విరుచుకు పడ్డావుగా? ఇప్పుడు నువ్వే పెద్దదానివైనట్టు మాట్లాడతావేం?'' అని దెబ్బతీసింది గీత.

''నేను చేస్తే ఆ అబ్బాయికి వాంతులు పట్టుకుని మనింట్లో విందు కదలడుగా?''

ఉక్రోషం చూపిస్తూ అంది కళ.

''కవల పిల్లలు ఎంతో అన్యోన్యంగా ఉంటారు! వీళ్లేమిటో ఇంత అన్యాయం?'' అనుకుంది ఉష.

గీత తన ధోరణి మార్చింది.

''నీ వంట బాగుండదని కాదే పిల్లా? వంట బాగా చెయ్యటంమేకాదు పూర్తిగా తగలబెట్టటం కూడా ఒక కళే! అలా పాడుచేయటం ఎవరికోనే వాళ్ళ వెళ్లి పొయ్యి దగ్గర కూర్చుంటే సరి!.. శారదా! నువ్వు ఆ చేసే ఎంతేదో కమ్మగా చెయ్యకపోతే అబ్బాయిని పొమ్మనేట్లు చెయ్యలేవే?''

''ఏమోనే! బాగో, బాగో నాకు నలలా తెలీదు!'' అని సిక్కుచ్చిగా చెప్పింది శారద.

''పోనీలే! ఒకరిని బ్రతిమాలుకోనేదేమిటి? నేనే చేస్తాను.'' అంది కళ బింకంగా.

మర్నాడు కళ పొయ్యి దగ్గరికి వెళ్లటం చూసి జానకమ్మ సంతోషించింది. ''దానికి బుద్ధి కుదరలేకాని అన్ని పనులూ బద్ధకం లేకుండా చేస్తుంది. నా తల్లి!'' అనుకుని మురిసిపోయింది.

వంటంతా ఒకెత్తు, అన్నం వండటం ఒక్కటి ఒకెత్తు....అన్నం కుతకుతలాడుతూ ఉంటే కళ గరిటెతో కలియబెడుతూ మధ్య మధ్యలో అన్నం ఉడికిందో లేదోనని మెతుకుపట్టి చూస్తున్నది. మెత్తగా ఉండకపోతే తీరా మేకుల్లా ఉంటుందేమో ననుకుని బాగా ఉడకనిచ్చి గిన్నె క్రిందకు దించి వార్చింది. కాస్సేపయ్యాక వార్పు ఎత్తి చూస్తే అన్నం నీరు నీరుగా లడ్డులా అతుక్కుని పోయివున్నది. కళ కంగారుపడింది. బొత్తిగా ఇలా ఉంటే ఎలా? అతని మాటెలా ఉన్నా తన మాటేమిటి? తనకు అన్నం పొడి పొడిగా ఉంటేనేగాని సయించదే! అన్నం ముద్ద కాకుండా ఉంటుందని ఒక పళ్లెం తీసుకొచ్చి అందులో వంపింది. అయినా ఆ ఎత్తు ఎంత మాత్రం పనిచేయలేదు. అన్నంలో వెతికినా విడి మెతుకనేది కనబడలేదు. నాన్నగారు బొత్తిగా తిన లేరని కళ మళ్లా కాసిని బియ్యం పోసి వండింది.

**అదికూడా అంతంత మాత్రంగానే కుదిరింది.** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు దిగబడే అబ్బాయి ఆ రోజసలు ఇంట్లోనుంచి కదల్లేదు. పైపెచ్చు ఆదివారం సెలవైనా నాన్నగారు పదింటికే భోజనం పెట్టమని తొందర చేశారు. మరో గంటకు కాని కళ వంట పూర్తికాలేదు. వంట పూర్తయ్యే సరికి కళ నడుం పట్టేసింది. కాని పైకి అంటే అందరికీ అలుసైపోతానని మాట్లాడకుండా ఊరుకున్నది.

ఇద్దరికీ విస్తర్లేసి వడ్డించింది.

రామయ్యగారు మిగతా ఆదరువుల మాట అటుంచి **ముందు అన్నంచూసి అదురుకున్నారు.**


''ఇదేమమ్మా! అన్నం చిమిడినట్లు ఉన్నది!''

కళకు సుధాకర్‌మీద గొంతుకదాకా ఉన్నది.

''ఆయనకి అన్నం ఇలా ఉండకపోతే నచ్చదట!'' అంది కళ తొణకకుండా.

సుధాకర్ చటుక్కున అందుకుని ''మరేనండి అన్నం ఎంత మెత్తబడితే నాకు అంత ఇష్టం!'' అన్నాడు.

ఎంత ఇష్టమో తెలియదు కాని విస్తట్లో అన్నం మాత్రం ఏమాత్రం కదల్లేదు. అలా ఆ విస్తరిని తీసుకెళ్లి వీధిలో పారేస్తున్నప్పుడు కళ మనస



ప్పెందుకో బాధపడింది. ఇంట్లో ఉన్న అందర్లోకి అన్నం ఏమాత్రం చిమిడినా తినలేనిది తనే! అన్నంతేపి చూసేసరికి ఆకలంతా చచ్చిపోయింది. ఏమీ తినక వంట్లో నీరసంగానూ ఉన్నది. శారదను వండిపెట్టమనటానికి నామోషీ వేసింది వళ్లంతా వేడిగా ఉన్నట్టు, జ్వరం వచ్చినట్టు అనిపించింది. మంచంమీదికెళ్లి పడుకుంది. సుధాకర్ విస్తరిముందు అవస్థపడిన దృశ్యం జ్ఞాపకం వచ్చి కళ్లంట వీళ్లు తిరిగాయి.

* * *

"నీళ్లు పెట్టాను పోసుకోండి !" అని పిలిచి వెళ్లింది కళ. సుధాకర్ బాత్‌రూంకు వెళ్లి క్రిందకు వంగి బాల్చీలో చెయ్యి పెట్టాడు. కెవ్వుమంటూ చెయ్యి యివతలకు తీసుకున్నాడు. చెయ్యికాని బాల్చీలో వూడిపడిందేమోనని చూసుకుని ఉన్నదని తెలుసుకున్నాక వూదుకున్నాడు. తనకోసం ప్రత్యేకంగా సలసలా మరగబెట్టి తెచ్చింది కాబోలు కళ! ప్రక్కనే చిన్న చన్నీళ్ల బాల్చీ కూడా ఉన్నది. కాని, ఆ చన్నీళ్లన్నీ దిమ్మరించినా ఆ వేడి చల్లారుతుందా! అని సుధాకర్‌కు అనుమానం వేసింది.

సుధాకర్ తిన్నగా రూంకొచ్చి సిగరెట్టుపెట్టె తీశాడు. పెట్టె ఖాళీగా ఉన్నది. విసుక్కుంటూ దాన్ని విసిరేసి వీధిలో కెళ్లాడు. కిళ్లీకొట్టువాడు గంటసేపు బాతాఖానీ వేసి సిగరెట్టుపెట్టె చేతిలో పెట్టాడు. అది తీసుకుని ఇంటికొచ్చి దాన్ని బల్లమీద పడేసి గబగబా స్నానాలగదికి దారితీశాడు. లేకపోతే ఈసారి జివ్వుమనే మంచినీళ్లను తీసుకొచ్చి వంటిమీద గుమ్మరించగల సమర్థురాలు కళ!

బాత్‌రూంలో బాల్చీ అంతే ఉన్నది కాని అందులో ఒక్కచుక్క నీళ్లు కూడా లేవు! కళ్లు నులుముకుని మరీ చూశాడు. ఇందాకేగా చూశాడు బాల్చీడు నీళ్లు? ఇంతలో 'ఏమైనట్టు' అని ఆశ్చర్యపోతూ గదిలోకి వచ్చి కూలబడ్డాడు. కొత్తగా కొన్న సిగరెట్టు పెట్టెను తెరిచి చూసేసరికి అందులో ఒక్క సిగరెట్టు కూడా లేదు.

# అయిదు రెళ్ళు

సుధాకర్ విస్మయానికి అంతులేదు. పోనీ ఇంట్లో మరొక అబ్బాయి ఉంటే సిగరెట్లకోసం కక్కూర్తిపడ్డాడేమోనని అనుమానించవచ్చు కాని ఇంటినిండా అమ్మాయిలే కదా అని తల పట్టుకున్నాడు. తల కూడా ఖాళీగానే ఉన్నది. ఆలోచనేదీ స్ఫురించలేదు. యథాలాపంగా గుమ్మంకేసి చూసేసరికి కళ అక్కడ నిలబడి ఉన్నది.

"మీ ఇల్లు మయసభా ? .... లేక గానసభా ?" అనడిగాడు సుధాకర్ మధ్యలో సంగీతం వినవచ్చిన దిక్కుకు విస్మయంగా చూపులు పారిస్తూ.

"మాది మయసభా కాదు, గానసభా కాదు— మామూలు అద్దె కొంప !"

"మయసభేమోనని అనుమానం వేసిందిలెండి ! ఇందాక బాత్‌రూంకు వెళ్లి చూస్తే బాల్చీ నిండా నీళ్లున్నట్టే కన్పించాయి. చెయ్యి పెడితే చుర్రుమన్నది కూడా. ఇప్పుడు ఒక్క చుక్క కనబడితే వట్టు !"

"మీ రెంతకీ రాకపోతే చూసి చూసి యిప్పుడే ఉష ఆ నీళ్లు కాస్తా ఖాళీచేసింది !" అంది కళ.

"మరి నా సిగరెట్లు మాటేమిటి ? కొత్తపెట్టె తీసుకొచ్చి బల్లమీద పెట్టాను. ఇప్పుడు పెట్టె పెట్టెలానే ఉన్నది. పెట్లో సిగరెట్లు మాత్రం మటుమాయం !"

"నేనే పారేశాను !" అంది కళ తొణక్కుండా.

"వాట్ ?" అని సుధాకర్ నోరు తెరుచుకుని ఉండిపోయాడు.

"లేకపోతే మీరేమిటి నిమిషానికో పెట్టె వూదేస్తున్నారు. ఇల్లంతా ఒకటే పొగ! ఎవరైనా ఇల్లు కాలిపోతున్నదేమో ననుకుని పరుగెత్తుకు రాగలరు !" అని మందలించింది కళ.

"మరి పెట్టె మాత్రం ఉంచారేం అదీ పారెయ్యలేకపోయారు ?" అని కోపగించుకున్నాడు సుధాకర్.

ఆడవాళ్లకు డబ్బు విలువ ఏం తెలుసు మరి ? ఎంత ఖరీదైన సిగరెట్లు ! వాటిని ఖాతరు చేయకుండా పారెయ్యటానికి మనస్సెలా వప్పిందో ?

"నా జిరాఫీ కోసం ఉంచాను."

సుధాకర్ ఎగిరి గంతేశాడు.

"జిరాఫీ ?? .... జిరాఫీలు సిగరెట్టుపెట్టెలు తింటాయండీ ?"

"ఏమో ! నాకు జాగ్రఫీ రాదు !" అని కళ లోపలికి వెళ్లిపోయింది.

నిప్పుకోడి నిప్పు తింటుంది. జిరాఫీ కాఫీ తాగితే తాగొచ్చు కాని సిగరెట్టుపెట్టె తింటుందా ? ఇంతకీ జిరాఫీని గురించి జాగ్రఫీలో ఉంటుందా, జువాలజీలో ఉంటుందా ?

కళ లోపలికెళ్లి తిరిగొచ్చింది.

"ఇదే నా జిరాఫీ!"

సిగరెట్టు పెట్టెలతో సగం తయారైన బొమ్మ అది.

"ముందే చెప్పారుకాదు ! ఇంతసేపు జిరాఫీ ఏంతింటుందా అని బుర్ర బద్దలు కొట్టుకున్నాను." అన్నాడు సుధాకర్ తేలికగా శ్వాస విడుస్తూ.

"పాపం ! ఎంతపని చేశారు ? ఈ బొమ్మకోసమే లెండి మీ పెట్టె వీధిలోకి గిరవాటెయ్యకుండా ఉంచాను."

సుధాకర్ కాస్సేపు వూరుకుని "నేను సిగరెట్లు కాల్చటం మీ కిష్టంలేదా ?" అనడిగాడు.

"ఊహూ !" అంది కళ తల అడ్డంగా తిప్పుతూ.

"సిగరెట్లు కాల్చకపోతే నా గుండె బద్దలవుతుంది !"

కళ కిలకిలా నవ్వింది.

"మీ వళ్లు గాజుతో చేశారా ఏమిటి ? ఇందాక బుర్ర, ఇప్పుడు గుండె తేలిగ్గా బద్దలు కొట్టుకుంటున్నారు?"

"మీరు కిలకిల లాడుతున్నారే కాని నే నెంత గిలగిలలాడుతున్నానో ఆలోచించారుకాదు.?"

"ఎందుకు ?"

"అదే .... ! నేను సిగరెట్లు మానేస్తే మీ జిరాఫీ కెలా ?" అన్నాడు సుధాకర్ జాలిగా.

"ఆ బెంగ మీకేం వద్దు ! ఇన్నాళ్లు మీ పెట్టెలతోనే చేసుకున్నట్టు !" అంటూ కళ తీక్షణంగా చూసింది.

"నేను తప్ప మరెవ్వరైనా కాల్చొచ్చన్నమాట !"

"నిరభ్యంతరంగా !"

"మరి నేనంటే మీకు .... మీకు .... "


పొడుగ్గా, నాజూగ్గా, పచ్చని పసిమితో మిసమిసలాడుతున్న కళ ! చక్కని కోలముఖంలో చాడేడేసి కాటుకకళ్లు, సంపెంగిలాంటి నాసిక, లక్కపిడతలాంటి చిన్న నోరు, ముత్యాలకోవలాంటి పలువరుస కొనదేరిన గడ్డం, నిడివైన నల్లని కేశాలు ! అందమైన ఆకారానికి అపురూపమైన సింగారం !

కళా ? అందమైన కలా ?

మాటలు ఆగిపోవటంతో ఇంగాకనుంచి సాగుతున్న సంగీతం మరీ గట్టిగా వినిపిస్తున్నది.

"ఇందాక మా యిల్లు గానసభా అని అడిగారుగా? ఇలా రండి !" అని కళ గుమ్మంముందు నుంచి కదిలింది.

గానసభ గురించి మర్చిపోయి గంటసేపయింది. ఆడవాళ్లు చిత్రమైన వాళ్లు ! మనస్సువిప్పి



మాట్లాడరు ! మనస్సు విప్పి మాట్లాడనీయరు ! అనుకుంటూ సుధాకర్ కళ వెంట కాళ్లను నడిపించాడు.

"గీత సంగీత సాధన చేస్తున్నది .... ఇప్పుడేం విన్నారులెండి ? పరీక్షల ముందు మీ రిక్కడకు వచ్చి ఉంటే మరో క్షణంలో పారిపోయే ఉండేవారు. మా ఇరుగు పొరుగువాళ్లు మంచివాళ్లు కాబట్టి దాని పాటను ఓర్పుతో భరించారు !" అంది దారిలో కళ.

గీత తదేకధ్యానంతో పాడుకుంటున్నది. అడుగుల సవ్వడి వినపడటంతో తలెత్తిచూసి పాట ఆపేసింది సిగ్గుపడుతూ.

"ఆపేశారేం ? పాడండి !" అన్నాడు సుధాకర్, పాట విందామని కాదు మాటవరసకు.

"ఏం పాటలెండి ?" అని సిగ్గుపడుతూ, నమ్రతగా జవాబిచ్చింది గీత.

"ఇప్పటికైనా ఒప్పుకున్నావా ?" అన్నట్లు కళ మాట్లాడకుండా మందహాసం చిందించింది.

గీతకు కోపం వచ్చినా సుధాకర్‌ను చూసి తమాయించుకున్నది.

"లోపలికొచ్చి కూర్చోండి !" అని ఆహ్వానించింది, గీత ప్రఫుల్లవదనంతో.

"ఫర్వాలేదు !" అంటూనే సుధాకర్ గది





ఇప్పుడు, సొగసైన కొత్త రూపులో!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

హాయిగా ! ఉల్లాసంగా ! ఆరోగ్యంగా ! వుంటారు లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం. లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది. మిమ్ములను శుభ్రంగా...హాయిగా...ఆరోగ్యంగా, వుంచుతుంది! అంతేగాక, లైఫ్‌బాయ్ పైగల కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం గలది, మీ కోసమే నిర్మించబడింది. లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

L. 47-140 TL




## అయిదు రెళ్ళు

లోపలికెళ్ళి క్రింద పరచిఉన్న చాపమీద చతికిల బడ్డాడు. కళ మరో క్షణం అక్కడ నిలబడలేదు.

"మీకు సంగీతం నచ్చుతుందో, లేదో ? నాన్న గారు సినిమా పాటలు పాడుకోనియ్యరు. అందుకని నేర్చుకోలేదు." అంది గీత.

"సంగీతానికి వంక లెన్నగలవాడిని కానులెండి !" అని అభయమిచ్చాడు సుధాకర్.

గీత బేగడ కృతి 'అనుదినమును' పాడింది. పాట పూర్తయ్యాక "బాగుంది !" అని మెచ్చుకోకపోతే గీత నొచ్చుకుంటుందేమో అనుకున్నాడు సుధాకర్. తీరా "బాగున్నది" అని మెచ్చుకుంటే మరోపాట వినాల్సివస్తుందేమోనని భయం వేసింది. ఏమనాలో తోచక సతమత మవుతూండగా ఆకస్మికంగా ఒక ఉపాయం తట్టింది.

"త్యాగరాజు తెలుగువాడు కావటం మన అదృష్టంలెండి !.... ఎంత చక్కని కృతి !" అన్నాడు.

గీత నవ్వింది.

"ఇది త్యాగరాజు కృతి కాదులెండి."

సుధాకర్ నాలుక కరుచుకున్నాడు.

"లేనిపోని బడాయి ఎందుకులెండి కాని సంగీతం గురించి నాకు తెలిసిందల్లా త్యాగరాజు పేరే !" అని దాపరికంలేకుండా తన సంగీతజ్ఞానం గురించి గీతకు పరిచయం చేశాడు.

గీత నవ్వింది.

"బేగడ మీగడలాంటి రాగం .... నాకు చాలా ఇష్టం .... మొన్న సంగీతం పోటీలో నేను ఈ కృతే పాడాను. జడ్జీలు అన్యాయం చేయబట్టి గాని లేకపోతే నాకు మొదటి బహుమతే వచ్చేది. అంటూ గీత గాడ్రెజ్ బీరువాలో నుంచి చిన్న వెండి కప్పు ఇవతలకు తీసి చూపించింది.

"న్యాయమూర్తు లెప్పుడూ అంతేలెండి ! న్యాయాన్ని ఖూనీ చేయకపోతే వాళ్ళు కానికి పనికి రారు." అని సానుభూతి ప్రదర్శించాడు సుధాకర్.

ఉన్నట్టుండి గీత "మీరు ఇంట్లో ఉన్నంత సేపు రేడియో పెట్టుకోరేం ? మేం వినిపోతామనా ?" అని అడిగింది.

"అబ్బే ! అదేంలేదు ! మీ అందరికీ ఇబ్బందిగా ఉంటుందేమోనని ...."

"నాకు రేడియో అంటే చాలా ఇష్టం! నాన్న గారు మా చదువులు పాడవుతాయని రేడియో కొనలేదు."

"నైగాడ్ ! రేడియోకు కరెంటుకు సంబంధం ఉన్నదని తెలుసును కాని రేడియోకు, చదువుకు ముడి ఉన్నదని నాకు ఇప్పటివరకు తెలియదు లెండి .... ! ఇప్పుడు చదువులు పూర్తయ్యాయిగా నిక్షేపంగా కొనుక్కోవచ్చు !"

"ఏం కొంటారో ? ఒకవేళ కొన్నా సినిమా పాటలు పెట్టుకోనియ్యరు !"

ఆయన బైటి కెళ్ళినప్పుడు సినిమా పాటలు, ఆయన ఇంట్లో ఉన్నంతసేపూ 'సరిగమ' లు శ్రద్ధగా వినండి. అప్పుడు ఆయన మాట మన్నించి నట్టూ అవుతుంది. ఇటు మీరు సినిమా పాటలు వినటమూ అవుతుంది....."

గీత బుగ్గలు లొత్తు పడేట్టు నవ్వింది.

"మంచి సలహా ఇచ్చారులెండి! అది యిప్పుడే ఎందుకు అమలు చేయకూడదు? నాన్నగారు ఇంట్లో లేరుగా, మీరు ట్యూను చేయకూడదూ?"

సుధాకర్ హడావిడిగా ట్రాన్సిస్టర్ తీసుకొచ్చి సిలోన్ ట్యూను చేశాడు. లత తీయని కంఠం హాయిగా వినిపించింది. గీత మహదానందం పొందింది. సుధాకర్‌కు గీతమీద జాలేసింది.

"నేను వూరి కెళ్లేంతవరకు ఇది మీ దగ్గరే ఉంచుకోండి. నా దగ్గర ఉన్నా ఒకటే, లేకపోయినా ఒకటే! మీరైతే సరదాగా పెట్టుకునైనా వింటారు" అని ట్రాన్సిస్టర్ గీత చేతిలో పెట్టాడు.


"నిజంగా?! థాంక్స్! మీరెంత మంచివారండీ!" అంటూ గీత కృతజ్ఞతా సూచకంగా చూసింది సుధాకర్‌వైపు.

## 3

జానకమ్మ బీరువాలో నుండి బట్టలు లాగి చూస్తూ, "ఉషి! ఆకుపచ్చ జాకెట్టు గుడ్డ ఉండాలి ఏదే?" అనడిగింది.

"అదింకా బీరువాలో ఎక్కడున్నదే అమ్మా? కత్తిరించి పోగులు పెట్టిందిగా?" అంది చిత్ర ఎక్కడినించో గదిలోకి వస్తూ.

"నేనేం పాడు చెయ్యలేదులే జాకెట్టు వించక్కా కుదిరింది! సాయంత్రం వేసుకుంటాను ... నువ్వే చూద్దువుగాని ....!" అని జవాబు చెప్పింది ఉష.


ఇంట్లో సర్ఫ్‌తో ఉతుక్కోండి. ఆ తేడా గమనించండి! అమిత తెల్లగాను, అతి శుభ్రంగాను, అతి సులభంగాను ఉతుక్కోవచ్చు! ఇదంతా సర్ఫ్ యొక్క ఉతికే అధిక శక్తివల్లనే. మీ బట్టలన్నిటినీ ఉతుకుటకు సర్ఫ్ వాడండి...షర్టులు, చీరలు, పిల్లల బట్టలు, ప్రతీదీ.

# సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును

SU. 43-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

## మంచి పుస్తకాలు

అద్భుత హాస్యకథలు: బ్రహ్మాండంగా నవ్వించే కొన్నివందల చిన్నకథలున్నగొప్పపుస్తకం వెల రూ 3-50
చేతిపనులు: పరిమళాలు, విలాస వస్తువులు వివిధ మందులు, ఎన్నోరకాలు, సులభంగాచేసే మార్గాలు రూ 3-50
జీవిత రహస్యాలు: మీ దాంపత్యసుఖ జీవితానికి వెంటనే తెలుసుకోదగ్గ అనేక కామసూత్రాలు రూ 3-50
అమ్మక రహస్యాలు: వ్యాపారంద్వారా మంచి లాభాలతో ధనసంపాదనకు అనేక కొత్తదారులు రూ 6-00
పోష్టు ఖర్చులుచితం క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే మీకు కావలిసినవి వి.పి పోష్టులో పంపబడును.

దేశసేవ ప్రచురణాలు, ఏలూరు. ఆంధ్ర

## డాక్టర్ వృత్తి చేయండి



విరామకాలంలో ఇంటిలో పోస్టల్ ట్యూషన్‌ద్వారా హోమియోపతి చదివి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి.

ప్రాస్పెక్టస్ ఉచితం. వెంటనే వ్రాయండి:

**Indian Homoeopathic College,**
(APW), JULLUNDUR CITY



**ఉత్తమ చికిత్స**

ఏకారణముల చేతనైనా నరముల బలహీనత చెందినచో వెంటనే 15 నయాపైసల స్టాంపుతో మమ్ములను సంప్రదించండి:

డా. ఎ. పూర్ణచంద్రరావు,
N.D.F.N.F-U. (Ceylon)
సెక్సుస్పెషలిస్టు, నాగేశ్వరరావు పంతులురోడ్, పూర్ణాపిక్చర్సువద్ద, గాంధినగరం, విజయవాడ 3

పండిత
డి. గోపాలాచార్యులవారి

## జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

# అయిదు రెళ్ళు

"ట్రైలరు కుట్టితెస్తే ఎన్ని వంకలైనా పెడుతుంది కాని ఇది కుట్టుకుంటే జాకెట్టు పట్టినా, పట్టకపోయినా దీనికి చక్కగా కుదిరినట్టుగానే కనబడుతుంది!" అని నవ్వింది గీత గుమ్మంముందు నిలబడి.

"వద్దని చెప్పినా వినదమ్మా! ఇంట్లో జాకెట్టు గుడ్డ తెచ్చిపెడితే దాన్ని కత్తిరించి పాడుచేసేదాక పూరుకోదు!" అని కళ ఫిర్యాదు చేసింది గీత వెనకాలే వస్తూ.

"ఆకుపచ్చ గుడ్డ అమ్మకోసం తెస్తే నువ్వు కుట్టేసుకున్నావే ఉషా?" అని అడిగింది ఆశ్చర్యపోతూ, శారద వంటింట్లో చేసుకుంటున్న పని మధ్యలో ఆపి.

"ఏం కుట్టుకుంటే తప్పా? అమ్మకు కావాలంటే ఇంకొటి కొంటే సరిపోతుంది! దాని కేమిటో రాద్ధాంతం!" అంటూ తల విసురుగా తిప్పింది ఉష.

"పోనీకాని తల్లీ! సాయంత్రం పేరంటానికి వెళ్లాలికదే! వాళ్లకి జాకెట్టు గుడ్డ పెట్టకపోతే ఎలా? నాన్నగారు బజారు కెళ్తున్నట్టున్నారు.... నువ్వుకూడా ఆయనతో కలిసి వెళ్లి అట్టే ఖరీదులేని గుడ్డేదైనా తీసుకురా!" అని జానకమ్మ చెప్పింది.

రామయ్యగారిని కాస్సేపు ఉండమని ఉష ముస్తాబు చేసుకుని వచ్చింది.

ఉదయం పదిగంటలవేళ. ఆదివారం. ఏవో అక్కడక్కడా కొద్ది కొట్లు తెరచి ఉన్నాయి. ఉష రామయ్యగారితో సహా ఓ కొట్లో చొరబడి గుడ్డలు సెలెక్టు చేస్తున్నది.

పొట్టీ పొడుగుకాని ఎత్తు, చామనచాయ, సన్నని నాజూకైన విగ్రహం, చంద్రబింబంలాంటి చక్కని ముఖం, చెవులకు బెంగాలీ రింగులు .....

ఉషా? విషా?

"హల్లో ఉషారాణి"

ఉష ఇటు తిరిగింది. రామయ్యగారు కొరకొర చూస్తూ "ఎవడే వాడు?" అని ప్రశ్నించటం, ఇంతట్లో ఆ అబ్బాయి దగ్గరకు రావటం జరిగింది.

ఉష మాటలకు తడుముకోలేదు.

"ఈయన సాముద్రికం భలే చెప్తారు నాన్నా మా క్లాసుమేటు శకుంతల లేదూ? వాళ్ల అన్నయ్య ప్రభాకర్"

రామయ్యగారి కోపం చరచరా క్రిందికి దిగిపోయింది.

"అలాగా అదృష్టవశాత్తు ఈరోజు మిమ్మల్ని కలిసాను. చాలా సంతోషం! మీరు శ్రమ అనుకోక మాయింటకోమాటొచ్చి మా అందరి చేతులు చూడాలి ...."

ప్రభాకర్ సిగ్గుపడుతూ "ఛత్! నాకేం చేత కాదండీ!" అన్నాడు.

"ఆయన అలాగే అంటారు నాన్నా! ఆయన మాటలేం నమ్మకండి! ఆయన ఫస్టుగా చూస్తారు. .... ఆయన చెప్పేదేదీ పొల్లుపోదు .... !"

"మీరు నామాట కాదనకూడదు! ఈ ఆదివారం తప్పక మా యింటికి రావాలి."

"......"

"నాన్నగారు ప్రాధేయపడుతుంటే మీరు కిమ్మనకుండా పూరుకుంటారేం? అవుననండి!" అంది ఉష మందలిస్తున్నట్టు.

"అలాగే! వస్తానండి!"

ప్రభాకర్ చేతులు జోడించి సెలవు తీసుకున్నాడు.

రామయ్యగారు ప్రభాకర్‌ను కొట్టు ఇవతలి వరకూ వచ్చి ఆప్యాయంగా దిగబెట్టారు. ఉష నచ్చిన జాకెట్టు గుడ్డ ఒకటితీసుకున్నది. బిల్లు చెల్లించి రామయ్యగారు, ఉష ఇవతల కొచ్చారు.

సాయంత్రం ఉష ఆకుపచ్చ నైలాన్ చీర కట్టుకుని, దానిమీద తాను కుట్టిన ఆకుపచ్చ జాకెట్టు వేసుకున్నది. ఆ ఆకుపచ్చ గుడ్డకోసం అక్కయ్యలు, చెల్లెళ్లు ఎంత గొడవ చేశారు? ఇంట్లో ఉత్తి గుడ్డ ఉంటే తనకు తోచదు. తీరా కత్తిరించాక ట్రైలరుకిస్తే బాగుండేదని ఎంతో అనుకున్నది. ఏదోలా జాకెట్టు ఆకారం తేవటానికి నానా తంటాలు పడింది. జాకెట్టు మెడ దగ్గర ఎర్రగుడ్డ అతికేసి నిప్పమ్మ మెడ తయారుచేసింది.

ఆ జాకెట్టుకేసి కన్నార్పకుండా చూసింది కళ.

"ఎంత ఫేషనుగా ఉందో! నాకైతే ఒకటీ కుట్టిపెట్టవు కాని నువ్వయితే అన్నీ ఫేషనుగా కుట్టుకుంటావ్!" అని మూతి ముడుచుకుంది.

"ఇందాకేగా మీరంతా కలిసి చింపి పోగులు పెడతానన్నారు?"

"అవునుమరి! నాకోసమని కుట్టిన జాకెట్టు నాకూ నీకూ కూడా పట్టకుండా పెట్టితే మూల్గుతున్నదిగా?" అని అక్కను తిర్చుకున్నది చిత్ర.

"అదుగో, తగవు లాడుకుంటున్నారూ? ఉషా! జాకెట్టుగుడ్డ తెస్తున్నావా? మర్చిపోయావా?" అంటూ జానకమ్మ ముస్తాబై వీధి వరండాలోకి వచ్చింది.

ఉష తల్లిని తీసుకుని టీ. నగర్‌లోని శకుంతల ఇంటికెళ్లింది. శకుంతల చిట్టి చెల్లెలు వసంతకు పుట్టినరోజు. ప్రభాకర్‌కు ఇద్దరు చెల్లెళ్ళు— శకుంతల, వసంత. శకుంతల పుట్టిన పదిహేనేళ్లకు మళ్లా వసంత పుట్టింది. జానకమ్మకు, శకుంతల తల్లికి అంతకుమునుపే పరిచయముంది. ప్రభాకర్ నాన్నగారు పలుకుబడిలేని ఓ ప్లీడర్. బి. ఎల్. పాసైననాడే ఆయన అందంగా ఒక బోర్డు వ్రాయించుకుని దాన్ని ఇంటిముందు తగిలించాడు. ఇన్నాళ్ల ప్రాక్టీసులో ఆ బోర్డు కోసం ఖర్చుపెట్టిన మొత్తమైనా రాబట్టుకోగల్గారో, లేదో అనుమానమే. ప్లీడరీ వృత్తి లాభసాటిది కాదని ఆయన గ్రహించుకున్నారు. అందుకే అబ్బాయి డాక్టరు కావాలని పట్టుదలగా చదివిస్తున్నారు. నయాపైసా సాధించలేకపోయినా ఆయనకు డబ్బుకేం కొదవలేదు. పెద్దలు బుద్ధిమంతులు కాబట్టి ఆయన తెలివితేటల్ని అట్టే నమ్ముకోక కావల్సినంత ఆస్తి వదిలిపెట్టి వెళ్లారు.

శకుంతల తల్లి పేరంటాళ్లకు పసుపు, కుంకుమ, తాంబూలాలు అందిస్తూ హడావిడిగా తిరుగుతున్నది. జానకమ్మ, ఉష రాగానే ఆప్యాయంగా ఆహ్వానించి కూర్చోబెట్టింది. శకుంతల వూళ్లో లేదు. ప్రభాకర్ ఇంట్లో లేడు. జానకమ్మ, శకుంతల తల్లి మాటల సందడిలో మునిగిపోయారు. ఉష మెల్లిగా లేచి పానగల్ పార్కుకు దారితీసింది. ప్రభాకర్ సిమెంటు బెంచీమీద కాళ్లు పైకెత్తి కూర్చుని రేడియో వింటున్నాడు. ఉషను చూడ

గానే ప్రభాకర్ కాళ్ళు క్రిందకు దింపి సరిగా కూర్చున్నాడు.

"నాన్నగారు ఆదివారం మిమ్మల్ని రమ్మనమని మరీ మరీ చెప్పమన్నారు ...." అంటూ ఉష ప్రభాకరుకు కాస్త దూరంలో బెంచీ శుభ్రం చేసుకుని కూర్చున్నది.

"ఎందుకు ?"

"అయ్యో రామా ! మర్చిపోయారా ? నాన్నగారి చెయ్యి చూడ్డానికి ...."

"ఆయన చేతికేం వచ్చింది ? కొంపతీసి పడి పోలేదుకదా ?" అన్నాడు ప్రభాకర్ ఆశ్చర్యపోతూ.

"ఆయన చెయ్యి విరగనూ లేదు. మీరు వైద్యం చెయ్యనూ అక్కర్లేదు .... మీరేం బెంగపెట్టు కోకండి—అది చూసి మీరు ముందు జరగబోయే వన్నీ చెప్పాలి."

"నాకు చేతులు చూడ్డం రాదు, మొహాలు చూడ్డం మటుకే వచ్చు. అదీ మీ నాన్నగారి మొహం మటుకు కాదు—"

ఉష నవ్వింది.

"పోనీయండి కాని ఆదివారం మాత్రం మీరు రాకతప్పదు. ఆయన మీకోసం కలవరిస్తున్నా రనుకోండి ! మీరు పెద్ద సాముద్రికులైపోయారు ఆయన దృష్టిలో ! ...."

"ఆడవాళ్ళు అబద్ధం ఆడితే గోడ కట్టినట్టు ఉంటుందని ఇందుకే అన్నారు..........! నాకు సాముద్రికం వచ్చుని ఎంత వచ్చి అబద్ధం ఆడారు ?"

ఉష నవ్వుతూ ఉంటే చెవులకున్న రింగులు తళుక్కు తళుక్కుమంటూ ఊగులాడాయి.

"కాకపోతే మీరు ఉష్షారాణి అంటూ ఖుషీగా పిలిస్తే నాన్నగారు మిమ్మల్ని ఖూనీ చేయకుండా వూరుకుంటారనుకున్నావా ?"

ప్రభాకర్ హడలుకున్నాడు.

"మైగాడ్ ! ఖూనీ ? మీ నాన్నగారు కత్తులు కూడా వెంట పెట్టుకుని తిరుగుతారా ?"

"ఖూనీ అంటే ఖూనీకాదులెండి. మిమ్మల్ని అమాంతం మింగి పారేసేవారు...... మా నాన్న గారికంత కోపం !"

"అందుకే ఆయన ఎదుటపడాలంటే నాకు అదురు !"

"ఇంకా అదురెందుకు ? ఇప్పుడాయన మిమ్మల్ని కలుసుకోవాలని ఆదుర్దాగా ఉంటే.... ఇంతకీ ఆదివారంనాడు మీరు వస్తారా, రారా ?"

"రాను !" అని ఖండితంగా చెప్పాడు ప్రభాకర్.

"రానంటే వదిలిపెడతాననుకోకండి !" అంది ఉష బుంగమూతి పెడుతూ.

"సాముద్రికం చూస్తానని ఎందుకు చెప్పారు ? జాతకం చూస్తానని చెప్పకపోయారు ? ఆయన చక్రం తీసుకొచ్చి పడేస్తే ఏ జ్యోతిష్కుడికో పదో, పరకో ఇచ్చి జాతకం రాయించుకొచ్చేవాడిని. చెయ్యి చూడ్డం అంటే అలా ఎలా వీలవుతుంది ? మీ నాన్నగారి చెయ్యిపట్టుకుని నాడి ఎలా ఉన్నదో చూడమంటే చూస్తాను కాని జోస్యం చెప్ప మంటే నా తరంకాదు నన్నెందుకు తిప్పలు పెడతారు ?"

ప్రభాకర్ తల పట్టుకోవటం చూసి ఉష జాలిపడింది.

"నాన్నగారికి జాతకాల గురించి – కొంచెం తెలుసు. మీకు కావ్యంటే లక్ష ప్రశ్నలతో మిమ్మల్ని ముంచెత్తుతారు...... సాముద్రికం నాన్నగారికి బొత్తిగా తెలియదు. మీరు ఘులభంగా తప్పించుకోవాలని ఈ ఎత్తువేస్తే తిప్పలంటారేం ?"

"మరి ఆదివారం మీ ఇంటికొచ్చి మీ నాన్నగారి చేతిని ఒక మాటు పట్టుకుని చూడమంటావా ?"

"వూరికే పట్టుకుని మీ దారిని మీరు పోవాలనుకుంటే మాత్రం ఆయన వూరుకోరు. మీకో మొట్టికాయిచ్చి కూర్చోపెడతారు ఫలితం చెప్పేదాకా—"

ప్రభాకర్ ఉష పాదాలమీద పడినంత పని చేశాడు.

"శరణు! శరణు ! నిన్న మీ నాన్నగారు మింగే య్యకుండా ప్రాణాలు రక్షించారు. ఆదివారం నాడు మొట్టికాయ పెట్టకుండా ఏ ఉపాయమన్నా ఆలోచిద్దురూ ?"

"తిన్నగా లైబ్రరీకెళ్ళి కీరో పుస్తకం తీసుకుని ఈ కొసనుంచి ఆ కొసవరకు బట్టీ పెట్టండి !"

"బట్టీ ?" అని తల పట్టుకున్నాడు ప్రభాకర్.

"మరి అదే మార్గం. ఈ రోజు సోమవారం ఆదివారంవరకు కీరో పుస్తకాన్ని వదలకండి....."

ప్రభాకర్ మాట్లాడకుండా ఉషకేసి చూస్తూ కూర్చున్నాడు. ప్రభాకర్ కళ్ళు హఠాత్తుగా ఉష జాకెట్టుమీద వ్రాలాయి. ఆకుపచ్చ, ఎరుపు రంగుల కలయిక తమాషాగా అనిపించింది.

"మీరు వేసుకున్నది టెక్నికలర్ బ్లౌజా ?" అంటూ ప్రభాకర్ ముందుకు వంగాడు.

"మీరు మరీనండి ! గుడ్డ కత్తిరించేటప్పుడు మర్చిపోయి మెడ వెనకా, ముందు ఒకేలా కత్తి రించేశాను........"

"అయితే ఏం.......?"

"ముందు మెడ పెద్దదిగా, వెనక మెడ చిన్నదిగా కత్తిరించుకో వద్దటండీ ?"

"అలాగే ఉంచుకోలేకపోయారు ? ముందూ, వెనకా లేకపోతే మరీ మంచిది. ఎటు కావాలంటే అటే తొడుక్కోవచ్చు—"

ఉష కిలకిలా నవ్వింది.

"మీ సలహా మీ దగ్గరే ఉంచుకోండి.....! మెడ పాడైపోయిందని చాలా కంగారుపడ్డాను... ఇంట్లో ఎర్రగుడ్డ ఒకటి ఉంటే దాన్ని అతుకేసి మిష్టర్నమ్మ మెడ తయారుచేశాను. అక్కయ్యా అందరికీ చాలా నచ్చిందికూడా......"


"తెలివి లేడి ఫేషను !"


"కీరో సంగతి మర్చిపోకండి....అమ్మ చూస్తూ ఉంటుంది." అంటూ ఉష లేచింది.

ఉష వెళ్ళేసరికి జానకమ్మ నిజంగానే ఉష రాకకోసం ఎదురుతెన్నులు చూస్తూ నించున్నది.

"ఎక్కడికెళ్ళావే ? నీ కోసం గంటనుంచి చూస్తున్నాను." అన్నది జానకమ్మ.

"ఇక్కడికే లేవే... మా స్నేహితురాలు కనిపించి, రమ్మంటే అలా పార్కులో కాస్సేపు కూర్చుని వచ్చాను...." అంటూ ఉష తడుంతల తల్లితో చెప్పేసి జానకమ్మతోపాటు బస్సు స్టాపుకు బయల్దేరింది. (సశేషం)





# దయ్యాన్ని కన్న దయ్యం

పి.జి. రామారావు

అతని అసలు పేరు ఏమిటో నాకు తెలియదు. కాని అంతా అతన్ని నిశాచర మహంతి అంటారు. విచిత్రమైన మనిషి.

ఒరిస్సాలోని ఆ చిన్న గ్రామానికి నేనొచ్చి అయి దారు నెలలయి ఉంటుంది. చిన్న పూరవడం వలన సుమారుగా అందరితోనూ నాకు పరిచయం ఉంది. నిశాచర మహంతితో నా పరిచయం చాలా చిత్రంగా జరిగింది.

ఒక రోజు రాత్రి పది గంటలకు క్లబ్బునించి వస్తున్నాను. మా ఇల్లు పూరికి కొంచెం దూరంగా స్మశానానికి అవతల ఉంది. స్మశానం సమీపించే టప్పటికి ఒక సమాధి వెనుక నుంచి తెల్లని ఆకార మొకటి లేచి నావైపు నడువ సాగింది. నాకు దయ్యాలు భూతాలు, అంటే నమ్మకం లేదు. అందుకనే స్మశానానికి సమీపంగా ఉందన్న సంకోచం లేకుండా ఆ ఇల్లు తీసుకొన్నాను. ఆ ఆకారాన్ని పరికించి చూశాను. ఆపాదమస్తకం తెల్లగా ఒక ముసుగులా ఉంది. మసక వెన్నెల్లో ఆ వింత ఆకారాన్ని చూస్తే వళ్ళు గగుర్పొడిచింది. అయితే దయ్యాలంటే నాకు నమ్మకం లేదు అన్న సంగతి జ్ఞాపకం రా డంతో మళ్ళీ ధైర్యం కలిగింది. అక్కడే నుంచు పరిశీలించసాగాను. ఆ వింత ఆకారం ఇంకా దగ్గరకు వచ్చింది. 'ఎవరు నువ్వు ?' అన్నాను బిగ్గరగా ఆ ఆకారం బాగా దగ్గరగా వచ్చింది. 'ఎవరయ్యా నువ్వు ? మాట్లాడవేం ?' అని గద్దించాను ఆకారం ఆగిపోయింది. కాని మాట్లాడలేదు.

"నువ్వు చూస్తే దొంగలాగున్నావు. పలుగురు పోలీసులు బీటు తిరుగుతున్నారు. ఈ ఈల పూరి నంటే వచ్చేస్తారు," అన్నాను ఏ ఈలా లే నా జేబులో చేయి పెడుతూ.

ఆ ఆకారం నెత్తిమీది ముసుగు గబుక్కున తీసేస్తూ, "నేను మహంతినండీ, లఘుశంకకు అలా వెళ్లాను." అన్నది.

"మరి మాట్లాడరేం ? నేను గనక సరిపోయింది చిన్న పిల్లలు, ఆడవాళ్ళు అయితే దుడుసుకుంటారు" అని మందలించి ముందుకు సాగిపోయాను.

ఆ విధంగా అయింది మా పరిచయం. మర్నాడు క్లబ్బులో ఈ ప్రస్తావన తెచ్చేటప్పటికి మిత్రులు చెప్పారు, అతనావిధంగా రాత్రులు దయ్యంలా నటించి పజల్ని భయపెడుతుంటాడని, ఆ తర్వాత ఇదే సంగతి చాలా మంది నోట విన్నాను.

ఈ మహంతి ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నాడు? అని దీర్ఘంగా ఆలోచించాను. ఇదేమైనా మానసిక దౌర్బల్యమా ? లేక బాల్యంలోని కొంటెతనమా యున్ను ఇంకా వీడలేదా ? ఏదైనా చాలా వింతైన మనః ప్రవృత్తి ఇతరుల్ని భయపెట్టి వినోదిస్తాడన్న మాట ఈయన. ఒక విధమైన 'సాడిజం' అనుకుంటాను. పరుల్ని బాధించి వినోదించడం. అయితే భయపెట్టడానికి ఇతర వేషాలు ఏవీ వేయక దయ్యం వేషం ఎందుకు వేస్తాడీయన ? ఈ సంగతి ఊళ్ళో అందరికీ తెలిసినా ఎందుకు మానరు ? ఈ ప్రశ్నలకి సమాధానం దొరకలేదు నాకు.

*     *     *

కొన్నాళ్ళు గడిచాక ఒక నాడు క్లబ్బులో మిశ్రా నా దగ్గరకు వచ్చి చెవిలో "మీతో చిన్న పనుంది. ఇలా వస్తారా." అన్నాడు. ఇద్దరం ఒక మూలకు పోయి టీ ఆర్డరిచ్చి సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాము. మిశ్రా మంచి చలాకీ అయిన యువకుడు. బి. ఎల్. ప్యాసయి కొత్తగా ప్రాక్టీసు పెట్టాడు. ఏం చెబుతాడో అని ఎదురు చూస్తున్నాను. రెండు సిగరెట్లు పూర్తి చేశాడు అయినా ఇంకా ఏదో ఆలోచిస్తూనే ఉన్నాడు. ఏదో అడుగుదామని మొహమాటపడుతున్నట్లుగా ఉంది అతని వాలకం చివరికి నేనే కదిపాను. "మిస్టర్ మిశ్రా, ఏమిటి తటపటాయిస్తున్నారు ? ఏమైనా పైకం తొందరగా అవసరమైందా ? లేక ఏదైనా ఇరుకున పడ్డారా ? చెప్పండి. నా చేతనైన సాయం చేస్తాను" సాధ్యమైనంత ఉదారమైన గొంతుతో అన్నాను.

"అబ్బే, నాకే ఇబ్బందీ, అవసరమూ లేదండి. ఇక్కడ చాలా నిరుత్సాహంగా, డల్‌గా ఉంది గదా. అందుచేత చిన్న తమాషా ఒకటి చేద్దామని ఉంది. దానికి మీ సహకారం ఉంటే బావుంటుందని ఆలోచిస్తున్నాను." అన్నాడు.

ఒక్కసారి లేచి కుర్చీ క్రింద కప్పగంతులేనా, టపాకాయలేనా పెట్టాడేమో చూద్దామనిపించింది. కాని అలా చేస్తే బాగుండదని ధైర్యం నటిస్తూ గంభీరంగా 'చెప్పండి', అన్నాను.

సిగరెట్ పొగ రింగు రింగులుగా వదులుతూ ఆ రింగుల కేసి తీక్షణంగా మాయల మరాఠీ మంత్ర దర్పణంలోకి చూసినట్లుగా చూస్తూ అన్నాడు మిశ్రా, "ఆ నిశాచర మహంతి ఉన్నాడు, చూశారూ. వాడికి మంచి పాఠం చెప్పాలి మనం. ఇంకెప్పుడూ వాడు దయ్యం వేషం వేసుకుని స్మశానం చుట్టుప్రక్కల కనపడకుండా చేసెయ్యాలి."

"బాగానే ఉంది. కాని ఏలా ?" అన్నాను.

ఇంకా అలాగే రింగులుగా పొగవదలుతూ మంత్ర దర్పణంలో ఇంకా నిశాచర మహంతి అక్కడే ఉన్నట్లుగా చూస్తూ, "వాడు చేస్తున్న తమాషాయే మనం కూడా చెయ్యాలి." అన్నాడు.

నాకు సరిగ్గా అర్థం కాలేదు. "అంటే వాడిలాగే మనం కూడా దయ్యాల్లా నటిస్తూ అందర్నీ భయపెట్టాలా ?" అన్నాను.

ఈ మాటు సిగరెట్ క్రింద పారేసి జోడుతో రాస్తూ "అందర్నీ కాదండీ. వాడినే భయపెట్టాలి. ఈ దెబ్బతో వాడి ఆట కట్టాలి." అన్నాడు మిశ్రా కసిగా.

నాకూ కాస్త సరదా కలిగింది. అందులో నాకు వ్యక్తిగతంగా నిశాచర మహంతి మీద కొంచెం పగ ఉంది. ఒక రోజు నన్నే భయపెడదామని ప్రయత్నించాడు. అతని ధైర్యమేపాటిదో చూడాలి అన్న కౌతుకం కూడా కలిగింది. ఆ నాటి రాత్రి, ఆపాదమస్తకమూ తెల్లని ముసుగుతో కదులుతున్న ఆకారము జ్ఞాపకం వచ్చింది కుర్చీలోంచి ఒక్క గంతులో లేచి, "మైడియర్ మిశ్రా, మీ ఆలోచన అద్భుతంగా ఉంది. నా దగ్గర ఒక దోమ తెర ఉంది. మీరు ఒకటి తీసుకురండి. ఈ నాలుగు రోజులు పోయాక అమావాస్య నాడు మన పథకం అమలు జరుపుదాం." అన్నాను.

మిశ్రా బ్రహ్మానందపడి రసగుల్లా, సింగడా, టీ ఆర్డరిచ్చాడు.

అమావాస్య నాడు రాత్రి తొమ్మిది గంటలకు మా ఇంటి దగ్గర కలుసుకోవాలని నిశ్చయించాము. ఆ రాత్రి మిశ్రా పడక కూడా మా ఇంట్లోనే ఏర్పాటు చేశాం.

*     *     *

అనుకున్నట్లుగా అమావాస్యనాడు రాత్రి తొమ్మిదిన్నర గంటలకు దోమ తెర, కొన్ని దుస్తులు పెట్టిన సంచితో మిశ్రా మా ఇంటికి వచ్చాడు. దక్షిణం వైపు కిటికీ దగ్గర నిలబడితే మహంతి ఇంటి పెరటి గుమ్మం స్పష్టంగా కనిపిస్తుంది. సాధారణంగా పెరటి గుమ్మమే వాడతాడు నిశాచర మహంతి

ఇద్దరమూ ఒళ్ళంతా కళ్ళు చేసికొని సిగరెట్ మీద సిగరెట్ కాల్చేస్తూ కిటికీ దగ్గర కుర్చీలో కూర్చున్నాము.

అర్థరాత్రి. . . . పన్నెండు దాటింది.

దగ్గరలోనే నక్కలు బృందగానం చేస్తున్నాయి. మా పెరట్లో కరివేప చెట్టుమీద గుడ్లగూబ ఒకటి రెండుసార్లు అరచి, ఎగిరిపోయినట్లుంది. . ఇక అరపు వినపడలేదు.

నక్షత్రాలు భయం భయంగా చూస్తున్నాయి.

దూరంగా రోడ్డు కవతలగా వెదురు పొదల సమీపంలో తెల్లటి ఆకారం ఒకటి కదిలింది.

"హరి, వీడి ఇల్లు బంగారం గానూ, మన కళ్ళలో దుమ్ముకొట్టి అప్పుడే ఎంత దూరం వెళ్ళాడూ !" అంటూ లేచాడు మిశ్రా.

చీకట్లో. . . ఆ వెదురు పొదల దగ్గర. . . వీడికి భయం లేదు కాబోలు. అక్కడ పెద్దపెద్ద పాము పుట్టలున్నాయి. వాటిలో పెద్ద తాచుపాములున్నాయంటారు." అంటూ నేనూ లేచాను.

గబగబా దోమతెర ముసుగుల్లో దూరి బయల్దేరాం.

చల్లగా, హాయిగా వీస్తోంది గాలి. రోడ్డు ప్రక్క ఈత చెట్లు తలలూపుతూ పాటపాడుతున్నాయి. అక్కడా అక్కడా పెద్దపెద్ద చెట్లు తలలు విరబోసికొని కూర్చున్న పిశాచాల్లాగ ఉన్నాయి. మహంతి ఇంటికి దక్షిణం వైపున రావి చెట్టు మీద గుడ్ల గూబలు కీచులాడుకుంటున్నాయి. దూరంగా ఏదో పిట్ట త్రీ, త్రీ, త్రీ అని ముమ్మారు అరచింది. కరడు గట్టిన చీకటి. నక్షత్రాలు కళ్ళు చించుకుని చూస్తున్నాయి. అలవాటయిన మా కళ్ళకి రోడ్డు, పరుగుడు చెట్లు, మొగలి పొదలు, రావి చెట్టు, దూరంగా కదలుతున్న తెల్లని ఆకారం అన్నీ కనిపిస్తున్నాయి.


నక్క ఒకటి వికృతంగా అరచింది.


ఆ ఆకారం మా వైపే నడుస్తున్నట్లుంది. "మహంతి మన దగ్గరికే వస్తున్నాడు. [illegible] రానెళ్ళి పోతాడు." అన్నాడు నా చెవిలో మిశ్రా.

మిశ్రావైపు పరీక్షగా చూశాను. పైన నల్లగా చీకటి ముసుగు. తర్వాత తెల్లగా దోమతెర ముసుగు దయ్యంలాగే ఉన్నాడు. మా వేషాలు బాగానే ఉన్నాయి. దయ్యాలంటూ ఉంటే అవి ఇలాగే ఉండాలి అనిపించేటట్లున్నాము మేము.

ఆ తెల్లటి ఆకారం రోడ్డుప్రక్క మా వైపు నడుస్తున్నది. రోడ్డుకి రెండు వైపులా ద్వారపాలకుల్లా నిలబడ్డాం మేము. మహంతి దగ్గరకు రాగానే చేతులు చాపి బెదిరించాలని, అతడు భయపడక పోతే పట్టుకుని అతడు కప్పుకున్న దుప్పటితోనే రోడ్డు ప్రక్క సంగీత వృక్షానికి కట్టెయ్యాలనీ నిశ్చయించుకొన్నాము.

ఆ తెల్లటి ఆకారం బాగా సమీపానికి వచ్చింది మమ్మల్ని చూసి ఒక్కక్షణం ఆగింది. మేము దయ్యాల లాగ చేతులు వూపుతూ ముందుకు ఒ





## ఆనందమైన ఆటసమయం – వుడ్‌వార్డ్స్ వల్లనే

కడుపునొప్పి, పుల్లదనం, కడుపు ఉబ్బరం, పళ్లుచేయునపుడు కలిగే జబ్బులకు, వాడేది

వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్

**తెలివైన తల్లులు 100 ఏళ్ల నుంచి వాడుచున్నారు.**




Aiyars ATC-486-TEL


# దడుసుకొన్న దయ్యం

అడుగు వేశాం. "బాబోయ్, దయ్యాలు" అంటూ కీచుగా అరచి వచ్చిన దారినే వెనక్కు పరుగెత్తింది ఆకారం. మహంతి గొంతులా లేదనిపించింది ఆ కీచు కంఠం. అయినా మేము వెంట పడ్డాము. ఆ ఆకారం లేడిలాగా, గాలిలాగా పరుగెత్తింది. ఒక్క అర నిముషం అలా పరుగెత్తి ఉంటుందేమో. అదయినా భూమిమీద అడుగు మోపినట్లే లేదు. గాలిలో ఎగురుతున్నట్లే ఉంది.

ఇంతలో ఇంకా గొప్పవింత జరిగింది. ఆ ఆకారం రోడ్డుకు కొద్ది గజాల దూరంలో ఉన్న చింతచెట్టు మీది కెగిరి అదృశ్యమై పోయింది.

మా ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. వెనక్కు తిరిగి వెర్రిగా, పేళ్లలాగా, గాలిలాగా, వళ్లు తెలియకుండా పరుగెత్తసాగాము. మా దోమతెర ముసుగులు కాళ్ల కడ్డు పడ్డాయి. పరిగెడుతూనే అవి తీసి పారేశాము. ఒక్క దూకులో మహంతి ఇంటి దగ్గర పడ్డాము. మహంతి ఇంటికి అవతల మా ఇల్లు. మాకు నిజంగా చాలా భయం కలిగింది. మహంతి ఇంట్లో దూరుదామనిపించింది. కిటికీలోంచి బెడ్ లైట్ కనిపిస్తుంది. మహంతి ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. అతన్ని చూడగానే కాస్త ధైర్యం కలిగింది. హాయిగా నిద్రపోతున్నవాడిని లేపాలనిపించలేదు.

మా ఇల్లు చేరుకున్నాం. ఆంజనేయ దండకం జపిస్తూ నే నొక మూల, ఒరియాలో గొణుక్కుంటూ మిశ్రో ఒక మూల కూర్చుని తెల్లవార్లూ జాగారం చేశాము.

మాకు కనిపించింది నిజంగా దయ్యమా, లేక ఆదొక భ్రమా ? భ్రమ అయితే ఇద్దరికీ ఒకేసారి ఒకేరకంగా ఎలా కనిపిస్తుంది ? ఆ ఆకారం సుమారు పదిహేను నిముషాలపాటు నడచి మాదగ్గరకు రావడం, మమ్మల్నిచూసి బెదరిపోయి, గావుకేక పెట్టి, గాలిలో ఎగిరిపోతూ పరుగెత్తడం, చివరకు చింతచెట్టుమీదికెగిరి మాయమవడం, అంతా కళ్లకు కట్టినట్లుగావుంది. దయ్యాలనుచూసి మనుష్యులు భయపడడం విన్నానుగాని, మనుష్యుల్ని చూసి దయ్యాలు దడుసుకోవడం ఎప్పుడూ వినలేదు. ఇప్పుడు ప్రత్యక్షంగా చూశాము. మమ్మల్ని చూసి దయ్యాలనుకొని ఆ దయ్యం బెదరి పోయిందన్నమాట. అయితే దయ్యాలకు కూడా దయ్యాలంటే భయమా ? మనిషిగా ఉన్నప్పుడు దయ్యాలంటే ఉన్న విపరీతమైన భయం ప్రాణం పోయిన తర్వాత కూడా ఆ ఆత్మను వదలలేదన్న మాట.

*   *   *

మర్నాడు ప్రొద్దుట పాలు తెచ్చిన దామోదర దాను చంకలో ఉన్నాయి మా దోమతెరలు. "ఎవరివో బాబూ, దోమ తెరలు. రోడ్డు మీద చింత చెట్టు దగ్గర పారేసుకున్నారు." అన్నాడు. అవి మావని చెప్పే ధైర్యం లేక పోయింది.

సుమారు ముప్పయి రూపాయిలు ఖరీదుచేసే వాటిని, ఆ మలేరియా ప్రాంతంలో ఎంతో అవసరమైన మా దోమ తెరలను అతడు తీసుకుపోతుంటే వెర్రి మొహాలతో చూస్తూ ఉండి పోయాము.

మర్నాడే పూళ్లో ఇంకో ఇల్లు చూసుకుని ఇల్లు మార్చాను నేను. ★

# చీకటి

12 వ పేజీ తరువాయి

కూడా వచ్చేస్తున్నార్రా !! వచ్చి పోయింది. ఆగాక విడతారు కదూ ? — అబ్బే — వద్దు. వద్దు. అది మళ్లీ పెళ్లి చేసుకుంటుంది.'' అంటూ ఏడుస్తూ నవ్వడం ప్రారంభించాడు.

ఆ నవ్వు, నవ్వు ఆయనతో అట్లాగేవుండి పోయింది. ఒకటి రెండు వారాలు పోయింతర్వాత కూతురు పోయిందన్న తెలివిలోంచి బయట పడ్డ తర్వాత, ఇట్లా భార్య పోయిన సంగతి, చెప్తే పెద్దగా నవ్వేస్తూ.

'' ఓరి — పిచ్చివాళ్లల్లారా — అది పోవడ మేమిట్రా ! బ్రతికే వుం టేను.'' అంటూ తన మంచం ప్రక్కనే మరో మంచం వేయించి, ఆ మంచం మీద తెల్లటి దుప్పటి పర్చి, దుప్పటి మీద తను తెప్పించిన మల్లెపూలు చల్లి, '' లక్ష్మి ! నీకు నిద్ర పట్టడం లేదు కదు ? — పాట పాడనా, ఊహూ, నేను కాదు, నువ్వే పాడు. — పోనీలే, నువ్వెందుకు గానీ, నేనె నీకు, భారతం, భాగవతం, రామాయణం, చదివి - వినిపిస్తాను. ఏం ? '' అంటూ ఆ అర్థరాత్రి పూట భారతం ముందేసుకుని, అందులో పద్యాలు చదువుతూ కూచునేవాడు. ఈ కార్యక్రమానికి ఏరోజూ కూడా భిన్నం వుండేది కాదు. శివశాస్త్రికి ఈ వ్యవహారమంతా చచ్చిన చావుగా వుండేది. అటు కొడుగ్గా తన ధర్మం, ఇటు తన గౌరవం పోతోందే అన్న బాధ, తనలో తను ఆ అగ్నిని దాచుకోలేక బాధపడేవాడు. ఎప్పటికప్పుడు '' ఈ పరిస్థితిలోంచి, నాకేదన్నా విముక్తి వుందం టావా ? '' అని అడిగేవాడు.

నేనేం చెప్పను ?

కర్మ చేతిలో నేనొక కీలు బొమ్మను. చీకట్లో దారి తెలీక తారట్లాడే వాడిని.

'' చీకటి తర్వాత తప్పకుండా వెలుగు వస్తుంది బ్రదర్. బాధ పడకు. ఇంతకూ మీ నాన్నగారికి జబ్బేమిటంటావ్ ? ''

'' నీ అంతట నువ్వే చూద్దువు గాని, నే చెప్పడం దేనికి ? '' అన్న భావన మాత్రం అతని కళ్లల్లో ద్యోతకమైంది.

ఇద్దరం కలిసి ఎక్కడో అశోకనగర్ అవతల వున్న అమీనాపేటలోని అతని ఇంటికి వెళ్లేసరికి బాగా చీకటి పడింది. గ్రామంతా ఎలక్ట్రిక్ దీపాలున్నా, అతని ఇంటి ఛాయలకు మాత్రం ఇంకా మునిసిపాలిటీవారి దీపకాంతి ప్రసరించడం లేదు. శివశాస్త్రి ఇంట్లో ఇంకా లాంతర్లే వాడుతున్నారు. మేం వెళ్లేసరికి శివశాస్త్రి నాన్నగారు, వాకిట్లో అరుగు మీద చుట్టూతా నాలుగు లాంతర్లు పెట్టుకు కూచున్నాడు. వెళ్లి, నమస్కరించి పెట్టి '' ఇదేమిటండీ ? — నాలుగు లాంతర్లెందుకూ ? '' అని అడిగాను. ఆయన నవ్వాడు. — మనిషిలాగా — తెలివిగలవాడిలాగా — నన్ను అవహేళన చేస్తున్నట్టుగా

'' నాలుగెందుకంటారా ? ఒకటికి నాలుగుండటం మంచిది కాదటండీ ? ఒకటి ఆరిపోతే రెండోది రెండోది ఆరిపోతే మూడోది ........ ''

ఆయన ధోరణిని ఆపుతూ, '' బాగున్నను. మంచిదే.'' అన్నాను.

ఆయన వున్నట్టుండి లోపలికి పరుగెత్తుకు వెళ్లాడు. ఇంట్లో వున్న శివశాస్త్రి భార్యమీద కేకలు వేయడం ప్రారంభించాడు.

'' ఒక్కో గదిలో నాలుగేసి లాంతర్లు వుంచమని చిలక్కి చెప్పినట్లు చెప్తాతే వినవేం ? — వెలుగెందుకు వుండాలని ? — చీకట్లో పైనుంచి పాములు రాల్తాయి. గదిలో మూల మూల పాములున్నాయి. పై కప్పులో పాములున్నాయి. భూమి క్రింద పాములున్నాయి. మనుషులమన మల్లో పాములున్నాయి. గ్రహించవేం ఎంత చెప్పినా. కాలు మెదిపితే పాము, కన్ను కదిపితే పాము అడుగు వేస్తే పాము కూచుంటే పాము, నుంచుంటే పాము, ఎట్లా చచ్చేది ఇంట్లో . ''

ఆ ఇల్లాలు అతి మెల్లగా ఆయనకేదో సమాధానం చెప్పింది. ఆయన దాంతో ధాటి కొంచెం తగ్గించి మళ్లీ వరండాలోకి వచ్చాడు. ఆయన అరుపులు మూలాన వెలిగించిన దీపాల్తో ఇల్లంతా పట్ట పగల్లా అయిపోయింది. మూల మూల వెతికి, చీకటి వున్న చోటల్లా క్రొవ్వొత్తి దీపాల్తో బుడ్డి దీపాన్నో పెట్టించాడు. ఇంట్లో వత్తులయిపోతే, అప్పటి కప్పుడు మంకుపట్టు పట్టి, మరీ బజార్నుంచి తెప్పించాడు. మరిన్ని క్రొవ్వొత్తులు!

ఆయన ధోరణికి ఆయనను వదిలి, నేన్ను బయటకు వస్తుంటే, శివశాస్త్రి నా రెండు చేతులూ పట్టుకుని, '' నాకేదో భయంగా వుంది, వదిలి పెట్టి వెళ్లకురా.'' అని బ్రతిమాలాడాడు.

'' భయపడకురా ! కూతురు పోయింది, భార్యా పోయింది, ఆయన మనసుని చీకటి మయం చేశాయి. ఎంత వీలయితే అంత చీకటికి దూరంగా పోదామని ఆయన ప్రయత్నం చేస్తున్నాడు అంతే. మరేం భయ పడకు. ఆయనలో భయానికీ, భావనకూ, బ్రతుకునకూ, సఖ్యత కుదరలేదు.' అని చెప్పి బయటకు వచ్చేశాను.

మర్నాడు ప్రొద్దున్నే శివశాస్త్రి ఇంటిదగ్గర్నుంచి కబురు వచ్చింది. వెళ్లి చూద్దును గదా, శివశాస్త్రి నాన్నగారు చచ్చిపడి వున్నారు, మనిషి అంతా ఒకానొక వికృత స్థితిలో. నాకేమీ అర్థం కాక శివశాస్త్రి వైపు చూశాను. '' ఆయన పాము కరచి చనిపోయారు.'' అన్నాడు. నేను ఉలిక్కిపడ్డాను.

ఎలాగ ?


నన్ను మాట్లాడనీయలేదు శాస్త్రి. '' రాత్రి ఉన్నట్టుండి పెద్ద పెట్టున గాలిదుమారానికి దీపాలన్నీ ఆరిపోయాయి. కటిక చీకటి. కన్ను పొడుచుకున్నా కన్పించని గాఢాంధకారం. నా భార్య దీపం వెలిగించటానికని వంటింట్లోకి వెళ్లింది. నాన్న భయం, భయం, పాములు, పాములు అంటూ వీధిలోకి పరుగెత్తాడు. నేను దీపంతోవెళ్లి చూద్దును గదా, ఆయన నురగలు కక్కుతూ గుమ్మందగ్గర కప్పలా పడి ఉన్నారు.''

నేను మాట్లాడలేదు. నా మాటకు దారి అనిపిస్తున్నది. శివశాస్త్రి నాన్నలో చీకటి భయమూ మరణ భయమూ, కలిసి పోయి, చివరకు, ఈ రీతిగా మార్పు పొందాయి. మరి అతన్నిఅను క్షణం ఆశ్రయించి బ్రతుకుతున్న శివశాస్త్రి ఏమవుతాడూ ?

నా కండ్లలోని ప్రశ్నను గమనించినట్లున్నాడు. ''ఇప్పుడు నేను విముక్తుణ్ని. బానిసను.'' అన్నాడు ఆ మాటకు నాకు వ్యాఖ్యానం కావాలి. అదే అడిగాను


'' అన్నా ! ఇది వరకు బ్రతుకు చీకటిలో ఏముందో తెలీక భయ పడ్డాను. ఇప్పుడు ఏముందో తెలిసి భయపడుతున్నాను. ఒక భయం నుంచి విముక్తుణ్ని. మరొక భయానికి బానిసను.''

నేను మాట్లాడలేదు. శివశాస్త్రికి జీవితం కొన్ని పాఠాలు నేర్పింది. చీకటి తర్వాత వచ్చే వెలుగును ఇంకా అతడు చూడక పోయినా, చీకటి చిరికల్లో వున్న కాంతే అతనికి ధైర్యాన్నిస్తుంది. అది చాలు నాకు. అందుచేత నేనిహ అక్కడవుండ వలసిన అవసరం లేక, ఇంటి దగ్గర పిల్లలుఎదురు చూస్తూంటారని చెప్పి, ఇవతలకు వచ్చేశాను. ★



నాగేటి మొండి కేసింది... కాస్త సాయంపడ్తారని మిమ్మల్ని ...

# చైతన్య సాక్షాత్కారం




వేణుగోపాల్ సెకండరీగ్రేడ్ ప్యాసై ఉద్యోగార్థం అప్లికేషన్ జిల్లాపరిషత్‌కి వేశాడు. అదృష్టవశాత్తు త్వరలోనే ఫలాన పంచాయతీ సమితి ఆఫీసుకు రావలసినదని ఉత్తరువు వచ్చింది. హుటాహుటి బయల్దేరాడు. వెళ్లడం క్రొత్త స్థలం జాగ్రత్తగా వెళ్లవలసినదని తండ్రి సుబ్బయ్య హితాన్ని సావకాశంగా విని, అమ్మతో వస్తానని చెప్పి బయల్దేరాడు.

మదనపల్లి వదలి తంబళ్లపల్లికి తొమ్మిది గంటలకి చేరింది బస్సు. ఇంటర్‌వ్యూలకి రావలసిన వాళ్లు అంతకు క్రితమే హాజరయి ఉన్నారు. పది గంటలు కావడంతో ఇంటర్‌వ్యూ ప్రారంభమయింది. లాంఛనంగా జరిగిన ఆ ఇంటర్‌వ్యూ విశేషాలు లేక పోగా, పెళ్లి వారి నడకలా సాగింది. విసుక్కున్న వాళ్లున్నారు. ఒంటిగంటయినా ఇంకా ఈ తంతు ముగియలేదే ఆకలిగా ఉన్నదంటూ విసుక్కుని ఆక్రోశించిన వాళ్లున్నారు. వేణువంతు సరిగ్గా ఒకటిన్నరకు వచ్చింది. సెలక్షను అభ్యర్థులు ఇద్దరు. ఒకరు సర్టిఫికేటు చూసి సీదో గుర్తించుకుంటే ఏదో వ్యక్తి వేణును ఆపాద మస్తకం చూసి, తన సూక్ష్మనేత్రంతో తేరిపార మళ్లా పరిశీలించి "స్వస్థలం ఏద"ని అడిగాడు ఆంగ్లంలో వేణు బదులిచ్చాడు. "ఇక వెళ్లొచ్చు" అని అభ్యర్థులు ఏకాంగీకారం చెప్పడంతో వేణుకు కొంత కోపం వచ్చింది. ఇంత మాత్రానికి తన ఎనభై మైళ్ల ప్రయాణం వృథా అని అనుకోక పోయినా కొంత బాధ పడ్డది మాత్రం వాస్తవం. ఏది ఏమైనా తనకుద్యోగం రావాలి. తనుద్యోగం చెయ్యాలి.

ఇంటర్వ్యూ జరిగిన వారం రోజులకు ఉద్యోగం ఫలాన 'పల్లె'లో వేశామంటూ ఆర్డరందుకున్న వేణు సంతోష పడ్డాడు. తన జీవితంలో ఇదొక ఘట్టం ఆరంభం కాబోతున్నది. చదువుకున్న రోజుల నుండి, ఉద్యోగం చేసి తనొక స్థిరత్వానికి వెడుతున్నాడు. పల్లెపట్టు నవలోకించి, ఉండటానికి ఇల్లు చూసుకోవడానికి తంబళ్లపల్లి సమితి ఆఫీసుకు ఆ మరునాడే వెళ్లాడు.

ఆఫీసులో గుమాస్తాలు పని చేస్తున్నారు. సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు క్యాంపు కెళ్లారని తెలిసింది. సమితి ప్రెసిడెంటు కారు వచ్చి ఆగింది. అందులో నుండి ప్రెసిడెంటు దిగి, లోపలి కొచ్చి, తన సీట్‌కు వెళ్లి హెడ్ క్లార్కును పిలిచి ఏదో అడుగుతున్నాడు.

వేణు 'సి' క్లార్కువద్ద కెళ్లి ఆర్డరు చూపి ఆ పల్లెకు వెళ్లే దారి, అదీ దగ్గరదారి తెలుపాల్సిందని అర్థించాడు. ఆ గుమాస్తా మౌనిలా చేయెత్తి ప్రెసిడెంటువైపు చూపి, తన పనిలో నిమగ్నుడయ్యాడు. వేణు మరింకో గుమాస్తానడిగాడు మెల్లగా. ఆ గుమాస్తా తనకు తెలియదన్నాడు. చిల్లర దేవుళ్లను మ్రొక్కడానికన్నా అసలు దేవుణ్ని చూడడమే నయమనుకుని నేరుగా ప్రెసిడెంటు సమీపించి ఆర్డరు చూపి అడిగాడు.

"అవునోయ్. ఆ పల్లెకు క్రొత్త పాఠశాల పెట్టించాం. న్యూటీచర్‌గా నిన్ను వేయించాం. ఆ పంచాయతీ ప్రెసిడెంటు అడగ్గా వేయించాం. ఆ పల్లె ఆ ప్రాంతంలోనే ఉండాలి. బస్సు దిగి ఆరు మైళ్లు నడవాల్సి ఉంటుంది. తెల్సిందా." అంటూ ఆయన చెప్పాడు.

"ఏ బస్సులో వెళ్లాలండి" వేణుకు ఆ ప్రాం తమే నూతనం కాబట్టి సవివరంగా అడిగి తెల్సు కుందామని అడిగాడు.

సమితి ప్రెసిడెంటు సావధానంగా వివరించి అనంతరం వేణు రోడ్డు కొచ్చాడు.


* * *

బస్సు దిగే సమయానికి మధ్యాహ్నం రెండ గంటలు పైబడ్డది. ముందెన్నడూ చూచి ఎర గని ప్రాంతం దారి తెలియలేదు బస్సు కండక్టర పుణ్యాన దిగి వెళ్లవలసిన చోటు కనుక్కుని నడ సాగేడు. రోడ్డు కాకుండా, కాలిదారి కాకుండ త్రిశంకుస్వర్గంలా ఉన్న ఆ దారంటే నడుస్తూ ఆ పల్లెను గురించి, తను నడుచుకోవలసినది ఆల చిస్తున్నాడు వేణు. ముక్కూ మొగ మెరుగని చోటు అదే గాక పరిచయమైనా లేదు అక్కడ. తనిం వరకు విద్యార్థిగా ఉన్నవాడాయె. ఇపుడు ఉద్యోగ చెయ్యబోతున్నాడు. ఆ ఒక్క భరోసాతోనే తనిం దూరం వచ్చాడు. మాష్టరుగా మారబోతున్నాడ పవిత్రమైన గురువన్న నామాన్ని సార్థక చెయ్యాలి అశయాలకేం ? బోలెడున్నాయి. భా భారత పౌరుల్నిగా తను మార్చబోతున్నాడు లే వయసులో నున్న పిల్లల్ని ఈ మహత్తర యజ్ఞం తన కెదురయ్యే సమస్య లెన్నో ? పరుగులు తీ తన ఉత్సాహానికి ఆటంకాలెన్నో ? తరగని విజ్ఞానా తన విద్యార్థుల కందజేయ బోతున్నాడు. సత్కా నికి ఆటంకాలు రావు. వచ్చినా అవి నిలువవు, అన్న తన ఆత్మ విశ్వాసం.

ఒక చిన్న గుట్ట ఎక్కి దిగాడు. చిట్టడివిలో పిట్టలు అట్టహాసంగా, కోలాహలంతో కూసు న్నాయి. ఒక ముల్లు కాలికి గ్రుచ్చుకుంది. తీసివేశాడ రక్తం పెరుక్కుంది కొద్దిగా. లోతుగా గ్రుచ

# వానలో నవ్వులు!

కుంభ వర్షం కురియనీయండి! మీకు చింతఏల? మీ వద్ద నివియా వున్నది! నివియాలో "యుసిరైట్" అసమాన పదార్థం ఉన్నది. అది రోజూ స్నానమందు, మరియూ ఎండ, గాలి, వానలకు లోనగుటవల్ల కోల్పోయిన మీ చర్మమందలి సహజ చమురులను మరల పూరింపు తుంది. మీ చర్మానికి కావలసిందల్లా నివియా. మీ చర్మమంతటికీ అది కావాలి.






# నివియా వివిధోపయుక్తమైన క్రీమ్

మీ చర్మమును మృదువుగాను, యౌవన పూరితమైన ఆరోగ్యవంతంగాను వుంచుతుంది.

S&N



జె.ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్., పోస్టు బాక్సు నం. 1748, బొంబాయి-1

Aiyars C. 249 TL







# త్రైలోక్య వశ్యాకరం

కొస్తున్నట్టుంది ఆ ముల్లు.

మెల్లగా పడవ పోగించాడు. అదొక పాలెం కనిపించసాగింది చూచాయగా. ఒకతను అరక తోలుతున్నాడు.

వేణును చూపిన వాడల్లా "ఎక్కడికన్నా ఇట్టా ఎడుతున్నావ్ ?" అని పలుకరించాడు.

వేణు బదులిచ్చాడు.

"అహా మేట్టారివా. ఆ పల్లెలో ఇస్కూలు లేదే. అయితే కొత్తగా పెడతారా ? అవున్లే పెసుం టారు. నా మతి మండ పంచాయతీ పెసిడెంటు చెప్పలా. అయిన గాని అదో సూడు. ఇలా గెడితే బారెడు దూరం ఇదో సూడు. ఇలాగెల్లేవు. ఇది పాపోపల్లికి చేర్చేను. ఇటు పడమర. సూటిగా ఎడితే పల్లె ఉంటుంది. కాస్త దూరమేలె."

"వస్తానండి" అంటూ వేణు నడవ సాగేడు.

అరకను వదలి ఆ వ్యక్తి దారికొచ్చి :

"బీడి ఉండదా ?" అని అడిగాడు.

"నేను కాల్చడం లేదు" అన్నాడు వేణు జేబు చూపి.

"పోన్లే పొడి ఉన్నదా ?"

"నేను వెయ్యడంలేదు."

"పీడ వదలె"

"అది సరేగాని పల్లెలో ఎన్ని యిండ్లుంటాయి ?"

"ఆఁ ఏ ముంటయిలే. మహా ఉంటే అరవైకి మించదు."

"మునసబు ఉన్నాడా ?"

"లేకేం మునసబు, కర్ణం ఇద్దరూ ఉన్నారు"

"ఇక వస్తాను" అని బయల్దేరాడు వేణు మళ్ళా.

"తేది ఏం ? ఈ వానలు సూస్తే పడనం టొంది బావుల్లోనేమో నీళ్లు లేవు. ఇట్టాగ ఉంటే వామర్దా కావల్సిందే. వారు వదిలాం. వానపడలా. అవును గాని పంచాంగంలో ఈపారి వరసం ఎంత ఏశారు ?"

పంచాంగంలో వర్షం ఎంత వేశారు ? వేస్తారా అన్న సందేహం కల్గింది. ఇన్ని పదునులు, దుక్కులు అని వేస్తారా ? ఇక్కడ వేణు చిక్కులో పడ్డాడు. పంచాంగం గురించి ప్రాధాన్యంగా పెట్టలేదు. ఏమో ? పంచాంగంలో వర్షం ఇంతని ఉన్న దేమో ? ఇక్కడ తన బెట్టు పోగొట్టుకోకూడదు. ఇంగ్లీషులో తారీఖు సూటిగా చెప్పాడు.

"తెలుగులో తేది ఏమని అడిగితే ఇంగిలీసులో ఏక్ దమ్మనడం సేస్తున్నావు. తెలుగు తేది, నెల ఏంది ?"

తడుముకున్నాడు వేణు తెలుగు నెలలు తెలుసు. కాని ఫలాన మాసం, ఫలాన తారీఖని తెలియదు. ఏం చెప్పడం ?

"తెలుగు తేది తెలియదు" అని ఒప్పేసుకున్నాడు.

"అదేంది బాబూ. నేను నమ్మను. ఇంత సదువు సదివి తేది తెలియదంటే నమ్మను. అది పోన్లే కొత్త సంవచ్చరం కదా ? వరసం ఎట్టాగుంది ? ఎప్పుడు కురస్తది."

తనెలా చెప్పగలడు ? శాస్త్రోక్తంగా ఎప్పుడు వర్షం పడ్తుందో ఏమో ?

"ఏం అలా బెంబేలు పడ్డారు ఇంత మాత్రం తెలీదా ?"

ముళ్లా చెబుతోంది విని నడక సాగించాడు వేణు. — [illegible] ఒక వ్యక్తి

ఆ వ్యక్తి అరక తోలడానికి వెళ్లాడు.

ఆదిలో హంసపాదిలా ఈ పంచాంగం గురించి అడగడంతో వేణు కొంత నలుగుడు పడ్డది మాత్రం వాస్తవం.

నమ్మకం మానవునికి సోపానికి వడిగట్లు వంటివి. నమ్మకంతో మానవుడు జీవిస్తున్నాడు. సుడి గుండంలో చిక్కుకున్న వ్యక్తి చిన్న ఆకు అవుపించినా దాన్ని పట్టుకుని బ్రతగ్గలనేమో అని ఆశిస్తున్నాడు. రాయి అని త్రోసివేసి నడవ్వచ్చు. రాయికే ఆకారం మార్చి భగవంతుడని పూజించ వచ్చు. నమ్మకంపైన్నే ఆధారపడ్డది ఇది.

బడికెళ్లిన తర్వాత పంచాగాన్ని తెప్పించి దాని ఆనుపానులు తెలుసుకోవటం నయం.

విసిరి వేయబడ్డ వేరుశనగ కాయల్లా, అక్కడక్కడ వీధుల క్రమం లేక పల్లె చూడ్డానికి క్రమశిక్షణ లేని పిల్లవాళ్లలా అవుపించింది. ఒకటో రెండో పెంకుటిళ్లు వ్యత్యాసాన్ని తెలుపుతున్నాయి. ఎగా దిగా చూస్తున్న పల్లెజనాన్ని చూసుకుంటూ మునసబు ఇల్లు అడిగి తెలుసుకుని, ఆ వైపు వెళ్లాడు.

మునసబు తీరిగ్గా కూర్చుని ఉన్నాడు కుర్చీలో. వచ్చిన వేణుని, అతని రాకలోని అంతర్యాన్ని సావకాశంగా తెలుసుకున్నాడు. బడి స్థలాన్ని చూపించ వలసిందిగా వేణు అడిగాడు.

వేణును పిలుచుకుని మునసబు ఒక పూరిపాక లోని కొచ్చాడు.

''ఇదే ఇప్పటి పాఠశాలగా ఉంచుకోండి. నిదానంగా వేరే భవనం కట్టిస్తాం.'' అంటూ తలుపు తెరిచాడు.

చెదలు పట్టిన తలుపు త్రోపుడుకు తట్టుకోలేక మొరాయించి, రక్కసుని గావుకేకలా అరిచి తెరుచుకుంది. ఇద్దర్ని నరాశాయేమో బల్లలు పరుగెత్తాయి, ఎలుకలు దొంతితీశాయి. గోడలు ఖరాబుగా ఉన్నాయి. వేణు పైకప్పు చూశాడు. రామరామ. సూర్య చంద్రులు నిరాటంకంగా రాజ్యం చెయ్యవచ్చు. కిటికీలు లేవు. గుహలో ఉన్నట్టుంది. పాక బయటయినా శుభ్రంగా ఉన్నదా అంటే అదీ లేదు. అంతా పరమఅసహ్యంగా వుంది. ముక్కు మూసుకున్నాడు వేణు. వాసన కొడుతున్నది. నాలుగు అంకణాల పాకది. వేణుకి తల తిరుగ సాగింది.

''ఇక్కడ స్కూలు పెట్టెయ్యండి.''

ఆలోచించాడు వేణు కొద్దిసేపు. ఉత్త చెవికన్నా తాటాకుచెవి మేలు అన్నట్టు ఆ మరు రోజే అడ్మిషను, రిజిష్టరు, అటెండెన్సు రిజిష్టరు టీచర్సు అటెండెన్సు రిజిష్టరు రాసి బడి ప్రారంభించాడు. రెండు రోజులు మునసబు గృహంలో భోజనం చేయించి తిన్నాడు. తనకు భోజనం వేసుకోడానికి ప్రత్యేక గది అడిగి, లేదనిపించుకుని పాఠశాలలోనే ఓ ప్రక్క ఒక అంకణం వరకు జొన్న చొప్ప తెప్పించి అడ్డదిడ్డంగా కట్టి 'స్వయం పాకానికి' రెడీ చేశాడు. పిల్లల సహాయం కొంత తీసుకున్నాడు. మొదట్లో అన్నంలో గంజి ఎక్కువగా ఉండేది, అన్నం ఉడకక పోయినా దించేవాడు, రసం వెయ్యాలని అది పుల్లగా ఉండేటట్లు చేసి ఇది చింతపులుసు అని తిన్నాడు. ఇది చారు కాదు మరేదో అనుకుని తినేవాడు. కాకరకాయలు తెప్పించి పాపం చేసి తాలింపు వేశాడు. వోట్లు వేసుకుంటే వేశాడు. చేతులు కాల్చుకున్నాడు ఒక నాడు గంజిని వంచుతూ. పొయ్యి రగులుకోక పోవడంతో వూదివూది దుండక పోవడంతో కిరసనాయిలంతా వంచి ముట్టించాడు. ఒక రోజు మట్టి పాత్రలో పప్పు ఎనుపుతూ పగలకొట్టి, ఆ రోజు పప్పు చారు లేక, రసంతో తిని ఇదే గత్యంతరం అని సర్దుకున్నాడు.

పాఠాలు చెబుతున్నాడు వేణు పిల్లలకి ఓ రోజు.

''సార్ సార్'' అంటూ ఒకావిడ వచ్చింది.

వెనుదిరిగి చూశాడు. ఒకావిడ వచ్చి బడిలో ప్రవేశించింది.

''రాహుకాలం ఎప్పుడు ? మా అమ్మాయిని అత్తగారింటికి కదిలికి పంపాలి'' అంది.

శుభమా అని ఎస్తే రాహుకాలం తెలియదన డమా ? ఎప్పుడో ఏమో ? తెలుసుకున్నది కాస్త గుటుకుస్వాహా అని మరచాడు. జ్ఞాపకశక్తి నంతా ప్రయోగించి చూసినా ప్రయోజనం లేక పోవడంతో ఒక్కింత సేపు ఆలోచనలో పడ్డాడు.

''ఎప్పుడు సార్ ?''


వేణు చటుకున పిల్లల్ని పిలిచి 'పెద్దబాలశిక్ష ఎవరి వద్దనైనా ఉన్నదా' అని అడిగాడు.

ఓ అబ్బాయి పుస్తకం తెచ్చివ్వడంతో వేణు తన పరువు నిలుపుకో కలిగాడు.

ఆవిడ వెళ్లిపోయాక వేణుకింత పడ్డాడు. రాహుకాలాన్ని తన డైరీలో రాసుకుని ఎదిల పర్చుకున్నాడు ఎందు కయినా మంచిదనుకుని.

మధ్యాహ్నం వంట చేసుకుంటున్న వేణు వద్దకు ఇద్దరు పల్లెవాళ్లు వచ్చారు. వచ్చినవాళ్లని కూర్చోండని చెప్పి వేణు బియ్యంలోని రాళ్లను ఏర సాగేడు.

''పంచాగాలు వచ్చాయయ్యావా ?' అని అడిగాడు




వచ్చాంపా ! పంచాగాలా ? ఏమని చెప్పగలడు ? రాలేదంటే ఏం నామోషో అని అనుకుని.

''వచ్చి ఉంటాయి'' అని అన్నాడు తలెత్తకుండా. అంటే రాకకూడా ఉండొచ్చు అని అర్థం ! !

''సంక్రాంతి పురుషుని లక్షణాలు ఏమిటప్పా ?'' అని అడిగాడు ముళ్లా. ఈ సంక్రాంతి పురుషు డెవడు ? సంక్రాంతి పండుగ జనవరి మాసంలో ఖచ్చితంగా వస్తుంది. ఇది వాస్తవం. సందేహం లేదు. ఈ పండుగకి పురుషుడెవడు ? ఏమొటిది కథా కమామిషు ?

''అదేనప్పా మకర సంక్రాంతి పురుషుని వాహనం, వస్త్ర ధారణం ?'' వేణుకి దిక్కులు తోచ లేదు. ఈ పంచాంగం గురించి తెలియక పోయే పక్షాన ఈ పల్లెలో నివాయించేటట్టు లేదు. ఏం చెయ్యడం ? ముందు వీళ్లని పంపితేచాలు. ఏమని నచ్చచెప్పడం ? పిల్లల్ని క్రమశిక్షణలో ఉంచి, చదువు చెప్పడంకన్న ఎక్కడగుపిస్తే అక్కడ రాహువు కాలం, యమగండకులాలు అడిగి జవాబులు రాబట్టాలనే వీళ్ల ఆతురతకు కోపం వచ్చింది.

''రేపు మదనపల్లి వెడుతున్నాను. పంచాంగాలు వచ్చి ఉంటాయి. తెచ్చి సావకాశంగా చదివి విప్పిస్తాను.'' అని వాళ్లని సర్ది పంపడానికి తల ప్రాణం తోకకి వచ్చింది. ఏవేవో అడిగారు. అన్నిటికీ అవును, కాదని జవాబు చెప్పి సర్ది పంపేడు.

శనివారం మధ్యాహ్నం మదనపల్లి వచ్చి ఓ స్నేహితుని ఇంట్లో తిష్టా వేశాడు వేణు. మిత్రునికి తన అవస్థను వివరించినా అతగాడు నవ్వి, చప్పరించాడు పెదవుల్ని.

''హోహోయ్ బోడి పంచాంగం గురించి కెంగెట్టుకున్నావ్ ఏవో నాల్గు ఇంగ్లీష్ డిగ్రీస్ అన్నేక పోయావా? చచ్చిపోయావా ? నర్లే. ఈ సమీపంలో జ్యోతిషం చెప్పే ఒకతను ఉన్నాడు. బాగా చెబుతాడట. నిన్ను దరిపెట్టి వస్తాను. నేర్చుకోవలసిందంతా నేర్చుకో బై దిబై నేను మాత్రం అక్కడ ఉండను. 'బోర్' కొట్టించేయగలడు.''

అంటూ అప్పుడే బయల్దేరాడు.

వృద్ధాప్యంలో ఉన్నాడు. కండ పుష్టిగా ఉన్నాడు. వేణుని ఆయన సాదరంగా ఆహ్వానించి వేణు పరిస్థితుల్ని ఆకళించుకున్నాడు.

''చూడు బాబూ ఇంగ్లీషులో ఎం. ఎ. అంటాడు. తెలుగు తారీఖు తెలీదు. తెలుగువాడుగా పుట్టి భువి మాతృదేవి పాలనే త్రాగి ఆమెకే ద్రోహం చేస్తున్నాడు.'' అంటూ ఆయన ఇప్పటి తరం వారిని అవహేళన చేస్తూ, తన జ్యోతిష ఫలితాలు ఎంత నిక్కచ్చిగా జరిగేవో తెలిపాడు ఉత్సాహంగా.

పంచాగ శ్రవణఫలం (ఆయుష్యవృద్ధిం, పుత్ర పౌత్రాభి వృద్ధిం సత్యారోగ్యం, పుణ్యాకరం. . . మొదలైనవి) మొదలుపెట్టి వాస్తు పురుషుని లక్షణాలు, అతగాడు నిద్రలేచే సమయాలు, రాహుకాల, గుళిక, యమగండకాలాలు, బల్లి పతన ఫలాలు, పేరునుబట్టి ఆయా నక్షత్రాల ఎన్నికలు, సంవత్సరానికి రాజు, మంత్రి, సేనాపతి, సంవత్సర ఫలితాలు, మకర సంక్రాంతి పురుషుని లక్షణాలు, చంద్ర గ్రహణ సూర్యగ్రహణాలు, ప్రయాణానికి తగిన నక్షత్రాలు, అధిక మాసావతరణ, తారీఖుని బట్టి యోగ, నేత్ర, జీవలక్షణాలు, లగ్నశేష ఫలాఫలాలు, తిథి శకున ఫలాలు, వార శూలలు, గ్రహ బలాబల—




కండ్ల
అందానికి
రక్షణకు

దర్ బార్ కాజల్
కాటుక (రిజిస్టర్డు)

తయారుచేయువారు :—
రాంబీర్ కంపెని, బొంబాయి-4.

## సువాసనలు వెదజల్లే, మీకు సొగసు సమకూర్చే పామాలీవ్ లవెండర్ టాల్క్

మీకు నచ్చే సువాసనలు మీ కోసం తిరిగి సృష్టించ బడ్డాయి ! ప్రపంచ సౌందర్య కేంద్రాలనుంచి. గతంలో సులభంగా దిగుమతి అయ్యే సువాసనల గురించి మీరు ఇక కలలు గంటూ కూర్చో వక్కర్లేదు. ఈ నాడు పామాలీవ్ లవండర్ టాల్క్ తో, దానిలో కలసివ సువాసనలతో మిమ్మల్ని ముంచెత్తుకో గలరు. పామాలీవ్ లవండర్ మీ వళ్ళంతా జల్లుకొని సొగసుగా వుండండి.

పామాలీవ్ లవెండర్ టాల్క్ తో ఎప్పుడూ తాజాగా పరిమళ లావణ్యంగా వుండండి




ఇంకా - లభ్యమయ్యేది పామాలీవ్ టాల్క్ డీలక్స్—17 పరిమళముల సమ్మిళితము


# త్రైలోక్య వశ్యాకరం

ఇత్యాదివి బోలెడు ఆయన సహాయాన స్థూలంగా తెలుసుకోసాగాడు.

శని, ఆదివారాలు రెండురోజులు కష్టంగా కాక పోయినా, పంచాంగం కొని ప్రాథమిక సూత్రాలు అవగాహన చేసుకోసాగేడు వేణు.

సోమవారం బడిపల్లెకు చేరేడు వేణు కొంత ధైర్యాన్ని పుంజుకుని.

రాత్రి వంటచేసి, అన్నం తింటున్న వేణువద్దకు పక్కింటి నరసప్ప వచ్చాడు.

"రేపు రాహుకాల మెప్పుడు. బాని ప్రవ్వారి" అని అడిగాడు.

సోమ, శని, శుక్ర, బుధ, గురు, మంగళాది క్రమాన్ని ఒకటిన్నర గంటలు చేరుస్తూ లెక్క చేసి చెప్పాడు.

ఇంతలో కొంత మంది పంచాంగం క్రొత్తది వచ్చిందననగానే వచ్చారు.

వర్షాలు ఎలా ఉందంటూ పదేపదే అడుగ సాగేరు వేణుని. వీరే ప్రాణాధారం ! అది లేకపోతే పట్టి అన్నీ లేనట్టేకదా !

వేణు పంచాంగం తెరచాడు. "...2 తూములు వర్షం, 3 తూముల గాలి, పంటలు 7 పిసములకు పైగా ఫలితమిచ్చును. దక్షిణదేశం సుఖసంతసముగా ఉండును ..." అని చదువుతూ అర్థాన్ని చెప్పేడు.

మకర సంక్రాంతి పురుషుని ఆకారాన్ని చెప్పేడు.

శ్లో. త్రిశీర్షం ద్వియుఖంచైవ, పంచవక్త్రం, త్రినేత్రకం లంభ
కర్ణం రక్తదంతం లంభ భ్రూదీర్ఘ నాశికం అష్టబాహుర్ద్విపాదంచ
వికృతిం కృష్ణవర్ణకం షష్టి యోజన విస్తీర్ణం శత
యోజన మున్నతం ద్వాదశం వృత్తి ఏవం రూపం సంవి
జ్ఞేయ సంక్రాంతి పురుష లక్షణం.

శ్లోకార్థాన్ని వివరించాడు.

అస్య పురుషస్య మహోదర నామయం— చోరణా మరిష్టం,
బిల్వోదక స్నానం—శుభం, తిలాక్ష తధారణం— తపోధనుః
రిష్టం, అష్టాస్త్రయుధం—యుద్ధం—
ఇవన్నీ ఎక్కువసేపు చదివి వివరించాడు.

సంవత్సర ఫలాలు చెప్పుతంలో వల్ల జనం సంతృప్తి పడ్డారని వాళ్ళ ముఖాలు చూసి తెలుసుకుని వేణు సంతోషించాడు. అడుగడుగున తనకు మింగుడు కడిగా ఉన్న ఈ పంచాంగం పెద్ద పూరట కల్గింది.

తర్వాత ఎవరొచ్చినా, ఎక్కడడిగినా సమయా సందర్భాలననుసరించి తంచన్ గా సందేహాలు లేకుండా తపీమని తెలిసినట్టు చెప్పేవాడు. రోజు రోజుకి ప్రావీణ్యత తెచ్చుకో గలిగాడు. అభ్యాసం కూసువిద్య అయింది.

వేణుకిక ఫర్వాలేదు. ★

## సినిమా వార్తలు

### నాగేశ్వరరావు కార్యక్రమం

మద్రాసునుంచి హైదరాబాదుకు తరలిపోయిన అక్కినేని నాగేశ్వరరావు ప్రస్తుతం నటించనున్న చిత్రాలు మొత్తం తొమ్మిది ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ తొమ్మిది చిత్రాల నిర్మాణం 1964—65 లలో జరుగుతుంది. ఆ తొమ్మిదిలో—వచ్చే జనవరిలో ప్రారంభం కాగల సరికొత్త అన్నపూర్ణావారి చిత్రం, బాబూ మూవీస్‌వారి తదుపరి చిత్రం విశాలనేత్రాలు, ప్రత్యగాత్మ దర్శకత్వం వహించనున్న ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ వారి పౌరాణిక చిత్రం, త్వరలో సెట్స్ మీదకు వెళ్ళనున్న జగపతివారి చిత్రం, బి. ఎ. సుబ్బారావుగారి పౌరాణికం, శంకర్‌రెడ్డి (లవకుశ) గారి రంగుల చిత్రం, వెంకటేశ్వర వారి పౌరాణిక చిత్రం, రవీంద్ర ఆర్టు ప్రొడక్షన్సువారి పౌరాణికం, మరో తెలుగు చిత్రమూ ఉంటాయి.

మద్రాసులో అయినా, అవకాశాన్నిబట్టి, ఒకటో రెండో తమిళ చిత్రంలో కూడా ఆయన నటించవచ్చు.

### శకుంతల

'వర్తమానం' నిర్మాతలు రాజ్యం పిక్చర్సువారు తమ తదుపరి చిత్రం 'శకుంతల' ను శరవేగంతో నిర్మించటానికి భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. మొన్న 23 వ తేదీన భరణీ స్టూడియోలో ఒక పాటను రికార్డు చేశారు. శ్రీ సముద్రాల సీనియర్ రచించిన యీ పాటను పి. సుశీల పాడారు. సంగీత దర్శకత్వం శ్రీ ఘంటసాల.

ఈ రికార్డింగుకు శ్రీయుతులు ఎన్. టి. రామారావు, త్రివిక్రమరావు, లేంగి, సదాశివశర్మ, కొవ రాజు, సముద్రాల (జూ), ప్రభృతులు హాజరయారు.

శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం గారలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి కమలాకర కామేశ్వరరావుగారు దర్శకులు.

ఈ చిత్రం షూటింగు కార్యక్రమం అక్టోబరు 10 నుంచి ప్రారంభం అవుతుందని రాజ్యం పిక్చర్సువారు తెలియచేస్తున్నారు.

### ప్రసాద్ ఆర్టుపిక్చర్సు

ప్రసాద్ ఆర్టు పిక్చర్సువారు తమ తదుపరి చిత్రానికిగాను ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణిగారి ప్రచురితంకాని ఒక కథను తీసికొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, సావిత్రి ప్రధాన పాత్రలు నిర్వహిస్తారు. సంభాషణలు : ముళ్ళపూడి వెంకటరమణ. చిత్రానికి సంబంధించిన మరికొన్ని ఇంకా చేయవలసి ఉన్నవి. డిసెంబరులో షూటింగు కార్యక్రమం ప్రారంభిస్తారు. దర్శకత్వం : ప్రత్యగాత్మ నిర్మాత : శ్రీ ఎ. వి. సుబ్బారావు.

### 'వివాహ బంధం'

భరణీ పిక్చర్సువారు 'పరిణీత బాంధా' బెంగాలీ చిత్రం ఆధారంగా తెలుగులో నిర్మించిన 'వివాహ బంధం' సెన్సార్ అయింది. నిర్మాతలు ఈ చిత్రాన్ని అక్టోబరు రెండవ వారంలో విడుదల చేయుటకు సన్నాహాలు గావిస్తున్నారు.

నాలుగే నాలుగు పాటలుగల ఈ చిత్రానికి శ్రీమతి భానుమతి సంగీత పర్యవేక్షణ ప్రత్యేక ఆకర్షణ. ఎం.బి.శ్రీనివాస్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రంలో ఎన్.టి.రామారావు, భానుమతి, వాసంతి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, హేమలత, సూర్యకాంతం, నాగయ్య, బాలయ్య మున్నగువారు నటించారు. నిర్మాత, దర్శకుడు—రామకృష్ణ.

### పుణ్యభూమి

డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాతలు ఎన్. కళ్యాణరావు అండ్ కంపెనీవారు, ప్రస్తుతం 'పుణ్యభూమి' అనే మరో చిత్రాన్ని నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

కథ రచన : శ్రీ ఎన్.దుర్గారావు, సంభాషణలు, పాటలు : శ్రీ వీటూరి, సంగీతం శ్రీ టి.వి.రాజు.

ఈ చిత్రాన్ని అక్టోబరు ఆఖరులో విజయవాడ జాపే డోర్‌లో ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

### రాజమండ్రి పట్టణంపై డాక్యుమెంటరీ చిత్రం

ఆంధ్రలోని ప్రధానమైన పట్టణాలలో ఒకటైన రాజమండ్రిపై శ్రీ జయలక్ష్మి నాట్యమండలి (రాజమండ్రి) వారు నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రాన్ని ఇటీవలనే విలేఖరులకు చూపారు.


గోదావరినది, వంతెన, పురపాలక సంఘం, గౌతమీ జీవకారుణ్య సంఘం, కుష్ఠు నివారణ కేంద్రము, సారంగధర మెట్ట, చిత్రాంగి మేడ, పేపరు మిల్లు మొదలైన ప్రదేశాలను చూపటం జరిగింది. దీనికితోడు, దేవీచౌక్‌లో జరిగే నవరాత్రి మహోత్సవాలను, వేడుకలను, నృత్య నాటక ప్రదర్శనలనుకూడా దీనిలో జోడించటం మరొక విశేషం. రాజమండ్రిలోని ప్రముఖులు నివసించిన గృహాల్ని, వారి గొప్పతనాన్ని వివరించే ఇతర కట్టడాలనుకూడా ప్రముఖంగా ఇందులో చూపటం జరిగింది. రాజమండ్రికి తగినంతవరకు ఇది సంపూర్ణమనే చెప్పాలి.

పట్టణాలమీద డాక్యుమెంటరీ నిర్మించటమనే అభిప్రాయం మెచ్చదగినదే. కాని ఆంధ్రలో చాలా పట్టణాలు అపరిశుభ్రతకు, అనారోగ్యానికి మారు పేరుగా తయారవుతున్న స్థితిలో ఇలాంటి డాక్యుమెంటరీలు ఆ పట్టణంలో నివాస్తవిక చిత్రాన్ని సమర్పించటంలో, ఎంతవరకు కృతకృత్యమవుతాయో చెప్పటం కష్టం.

ఈ డాక్యుమెంటరీకి సంబంధించినంతవరకు ఛాయాగ్రహణం బాగానే ఉంది. శ్రీ పెండ్యాల శ్రీనివాస్ సంగీతం సముచితమే.

కాని, వ్యాఖ్యానకర్త వ్యాఖ్యానంబాగానేవున్నా, శబ్దం మాత్రం చాలా ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తున్నది. ఈ చిత్రంలో 'ప్రకటనలు' అనిపించేవాటిని తగ్గించినట్లయితే, ఇంకా బాగుండేది.

మొత్తంమీద శ్రీయుతులు గోపి, మహతి, ఆర్.హనుమంతరావు ఈ కృషి విజయవంతంగానే ఉంది. రాజమండ్రి పట్టణపు ప్రాముఖ్యత తెలియనివారికి, ఈ చిత్రంద్వారా కొంత విజ్ఞానం తప్పక కలుగుతుంది. ఇటువంటి చిత్రాలను నిర్మించేవారికి ఈ చిత్రం మార్గదర్శకమవుతుంది. ★



శ్రీ నాగేశ్వరరావుకు మద్రాస్‌లో సౌత్ ఇండియన్ ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు సత్కరించిన సందర్భంలో తీసిన ఫోటో.

# నిర్మాత అసిఫ్‌పై దౌర్జన్యం * * క్రికెట్ ఆటగాడు రాజ్‌కపూర్ * * యూరోప్‌కు ఆర్. కె. నయ్యర్ బృందం పయనం * * తారలూ, నల్లధనం!!

వారం పదిరోజుల క్రితం సినిమా ప్రముఖుల్లో ప్రముఖుడైన ఆసిఫ్ మీద, అతని భార్య మీద దుండగు లెవరో దాడి జరిపిన వార్త హిందీ చిత్రలోకాన్నే ఆశ్చర్యంలో ముంచివేసింది.

ఆసిఫ్‌కు నిర్మాతగా చిత్రలోకంలో మంచి పేరున్నది. ఆయన నిర్మించిన చిత్రాలు చాలా వరకు ప్రజాదరణ పొందాయి. మనిషిగా కూడా స్వతహాగా మంచివాడు. అలాంటి ఆసిఫ్ మీద 'ప్రయోగం' చేయవలసిన అవసరం ఏ దుండగు లకు కలిగిందోనని చాలా మంది ఆశ్చర్య పోతున్నారు.

దుండగులు భారీ ఎత్తున దోచుకోటానికి పథకం వేసిన, ఈ పథకం అంతటి ప్రయోజన కరమైన సత్ఫలితాల నివ్వలేదని, వచ్చిన దుండగులు కొంత నిరాశతో మరలి వెళ్లవలసి వచ్చిందని విశ్వస నీయంగా తెలుస్తున్నది.

ఏ మయితేనేం, ఆసిఫ్‌కు కూడా పెద్ద ప్రమా దమే తప్పింది. చాలా మంది మిత్రులు [illegible] వెళ్లి, ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ప్రస్తుతం శ్రీ ఆసిఫ్ కోలుకొంటు న్నారు.

సుప్రసిద్ధ నటుడు దిలీప్‌కుమార్ సోదరి అఖ్తర్‌ను వివాహమాడిన శ్రీ ఆసిఫ్ వైవాహిక జీవి తంలో శ్రీమతి అఖ్తర్ పెద్ద మార్పును తెచ్చి, ఆయన జీవితానికొక కొత్త ఆకారాన్ని కల్పించింది అన్న సంగతి ఇక్కడ ప్రస్తావించటం అప్రస్తుతం కాదని భావిస్తున్నాను.

## అంగట్లో అన్నీ వున్నాయి!

బొంబాయిలో స్టూడియోలన్నీ ఈ మధ్య బాగా సందడిగా ఉంటున్నాయి. చిత్ర నిర్మాణాలు భారీ ఎత్తున కొనసాగుతున్నాయి. నిర్మాణం పూర్తయిన చిత్రాలు, విడుదల కోసం సన్నాహాలు చేసి కొంటున్నాయి. సినిమా పత్రికల్లో పెద్ద పెద్ద పేజీల నిండా అందమైన ప్రకటనలు వెలువడు తున్నాయి. బోలెడు వార్తలు ప్రచురిత మవుతున్నాయి.

కాని, బొంబాయిలో పోయిన వారం విడుదల అయిన తాజా చిత్రం ఏమున్నది?

## బొంబాయిలో హాలీవుడ్

తరచి తరచి చూస్తే, హాలీవుడ్ నిర్మాతలకు ఇండియామీద, ఇండియాలోని చిత్రాల మీద ఏదో తెలియని మమకారమూ, అనుబంధమూ పెరుగుతున్నట్లున్నాయి. రాబోవు ముగ్గురు హాలీ వుడ్ నిర్మాతలు త్వరలో చిత్ర నిర్మాణం కోసం బొంబాయి రానున్నారనే విశ్వసనీయ వార్తే అందుకు సాక్ష్యం.

ఇండియాలో చిత్రనిర్మాణం చాలా ఆలస్యంగా జరుగుతుందని, ఏ పని జరగాలన్నా 'పర్మిట్లు' తప్పవని హాలీవుడ్ నిర్మాతలు 'పరదాలు' [illegible] స్థితిలో ముగ్గురు [illegible] నిర్మాతలు ఇండియాను వెదుక్కుంటూ రావట మన్నది వింతగానే కనుపించవచ్చు.

'మాయా డిమ్మిస్పెట్' అనే త్రివర్ణ చిత్రాన్ని నిర్మించటానికి కింగ్ బ్రదర్స్ వస్తారు. ఈ చిత్రంలో కూడా చాలా మంది భారతీయ నటులే నటిస్తారని, అందుకు తగిన సన్నాహాలు ప్రారంభ మయ్యాయనీ వార్త. ఒకానొక ప్రధాన మైన పాత్రకు నటుడు ధర్మేంద్రను తీసికొన్నా ఆశ్చర్య పడవలసిన అవసరం లేదు.

చిత్ర నిర్మాణానికి అవసరమయిన సామగ్రిని అమెరికా నుండే తెచ్చుకొనేందుకు గాను అవసర మయిన 'విదేశ మారక ద్రవ్యపు' సౌకర్యాల కోసం వీరు భారత ప్రభుత్వాన్ని సంప్రదిస్తారు. ఫలితాం అది వేచి చూడవలసి ఉన్నది.

## క్రికెట్ కపూర్

రోజంతా [illegible] ఎండ అప్పుడే [illegible]. [illegible] వాతావరణం, [illegible] అందంత [illegible] న్నాయి.

'క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా' ఆవరణలోకి అడుగు పెట్టేసరికి నటుడూ, నిర్మాత అయిన రాజ్‌కపూర్ క్రికెట్ బాట్‌ను అలా, ఇలా ఊపుతూ [illegible]. ఇదొక చిన్న దృశ్యం గోచరించింది.

రాజ్‌కపూర్ సహజంగా చాలా 'బిజీ' మనిషి. ఆ మాటకొస్తే, ప్రతి సినిమా నటుడూ అంతే. [illegible] చిత్రమైన చిత్రలోకం. అలాంటి వారిలో [illegible] రాజ్‌కపూర్‌కు క్రికెట్ ఆటకు [illegible] ఎలా [illegible] అని, ఆశ్చర్యపోయారు. అదే సందేహాన్ని వారితో చెబుతున్నా, ఆయన, "ఏదో కొంత బరువు తగ్గాలని వ్యాయామం చేయాలని, నిత్యజీవితపు [illegible] నుంచి కొన్ని నిమిషాలైనా తప్పుకోవాలని" అన్నారు.

రాజ్‌కపూర్ దృష్ట్యా [illegible] ఈ 'హైడ్రా' కార్యక్రమం కొంత అవసరమే అనిపిస్తుంది. [illegible] ఏం కావాలి! [illegible] కదా!

## మజ్‌బూర్

బొంబాయి శ్రీ [illegible] వారి 'మజ్‌బూర్' చిత్రం ప్రజాభిమానాన్ని బాగా ఆకర్షిస్తూ నడుస్తున్నది. దేశంలోని అన్ని ప్రధానమైన కేంద్రాలలో ప్రదర్శింపబడుతున్న ఈ చిత్రపు కథ ఒక ప్రత్యేకత [illegible].

ఇందులో బిస్వజిత్, [illegible], [illegible]



'మజ్‌బూర్'లో వహీదా, నాజ్.

సివర్, సాజ్, జగదేవ్ ప్రభృతులు నటించారు. శ్రీ నరేంద్ర దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కల్యాణ్ జీ ఆనంద్‌జీలు సంగీతాన్ని సమకూర్చారు.

ఆంధ్రలో విజయదశమి నాటికి విడుదల కాగలదని తెలుస్తున్నది.

## ఆంగ్ల సీమల్లోకి

'ఏ జిందగీ కిత్నీ హసీన్ హై' చిత్రాన్ని నిర్మిస్తున్న ఆర్. కె. నయ్యార్ ఫిలింస్ యూనిట్‌వారు ఈ చిత్రంలోని కొన్ని దృశ్యాలను చిత్రీకరించేందుకు గత శనివారం యూరోప్ వెళ్ళారు. ఈచిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు. ఈ బృందంలో నిర్మాత, దర్శకుడయిన ఆర్. కె. నయ్యర్, కథానాయకుడు జాయ్ ముఖర్జీ, నాయిక సయిరాబాను ఛాయాగ్రాహకుడు కె. హెచ్. కపాడియా ప్రభృతులున్నారు.

యూరోప్‌లో జరిగే షూటింగు కార్యక్రమంలో మూడు పాటల చిత్రీకరణ కూడా జరుగుతుంది. ఫ్రెంచ్, యూరోప్ సాంకేతిక నిపుణులు కూడా ఈ చిత్ర నిర్మాణంలో తోడ్పడ గలరని తెలుస్తున్నది.

పది, పదిహేను రోజుల పాటు షూటింగు జరిపిన అనంతరం అక్టోబరు మొదటి వారంలో ఈ బృందం తిరిగి బొంబాయి చేరుకో గలరు. ఈ చిత్రంలో ఇంకా అశోక్‌కుమార్, మోతీలాల్, సయీదాఖాన్ ప్రభృతులు నటిస్తున్నారు.

## 'జమీన్ కె నీచే!'

ఇటీవల స్థానికంగా కొందరు సినిమా ప్రముఖుల ఇళ్ళపై దాడి జరిపి, నల్లధనాన్ని, బంగారాన్ని ప్రభుత్వ ఆర్థిక శాఖ విభాగం వశపరచుకొన్న సంగతి తెలిసిందే.

తాత్కాలికంగా ఈ సందడి తగ్గిందే కాని. . . మళ్ళీ వీళ్ళంతా ఎప్పుడు మీదొచ్చి పడతారోనన్న భయంతో కొందరు తారల్లో ఇంకా 'డీలక్స్‌రైళ్ళు, 'ఎక్స్‌ప్రెస్ రైళ్ళు' వాయువేగంతో పరుగులు తీస్తూనే ఉన్నాయి.

'ఈ గొడవేదో ఆ నాటితో నే సరి' అని ఒక వర్గం అంటుంటే, మరొకవర్గం 'అప్పుడే ఏముంది. ముందున్నది ముసళ్ల పండుగ' అంటున్నది. మొత్తం మీద ఎవరి భయాలు మాత్రం వాళ్లకున్నాయి.

భయపడ్డవారు జాగ్రత్తలు తీసికోక మానరు. నల్లధనాన్ని భగవంతునికి కూడా తెలియని చోటుకి పంపి ఉంటారని అనటంలో ఆశ్చర్యం లేదు.

పూర్వపు రోజుల్లో మన పెద్దలు, ఇంట్లో ఉన్న నగా, నట్రాను భూమిలో లోతుగా పాతిపెట్టి, ఈ సంగతి రహస్యంగా ఉంచేవారు! నేటి సినిమాతారలు కూడా ఆనాటి పెద్దల అడుగు జాడల్లోనే అడుగువేస్తూ ఉండరంటారా?

'కిషోర్ చాంద్'

# సెట్టువార్తలు

## "బొబ్బిలియుద్ధం"

"బొబ్బిలివారు తమ దర్శన్‌కి వచ్చార్ సర్కార్"

"ఓ!. . . కమిన్. . . వెల్‌కం. . . ప్లీజ్ టేక్ యువర్ సీట్. . . మీరేనా రంగారాయుడు?"

"కాదు దొరగారూ. . . వారి బావమరిదిని ధర్మారాయుణ్ణి."

"అంత అయి కూడా రంగారావ్ రానే లేదు కదూ?"

"తప్పుల్ సేసి మా కైసా చూపిస్తార్. సర్కార్."

"మా వల్ల తప్పేమీ లేదే!"

"దెన్ వై డిడ్ యూ కం హియర్?"

"అయితే— మీరిక్కడికి ఎందుకు వచ్చారు అని— దొరగారు అంటున్నారు."

"సుఖశాంతులతో శోభాయమానంగా ఉన్న మా బొబ్బిలి కోటపై మీరు ముట్టడి వేయడం న్యాయం కాదు. అని చెప్పి పోదామని వచ్చాను."

"నాన్సెన్స్— మీకు మా ఖాతర్ లేదు— యు డోంట్‌కేర్ హరజ్"

"అలా అనకండి. వ్యక్తిగా మీపై మాకెంతో గౌరవం ఉంది. కాని, పొరుగురాజు దుర్బోధలు విని అనవసరంగా మాపై ఆగ్రహించకండి."

"ఇజం రాజ్‌వార్ తాఖీద్ అంపితే సైకం హెందుక్ పెల్లించలేద్?"

"తాఖీదులు అమలు పరచడానికి మేము ఒకరి అధీనంలో లేము."

"వాట్ ఇన్సొలెన్స్?"

"ఏమిధిక్కారం?"

"వాట్ ప్రైడ్?"

"ఎంత గర్వం. . . ఇప్పుడే కోస్తా యోనేతూ బున్న దొరవారి, జాగీరు, నిమిషాల మీద కిస్తి వసూలు చేస్తారు. . . మినిట్స్. . . మినిట్స్. . .?"

"లక్ష్మయ్యగారూ!. . . దొరగారి మెప్పు కోసం మన వారిని తక్కువ చేయకండి — ఎందరో మహావీరులనుకన్న మాతృ భూమి మనది. డబ్బుకు కక్కుర్తి పడి తల్లినే పరాధీనం కావించ డానికి దోహదం చేసిన ప్రబుద్ధుడనే వాదు తరతరాలకు తెప్పించుకోకండి."

"దేఖో సర్కార్— వాళ్ళు పైసా ఇవ్వర్ ఐసా మాటల్ చెప్తార్."

"దొరగారూ! మా కోట ముట్టడి చేసింది ధనం కోసమేగా రాజమహేంద్రవరం నుంచి మీరు చేసిన ప్రయాణం అనవసరమే అయినా ఈ అకారణ రక్తపాతం నివారించడానికి మీ సిబ్బంది ఖర్చు నిమిత్తం మీరం విడిది చేసిన ప్రతి మజిలీకీ వెయ్యి వరహాలిస్తాం."

"అయితే డబ్బు ఉంది. పన్ను కట్టలేదు— పైకం తెచ్చినారా?"

"లేదు. మీ అంగీకారమైతే ఏర్పాటు చేయిస్తాము."

"వారు లడాయీకి తయార్ ఉన్నారు. ఇదంతా తంత్రాపు నాటకం సర్కార్."

"నాటకమా— ఎవరిదిరా నాటకం? డబ్బుకు గడ్డితిన్న నీది నాటకం— దొరగారూ! లంచంతిన్న హైదర్ మాటలు నమ్మకండి."

"షటప్— మా దివాను లంచం తిన్నాడు? ఎంత ధైర్యం మీకు. . . మీ బొబ్బిలి పొగరు వెళ్ళాట్లర్. అరగంట్ ఫోన్."

"అందుకే రాజమహేంద్రవరంలో నిర్ణయించారు. బొబ్బిలి కోట ఆనంద గజపతి వారి పేర వ్రాసి ఇచ్చేశారు."


"వెంటనే కోట ఖాళీ చెయ్యండి. మీ ఆడవాళ్ళను, పిల్లలను ఎత్తుకుని పోండి."

"ఇది అక్రమం!"

"మీకు కావాలంటే పాలకొండ ఇచ్చుతాం."



'గ్రామదేవతలు'లో ఉషాకుమారి, జగ్గయ్య.



'మంచిమనిషి'లో జమున, రామారావు.



'శభాష్ సూరి'లో వాసంతి.

# సెట్స్ వార్తలు

తొందర పడకండి. పెద్దమనిషిగా మా బలా బలాలు పరీక్షించి న్యాయం నిర్ణయించండి. ఆ రాజును మాతో రణం చెయ్యమనండి. ఓడిన వారి కోట గెలిచిన వారికివ్వండి. అంతే కాని, బొబ్బిలికోట పరాధీనం చేయడానికి మేం సిద్ధంగా లేం కాము."

"దివాణం లోకి వచ్చి మమ్మల్ని మాటలాడ కండి."

"మై ఆర్డర్స్ ఆర్ ఫైనల్, ఇరవై నాలుగు గంటలలో కోట ఖాళీ చెయ్యండి. సౌబత్ విజయ రాం రాజుకు ఇచ్చి వెయ్యండి. అతనికి అపాలజీ చెప్పుకోండి. అప్పుడైనా మీకు పాలకొండ ఇవ్వ గలం. ఇఫ్ యు డిస్ ఒబే మై ఆర్డర్స్, బొబ్బిలి దిబ్బ చేస్తాం—"

"ఏమన్నావ్! మా బొబ్బిలి దిబ్బ చేస్తావా? మా సౌబత్ ఆ రాజుకి ఇవ్వాలా? రాజమహేంద్ర వరంలోనే మా రాజ్యం ఆ రాజుకు ఇచ్చేశావా! నీ ఇష్టం వచ్చినట్లు దానం చేయడానికి ఇది నీ తాతగాడి సొమ్మనుకున్నావా? నీ అధికారానికి తల వంచి, అడుగులకు మడుగు లొత్తుతూ, ఈ అవమానాన్ని సహించడానికి మేము గాజులు తొడుక్కుని లేము. యుద్ధం యుద్ధమని ఎగిరి పడుతున్నావు. ఇలాంటి కారుకూతలు కూసిన నిన్ను, నీకు వత్తాసు పలికే ఈ జంగమ ఆ కాకా రాయుడు లక్ష మన్ననూ, మీ మందీ మార్బలాన్ని కత్తికొక కండగా కోసి, మా బొబ్బిలి కాకులకు, గద్దలకు వేయడానికి ఆత్మాభిమానంతో ఉరకలు వేసే ప్రతి బొబ్బిలి పౌరుడూ సిద్ధంగా ఉన్నా డని తెలుసుకో— మీ అదృష్టం కొద్దీ నేను రాయబారినై వచ్చాను. బ్రతికి పోయారు. అసలు మీ దగ్గరకు సంధికి రావడం నాదే తప్పు—!"

"అరస్ట్ హిమ్"

"అలీఖాన్... సయ్యద్ ఖాన్... పకడో... పకడో... మారో... అచ్ఛా మారో..."

పై సన్నివేశం రిపబ్లిక్ ప్రొడక్షన్సు వారి "బొబ్బిలియుద్ధం" చిత్రంలోనిది. ఈ చిత్రంలో యన్. టి. రామారావు, యస్. వి. రంగారావు, సి. సీతారాం, ధూళిపాళ, బాలయ్య, రాజనాల, ముక్కా మల, యం. ఆర్. రాధా, స్వర్గీయ పి. యస్. ఆర్. కె. కే. డా. రాజారావు, భానుమతి, జమున, కుమారి మురళి బాలసరస్వతి, యల్. విజయలక్ష్మి, గీతాం జలి, స్వర్ణ, పద్మనాభం, మొదలగువారు నటి స్తున్నారు.

ఈ చిత్రానికి కథ—స్క్రీన్‌ప్లే— దర్శకత్వం: సి. సీతారాం, మాటలు: గబ్బిట వెంకటరావు, మాటలు పర్యవేక్షణ: సముద్రాల రాఘవాచార్య, పాటలు: సముద్రాల (జూనియర్) సి. నారాయణ రెడ్డి, ఆరుద్ర, శ్రీశ్రీ, కొసరాజు, సంగీతం: యస్. రాజేశ్వరరావు, ఛాయ: కమల్‌ఘోష్, కళ: గొడగాంకర్, కూర్పు: కందస్వామి, నిర్మాత: సి. సీతారాం.

## ప్రసాద్ ప్రొడక్షన్సు

ప్రసాద్ ప్రొడక్షన్సువారు నిర్మిస్తున్న తాజా తెలుగు సాంఘిక చిత్రానికి ఫిలిం ఎడిటర్ శ్రీ ఎ. సంజీవిరావు దర్శకత్వం చేస్తారు. ఈ చిత్రంలో

నటించుటకు ఖరగ్‌పూర్ వాస్తవ్యుడు శ్రీ కె. నాగేశ్వరరావు అనే నూతన నటుడ్ని ఎన్నికచేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రం కలర్‌లో నిర్మిస్తారు. ఈ చిత్రంలో నటించుటకు ఇంతవరకు చలం, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, చదలవాడ, కుటుంబరావు, ధూళిపాళ, అల్లు రామలింగయ్య, నిర్మల మొదలగువారిని ఎన్నిక చేసుకున్నట్లు తెలుస్తుంది.

ఈ చిత్రానికి మూల కథ మరాఠీ చిత్రం. మాటలు— ముళ్లపూడి వెంకటరమణ, పాటలు— ఆచార్యఆత్రేయ, సంగీతం— కె. వి. మహాదేవన్, కళ— తోట, ఛాయ: కె.ఎస్.ప్రసాద్.

సి. ధర్మారావు. ★

## అవీ- ఇవీ - అన్నీ

### కథకానికథ. ఎన్. టి. ఆర్. జీవితం

('కథకాని కథ', ఎన్. టి. రామారావు కథ, రచన : గౌతమ్, భగవాన్ పబ్లికేషన్స్, మద్రాసు—24, వెల : 1—25 పైసలు)

ఇది 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో శీర్షిక కాదు. ఒక ప్రముఖ సినిమా నటుని చరిత్ర గ్రంథ విమర్శ.

పుస్తకం చివర 'మనవి'లో రచయిత చేసిన హెచ్చరిక వల్ల ఇదీ అంత తేలిక పని కాదు !

అసలు పుస్తకం ఎందుకు వ్రాశారో 9వ పేజీ చూస్తే తెలుస్తుంది. ముక్కోటి ఆంధ్రులకి ఆరాధ్య దైవం ఎవరో 10వ పుట చదివి తెలుసుకోవచ్చు.

శ్రీ నందమూరి తారక రామారావుగారి పుట్టు పూర్వోత్తరాలు ఈ గ్రంథంలో వివరింపబడ్డాయి. 1923, మే 27 న పుట్టారని, 1940 లో




కుమారి లాయి సుజాత (తాడేపల్లిగూడెం) నాటి నాట్య ప్రదర్శనయుక్త.


**GOLDEN BOOKS FOR YOU**

All Books Are Genuine Printed in U.K.&U.S.A. Postage free on Rs. 11
One Beautiful Pen Free on Rs. 15/- concession upto 2nd Nov.
For Maps & Charts in English & Hindi Book Sellers & Schools please write to

| | Rs. P. | | Rs.P. |
|---|---|---|---|
| Perfect your English How to speak and write correctly | 12-00 | Lembretta Scooter-maintenance and Repairs Illus | 16-50 |
| Build up your English | 6-50 | Royal Enfield Motor Cycles Maintenance&Repairs Illus | 16-50 |
| Simple Exercises for Height increase 76 Exercises 52 Illus 3—5" increase guaranteed | 5-00 | Practical Wireless circuits-Best Book on construction. Assembling, wiring of Radios 196 Illus. | 17-50 |
| Complete Body Builder - Exercises for Health Illus | 11-00 | Protect your Sight-advice on Eye diseases by Dr. William | 6-00 |
| Roses — how to grow beautiful Roses 120 Illus | 11-00 | Weight Lifting&progressive Resistance Exercisesfor development of strength Illus | 11-00 |
| Technique of Sex Illustrated 467300 copies sold | 13-00 | Automobile Fault Tracing-every kind of Maintenance& Repairs of Engines Illus | 20-00 |
| Encylopedia of Sex & Love Technique Illus 100000 copies sold | 26 00 | Dynamo & Electric Motor Building — Construction, Winding Magnets & Armatures, Testing 164 Illus | 14-70 |
| Enduring Passion — New Solution of Sex difficulties. | 6-00 | | |
| Birth Control to day Illus | 6 00 | | |

**BHASIN BOOK DEPOT (A. 9.) 29/1, SHAKTI NAGAR, DELHI-6**



విజయకుమారి సౌందర్య రహస్యం

# 'నా చర్మసౌందర్యం కోసం రోజూ లక్స్ వాడుచున్నాను'



లక్స్ టాయిలెట్ సబ్బు
సినీమాతారలకు
సౌందర్యమునిచ్చే సబ్బు

తెలుపులోను, తొలగో
వానవెల్లి
రంగులలోను దొరుకును

LTS. 177-73 TL

హిందుస్థాన్ లివర్ ఉత్పత్తి

ఆయన పదిహేడవ ఏట, స్కూలు ఫైనల్ పాసయ్యా రనీ, వారి సతీమణి పేరు 'బసవరామతారకం' అనీ, 1947 ఏప్రిలులో బి ఏ (?) పరీక్షలు ముగిశాయనీ 'కథకాని కథ' చదివితే తెలుస్తుంది

'సినిమా టెస్టు'కి సారథీవారు ఖర్చులు పెట్టుకుంటామన్న తర్వాతనే మద్రాసు వెళ్లారుట శ్రీ రామారావుగారు 39వ పేజీలో శ్రీ రామారావు గారు చీరకట్టుకుని వేషం వేయగా చూసిన ఆయన తల్లిగారు [illegible] ఊరిది నేటి సినిమా నాయకుడు ఒక నాడు సబ్ రిజిస్ట్రార్‌గా ఎలా ఎన్నిక అయ్యారో, ఆయన ఉద్యోగానుభవాలు ఎలా ఉండేవో రచయిత తమాషాగా చెప్పారు (43వ పేజీ)

50వ పేజీలో ఒక ఎద్దుతో శ్రీ రామారావు గారి యుద్ధ వర్ణన చదువుకోవచ్చు 16వ ఎంక్తిలో ఎద్దు ఎలా లగెత్తేసిందో తెలుసుకోవచ్చు మరొక పుట (87)లో ప్రత్యక్షదైవం గురించిన ప్రస్తావన ఉంది

ఈ 'కథకాని కథ'లో మరికొన్ని ప్రత్యేకతలు: 'రడీ' అనే మాట యొక్క వాడకం, 'రియాక్షన్' 'ఎసోసియేట్' అనే ఇంగ్లీషు పదాల తెలుగు 'స్పెల్లింగ్', ధారాళమయిన పద ప్రవాహం, 108వ పేజీలో పొడవు, ఛాతీ 19½, 43 అడుగులయిపోయాయని పేర్కొనటం, 117 పుటలో శ్రీ తాపీ ధర్మారావుగారి ఇంగ్లీషు ఉత్తరం పమూనాలో ఒక '0', కొన్ని ఫుల్‌స్టాప్ కామాలు లేకపోవటం

ముద్రణ, కళ, వెల మొదలయిన వివరాలు ఇచ్చిన ఈ పుస్తకంలో ఫోటోల వివరాలు లేవు వాటిలో కొన్ని ఈ సమీక్ష పడే పత్రిక సినిమా భాగాలలో ప్రచురించినట్లు గుర్తు ఒక వేళ అవి నిజంగా శ్రీ ప్రభాకర్ తీసిన ఛాయా చిత్రాలు కాకపోవచ్చు, వివరాలు నేస్తే అనుమానాలకి తావు ఉండేది కాదు

శ్రీ నందమూరి తారక రామారావుగారి అభిమానులకి రచయిత చక్కని కానుకనే సమర్పించారు

—'ఎస్'


# రాజా స్నో

మీకు, మీ కుటుంబానికంతకు, ఏ ఋతువులో, ఏ వాతావరణములోనైనా ఆదర్శమైన సౌందర్య సాధనం - రాజా స్నో

తెలికగా బట్టలు ఉతుకుటకు: రాజా బార్ సోప్

దివ్యమైన స్నానమునకు రాజా కస్తూరి సోప్

పెద్ద స్టోరులన్నింటిలో దొరుకును.

మణ్యం & కంపెనీ, బెంగుళూరు







# మీరు పొందగలరు...

## ఒక జీవితకాలపు స్వేచ్ఛాపూర్వక కుట్టు పనిని, ఒక జీవితకాలపు సింగర్* సర్వీసు, ప్రతి మెర్రిట్* సూయింగు మిషనుతో


మెర్రిట్ మీకు సంతుష్టినిస్తుంది— తేలికైన స్పీడు కంట్రోలు, మెత్తగా, నిశ్శబ్దంగా దానినడకా... టెన్షన్ కంట్రోలు సుభిక్షితా మిమ్ము సంతోష పరుస్తాయి. దానికి కారణం... మెర్రిట్ దృఢమైనదైనా సున్నితంగా బేలన్సుచేయబడింది. మెర్రిట్ కొనడంలో మరో లాభం కూడా వుంది...ఏ సింగర్ షాపునుంచి అయినా, వర్తకునినుంచి అయినా ప్రఖ్యాత సింగర్ సర్వీసు మీకు సర్వదా లభిస్తుంది.

మీకు అతి సమీపంలోగల అధరైజ్డ్ సింగరు వర్తకుని వద్దగాని షాపులో గాని సింగర్ హైర్ పర్చేజి పథకం క్రింద మెర్రిట్ కొనండి






సిమెక్
ఆర్ట్ నిట్టర్
ఆటోమెటిక్ హాండ్ నిట్టింగు మిషన్స్



మెర్రిట్
టేబిల్ & సీలింగు పంకాలు




మెర్రిట్
ఎలెక్ట్రిక్ ఐరన్

* సింగర్ కంపెనీ యొక్క ట్రేడ్‌మార్కు



Edited, Printed and Published by S. Radhakrishna at the AndhraPatrika Press; 6 &7 Thambuchetty Street Madras-1. Phone: 22244 & 23718. Chief Editor S. Sambhu Prasad.



చిలిపి చూపులు (ఫొటో: కె. బెర్నార్డ్)

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.




శశిరేఖ

అందమైన ముఖవర్చస్సునకు
ఎక్కువ కాలం నిలిచే పరిమళమునకు

రెమి

టాల్కమ్ పౌడరు

CRITERION RP. 432